ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

30-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 212 పేజీలు: 10+4 వెల: 6.50


జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు

బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం

5లో




గురువారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

## ఐటి కేపిటల్‌గా విశాఖ

- 100 బిలియన్ డాలర్ల ఎకానమీగా విశాఖను తీర్చిదిద్దుతాం
- ఎఐ వర్సిటీ ఏర్పాటుకు కృషి
- త్వరలో మెరుగైన ఐటి పాలసీ: మంత్రి లోకేష్

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త:** త్వరలో మెరుగైన ఐటి పాలసీని ప్రకటించి దేశంలోనే ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ గురువారం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఐటి రంగంలో ఇప్పటికే అభివృద్ధి సాధించిన హైదరాబాద్,బెంగుళూరు, చెన్నైలలో అమలుచేస్తున్న పాలసీలను అధ్యయనంచేసి మెరుగైన ఐటి పాలసీని తీసుకువస్తామని రాష్ట్రంలో అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంతో ఐటి ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకపాత్ర పోషించబోతున్నాయని తెలిపారు. దేశంలో టాప్-10 ఐటికంపెనీలతో చర్చలు జరుపుతున్నామని త్వరలో రాష్ట్ర ప్రజానీకం ఐటి పరిశ్రమ పెట్టుబడులపై శుభ >>2


# 'ఎఐ' సిటీగా అమరావతి

## 90 రోజుల్లో సిఆర్‌డిఎ కార్యాలయం నిర్మాణం

### సాంకేతిక ప్రయోగశాలగా రాజధాని

### విశాఖ, విజయవాడలో సత్వరమే మెట్రో రైలు పనులు

### అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీగా ఉండాలని ఆ దిశగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పురపాలక శాఖా మంత్రి నారాయణ, సిఆర్‌డిఎ అదికారులతో సిఎం చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్ఫురణకు వచ్చేలా అమరావతి లోగోను ఆంగ్లంలో అమరావతి పేరులో మొదటి అక్షరం ఎ చివరి అక్షరం ఐ అక్షరాలు కలిసి వచ్చేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీ లోగో రూపొందించాలన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నారు. అమరావతి దేవతల రాజధాని అని అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి రాజధానిని భ్రష్టు పట్టించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ రాజధాని పనులు వేగంగా పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టడానికి టెండర్లు పిలవడం తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జీ+7 విధానంతో నిర్మాణం తలపెట్టిన సిఆర్డీయే కార్యాలయం గత టిడిపి ప్రభుత్వంలో ఏ మాత్రం చేపట్టామో అంతకుమించి అంగుళం నిర్మాణం కూడా ముందుకు కదల్లేదని గత ప్రభుత్వం ఈ నిర్మాణాలను పూర్తిగా వదిలేసిందని అధికారులు సిఎంకు సూచించారు. ఇప్పుడు ఈభవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని 90 రోజుల్లో పూర్తి చేసి కొత్త కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని సిఎం అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు కూడా అత్యాధుని టెక్నాలజీలను ఉపయోగించి నాణ్యతలో ఎక్కడా కూడా రాజీ పడకూడదని >>2

## మోపిదేవి, మస్తాన్‌రావు రాజీనామా

### రాజ్యసభతోపాటు వైఎస్సార్సీకి కూడా గుడ్‌బై

### టిడిపిలో చేరుతామని వెల్లడి



**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేస్తున్నట్లు వివరిస్తూ రాజీనామా పత్రాలు సమర్పించారు. వైఎస్సార్సీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. టిడిపిలో చేరుతున్నట్లు ఇప్పటికే మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు.తాను ఈ విషయంలో ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేదన్నారు.

తనకు జగన్ ఎదో చేసారంటూ వైఎస్సార్సీ నేతలు మాట్లాడుతున్నారన్నారు.జగన్ కోసం తాను చేసిన త్యాగాలను గుర్తు తెచ్చుకోవాలన్నారు.రాజకీయంగా నైతిక విలువలు పాటిస్తున్నానన్నారు.బీద మస్తాన్‌రావు కూడా అదేబాటలో వెళ్లనున్నట్లు తెలుస్తోంది. రాజీనామా సమర్పించిన అనంతరం పార్లమెంట్ వద్ద బీద మస్తాన్‌రావు మీడియాతో మాట్లాడారు తనకు మరో నాలుగేళ్లు మోపిదేవికి ఇంకో రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే రాజీనామా చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా పదవులనువదులుకున్నట్లు చెప్పారు. రాజకీయభవిష్యత్తుపై కుటుంబ సభ్యులు, అనుచరులతో చర్చించాక నిర్ణయం తీసు >>2

### ర్యాగింగ్ భూతానికి
## విద్యార్థి బలి

### కలికిరి జెఎన్‌టియులో విచ్చలవిడిగా ర్యాగింగ్



ప్రవీణ్ (ఫైల్)

**కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ర్యాగింగ్ భూతానికి ఇంజినీరింగ్ విద్యార్థి బలైన సంఘటన కలికిరి జెఎన్‌టియులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కలికిరి జెఎన్‌టియులో సరైన పర్యవేక్షణ లేక >>2

## కార్మికులకు త్వరలో రూ. 10 లక్షల బీమా

### ఇఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** సంపదకు మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్మిక శాఖ పరిశ్రమలు, బాయిలర్స్ మెడికల్ సర్వీసెస్ శాఖలపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్మికుల సంక్షేమ విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్దిష్ట ప్రణాళికలో ముందు కెళ్లాలన్నారు. సేఫ్టీ విషయంలో పరిశ్రమలు రాజీ పడకూడదని భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలన్నారు. తనిఖీలు అనేవి భద్రత పెంచేలా తప్పులు >>2






గురువారం బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గరేత్ విన్ ఓవెన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## బ్రిటిష్ డిప్యూటి హై కమిషనర్‌తో చంద్రబాబు భేటీ

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గరేత్ విన్ ఓవెన్‌తో తాను మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు వెల్లడించారు. బ్రిటన్ ఎపి ప్రభుత్వం మధ్య కీలకమైన భాగస్వామ్య ఒప్పందాలపై చర్చించినట్లు తెలిపారు. వైద్యారోగ్యం, జీవశాస్త్ర సాంకేతికత, మౌలిక సదుపాయాల కల్పన పట్టణాభివృద్ధి విద్య, నైపుణ్యాలు తదితర అంశాల్లో బ్రిటన్ పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. పలు అంశాలపై ప్రభుత్వానికి సహకరించేందుకు బ్రిటిష్ డిప్యూటీ కమీషనర్ అంగీకరించినట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు అనేక దేశాలు ముందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల విదేశీ సంస్థలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నిర్దిష్ట వ్యవధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంటుందన్నారు. ఈ విషయంలో కేంద్రం కుడా ఎంతగానో సహకరిస్తోందన్నారు.

# 'ఎఐ' సిటీగా అమరావతి

>> సూచించారు. విశాఖపట్నం విజయవాడలో చేపట్టబోమే మెట్రో రైలు ప్రాజెక్టు పనులను త్వరితగతిన చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విశాఖ పట్నం మెట్రో ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఎపి మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండి రామకృష్ణారెడ్డి సిఎంకి వివరించారు. ఫేజ్ 1లో 46 కిలో మీటర్ల మేర రూ.11400 కోట్ల వ్యయంతో మెట్రో రైలు నిర్మిస్తామని తరువాత ఫేజ్ 2 లో 30 కిలోమీటర్ల మేర రూ.5734 కోట్లతో రైలు నిర్మిస్తామన్నారు. ఫేజ్ 1 మెట్రో రైలు పనులు మొదలు పెట్టి నాలుగేళ్లలోపు పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. అలాగే విజయవాడలో 38 కిలోమీటర్ల మేర రూ.11వేల కోట్లతో చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

# త్వరలో రూ.10 లక్షల బీమా

>> సరిదిద్దేలా ఉండాలన్నారు. అంతే కాని తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలకు వేధింపులకు గురిచేయవద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ప్రమాదం జరిగి నప్పుడు హడావుడి చేసి తరవాత మళ్లీ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని ఇలా కాకుండా నిర్ధి ష్టమైన ప్రణాళికతో భద్రత కోసం పనిచేయాల న్నారు అధికారులు తరచూ తనిఖీలు చేయడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాధి లభిస్తుందని అనుమతుల జారీ విషయంలో పారదర్శకంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో 24642వేల ఫ్యాక్టరీలు రిజిస్టర్ అయ్యాయని వాటిలో 11.78 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో రసాయన పరిశ్రమలు పెరిగిన దృష్ట్యా భద్రతా చర్యలు పర్యవేక్షించడానికి, ప్రమాదాలు అరికట్టడానికి ముగ్గురు కెమికల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉండాలన్నారు.

మన రాష్ట్రంలో ఉన్న నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. 2014 నుంచి 2019 మధ్య ఈఎస్ఐ వైద్య సేవలు పొందే వారి సంఖ్య 5 లక్షల నుంచి 11 లక్షలకు పెరిగితే ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఈఎస్ఐ సేవలు తగ్గాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సీనియర్ డాక్టర్ మాత్రమే ఈఎస్ఐ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా ఉండాలని నిబంధనలు ఉన్నా, గత ప్రభుత్వం దాన్నీ తుంగలో తొక్కిందాన్నరు. వైఎస్ఆర్ బీమాలో జరిగిన అక్రమాలకు ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

వీటిపై సమాచారం సేకరించి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పేదలకు అందే సాయంలోను అక్రమాలకు పాల్పడితే ఎవరైనా ఉపేక్షించకూడదని తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇఎస్ఐ ఆసుపత్రులకు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.54 కోట్లు పెండింగలోఉన్నాయని అధికారులు చెప్పగా, వాటి విడుదలకు సిఎం ఆదేశాలు ఇచ్చారు. లేబర్ వెల్ఫేర్ బోర్డుకు మినిమం వేజెస్ బోర్డు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డులను యాక్టివ్ చేసి కార్మికులహక్కులు, సంక్షేమం అందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## జలవనరుల శాఖ సలహాదారునిగా కన్నయ్యనాయుడు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** జలవనరులశాఖ యాంత్రిక విభాగం సలహాదారుగా కన్నయ్యనాయుడుని రాష్ట్రప్రభుత్వం నియమించింది, గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సాగునీటి పథకాల హైడ్రాలిక్ గేట్లు, హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ విషయాల్లో ఆయన సలహాదారుగా వ్యవహరిస్తారు. ఇటీవల తుంగభద్ర ప్రాజెక్టు గేటు ఏర్పాటు ప్రక్రియలో కన్నయ్యనాయుడు కీలక పాత్ర పోషించారు. ఎపిలోని వివిధ సాగునీటి పథకాల గేట్లు విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు సహా గేట్లు నిర్వహణ విషయంలో కన్నయ్య సలహాలను ప్రభుత్వం స్వీకరించనున్నది, తుంగభద్ర ప్రాజెక్టు గేట్ బిగింపునకు కన్నయ్య అందించిన సేవలను గుర్తించి ఇటీవల చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌లు కన్నయ్యనాయుడిని సన్మానించారు.

# రాజీనామా

>> కుంటానన్నారు. స్థానిక రాజకీయాలపై ఉంటూ అనేక పదవులు చేపట్టారన్నారు. మరో ఆరుగురు వైఎస్సార్సీ ఎంపీలు కూడా తమ పదవులతో పాటు, ఆ పార్టీకి రాజీనామాలు చేసేందుకు సిద్దమవుతున్నట్లు తెలిసింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు టిడిపి వైపు, మరో నలుగురు బిజెపివైపు చూస్తున్నారని అంటున్నారు.



గురువారం విజయవాడలో తెలుగుభాషా దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, వేదికపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి దుర్గేష్

# మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం

### తెలుగుభాషా దినోత్సవంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

### పలువురు తెలుగు ప్రముఖులకు సత్కారం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం తరపున తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసారు. తెలుగుతల్లి, వ్యవహార భాషా పితామహులు గిడుగు రామూర్తి పంతులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాషా సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషను మరిచిపోతే జాతి కనుమరుగు అవుతుంది, కూచిపూడి తెలుగుజాతి వారసత్వ సంపద అన్నారు. కూచిపూడిని కాపాడే బాధ్యతను తీసుకుంటానన్నారు. పరిజ్ఞానం రావాలంటే మాతృభాషలో ప్రాథమిక విద్య కొనసాగాలన్నారు. ఆంగ్లం నేర్చుకుంటే జీవితం ఉంటుందని గత ప్రభుత్వ నేతలు మాట్లాడారన్నారు. భాష అనేది కమ్యూనికేషన్ మాత్రమేనన్నారు. తెలుగుభాషను కాపాడతామన్నారు, జీతం కోసం ఆంగ్లం, జీవితం కోసం తెలుగు నేరిస్తామన్నారు. 2047 నాటికి దేశంలోనే ఎపి ప్రథమస్థానంలో ఉండాలని కృషి చేస్తున్నామన్నారు. నేను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే రోజు వస్తుందన్నారు. జీవో నెంబరు 77పై అధ్యయనం చేస్తామన్నారు. గత అయిదేళ్ళలో కవులు, కళాకారులు, భాషావేత్తలు నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. తిరిగి తమ ప్రభుత్వంలో వారందరికి న్యాయం జరుగుతుందన్నారు, మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే దిశలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ రంగంలో తెలుగును ఎక్కువగా వినియోగిస్తామన్నారు. అధికార భాషా సంఘం పునర్ నిర్మాణం జరుగుతుందన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తెలుగు భాష అత్యంత మధురమైందన్నారు. మాతృభాషను మరిచిపోతే జీవనగమనం ఉండదన్నారు. తల్లిపాలభాషను పూర్తి స్థాయిలో నేర్చుకుంటే ఏ భాష అయిన అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా, కళా, సాంస్కృతిక ,సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించిన మోదుమూడి సుధాకర్(సంగీతం), అశోక్‌కుమార్ (పుస్తక ప్రచురణ), సాంబశివరావు (కొండపల్లి బొమ్మల తయారీ నిపుణుడు), ఆచార్య ముళే విజయలక్ష్మి(పద్మావతి మహిళా కళాశాల), కెవిఎన్‌డి వరప్రసాద్ (సాహిత్య విమర్శకుడు). చల్లపల్లి స్వరూపరాణి, (రచయిత్రి), గుంటూరు లక్ష్మీనర్సయ్య( సాహిత్య విమర్శకుడు, సమీక్షకుడు), పి.సత్యనారాయణరెడ్డి ,పలమనేరు బాలాజీ(రచయిత, బొర్రాగోవర్దన్ (నాటక, చలనచిత్ర మాటల రచయిత)కందిమళ్ళ సాంబశివరావు( రచయిత) ఎస్.విజయ కుమార్ (చిత్రకారుడు), శారదా రామకృష్ణ(నృత్యం), మల్లాది సూరిబాబు( వోకల్ కర్నాటిక్), ద్వారం దుర్గాప్రసాద్(వయోలిన్), వనపర్తి దుర్గారావు (తోలుబొమ్మలాట), పాటిబండ్ల ఆనందరావు (సాంఘిక నాటకం), ఆచంట బాలాజీ నాయుడు (పద్యనాటకం)లకు సీఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్ అవార్డులను అందించి సత్కరించారు. గిడుగు రామమూర్తిపంతులుగారి మనవడిని సభలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళా ,సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ భూతానికి విద్యార్థి బలి

>> రోజురోజుకు ర్యాగింగ్ విచ్చలవిడి అయ్యింది. కడప జిల్లా మైదుకూరుకు చెందిన విద్యార్థి ప్రవీణ్ (21) జెఎన్‌టియులో మెకానికల్ అభ్యసించేందుకు చేరాడు. కళాశాల హాస్టల్‌లో ఉంటూ వెళ్తున్నాడు. అయితే కళాశాలలోని సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ సీనియర్ విద్యార్థుల ఒత్తిడికి తట్టుకోలేక ఇంటికి వెళ్లాడు. కళాశాల అంటేనే భయపడి పోయాడు. ప్రవీణ్ మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ప్రవీణ్ తండ్రి నాగేంద్ర మెకానిక్‌గా పని చేసుకుంటూ తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించాలని ఆశ పడ్డాడు. అంతలోనే ర్యాగింగ్ భూతం విద్యార్థిని బలిగొంది. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గతంలో కూడా ఇక్కడ ర్యాగింగ్‌కు తట్టుకోలేక జూనియర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా జెఎన్‌టియులో జరిగినట్లు సమాచారం కానీ కలికిరి జెఎన్‌టియును పర్యవేక్షించి కళాశాలలో జరుగుతున్న సంఘటనపై కళాశాల అధ్యాపకులు పలు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా రావడం, వెళ్లిపోవడం జరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులు రాత్రివేళల్లో హాస్టల్ నుంచి బయటకు రావడం 11 గంటల వరకు బయటేఉండి ఆతరువాత కళాశాల హాస్టల్‌కు వెళ్లడం, కళాశాల ఆవరణలో ఘర్షణ పడడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కలికిరి మండలంలో మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పలు విద్యా సంస్థలను మంజూరు చేయించడంతో పక్క జిల్లాల నుంచే పక్క రాష్ట్రాల నుంచి సైతం విద్యార్థినీ విద్యార్థులు కలికిరి సంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. గురు వారం ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి చిత్రపటా నికి కళాశాల ప్రిన్సిపల్, ఉన్నతాధికారులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్ వివరణ కోరేం దుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. దీంతో కళాశాలలో పర్యవేక్షణ ప్రిన్సిపల్ ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఇకనైనా జెఎన్‌టియులో రిజిస్ట్రార్, వైస్‌చాన్సలర్‌లు స్పందించి కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు ఉన్నతాధికా రులు స్పందించి రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేయడం, ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రానున్న రోజుల్లో వైఎస్సార్సీ మరింత బలం పుజుకుంటుంది

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాజకీయాలలో గెలుపు ఓటమిలు సహజమేనని ఒక సారి ఒకరు ఉంటే మరోసారి మరోకరు అధికారంలోకి వస్తారని వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా గురువారం తెలిపారు. వైఎస్సార్సీ కీర్తి పడిపోవడం కాదని కొంత మేర తగ్గినా ప్రతి సారీ మరెంత పెరుగుతుందని ఆయన తెలిపారు. వైఎస్సార్సీ తిరిగి అధికారంలోకి రావచ్చునని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తమవైపు ప్రజలు 40శాతం ఓటింగ్ ఉందని వారి కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# ఐటి కేపిటల్‌గా విశాఖ

>> వార్త వింటారని తెలిపారు. ఐఎస్‌బి తరహాలో విశాఖలో ప్రపంచస్థాయి ఎఐ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని ఎఐ హబ్‌గా కూడా విశాఖను తీర్చిదిద్దుతామని రోబోటిక్స్, హెల్త్ ఎడ్యుకేషన్ వంటి రంగాలతో అనసంధానిచి ఐటిని వేగవంతంగా అభివృద్ధిచేస్తామని రాబోయే అయిదేళ్లలో విశాఖపట్నన్ని 100 బిలియన్ డాలర్ల ఎకానమీ నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఐటి రంగంలో హైదరాబాద్‌ను చంద్రబాబు ఏవిధంగా అభివృద్ధి చేశారో ఐటి పరిశ్రమదారులకు తెలుసు అని మహారాష్ట్ర కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటిపడి ఐఎస్‌బిని హైజాక్ చేసి హైదరాబాద్‌కు రప్పించారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు 4.0 వెర్షన్‌ను చూడబోతున్నామని గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని నెం.1 గా నిలిపిన బాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయించబోతున్నారని చంద్రబాబు 1995నాటి సిఎం మాదిరిగా పనిచేస్తున్నామని అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నామని విశాఖను ఐటి క్యాపిటల్ గా అభివృద్ధి చేస్తామని రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలా బావిస్తూ ముందుకు సాగుతోందని తెలియజేసారు.

**గత ఐదు ఏళ్లలో పరిశ్రమ అష్టకష్టాలు....**

గత అయిదేళ్లలో పరిశ్రమదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత ముఖ్యమంత్రి విశాఖలో తన కోసం విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారని కానీ ఒక్క చదరపు అడుగుకూడా ఐటి స్పేస్ అభివృద్ధి చేయలేదని అన్నారు. ఐటి పరిశ్రమలకు వెళ్లే రహదారుల్లో వీధిలైట్లు కూడా ఏర్పాటుచేయలేదని మెరుగైన ఐటి పాలసీ రూపకల్పనకు పరి శ్రమ పెద్దలతో చర్చిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పెండింగ్ పెట్టిన ఇన్సెంటివ్ బయాయిలన్నీ క్లీయర్‌చేస్తాం స్పష్టం చేసారు. క్రొతగా వచ్చే ఐటి పరిశ్రమల్లో 90శాతం విశాఖపట్నానికే రాబోతున్నాయని విశాఖలో ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేస్తామని కేవలం ఐటిలో మాత్రమే కాకుండా ఫార్మా, ఎంఎస్‌ఎంఇ వంటి రంగాల్లో కూడా విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేసారు.

**వలసవెళ్లిన వారిని రాష్టానికి రప్పిస్తాం ...**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటి రంగంలో తెలుగు వారు అధికంగా ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయిన ఐటి నిపుణులను తిరిగి ఎపికి రప్పిస్తామని యువతలో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నామని విద్యారంగంలో కెజిటుపిజి వరకు ప్రక్షాళన చేస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్100 యూనివర్సిటిల్లో ఎపి విశ్వవిద్యాలయాలు ఉండాలన్నాదే తమ లక్ష్యం అని చెప్పారు. కొత్తగా ఏర్పాటయ్యే ఐటి పరిశ్రమలు యువతకు ఎన్ని ఎక్కువ ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సహకాలు అందిస్తామని ఐటి రంగంలో ఇన్నోవేషన్, ఇంక్యూటేషన్, కంమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి 5జి కనెక్టివిటీ అందుబాటులో ఉండాలన్న చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా కనెక్టివిటీని అభివృద్ది చేస్తామని ఎయిర్ పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసులను పెంచి ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల లక్ష్యం దిశగా భారత్ ముందుకు సాగుతోందని అందులో ఎపి కీలకపాత్ర వహించబోతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఐటిలో మహిళా పరిశ్రామివేత్తలను ప్రోత్సహించండి...**

మెరుగైన ఇన్సెంటివ్స్ ఇవ్వడం ద్వారా ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మి ముఖవిల్లికోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ విజన్‌లో తాము కూడా భాగస్వాములమవుతామని చెప్పారు. విశాఖలో ఆఫీస్ స్పేస్ అభివృది ఎమర్జింగ్ టెక్నాలజీపై యువతకు శిక్షణ స్టార్టప్ పరిశ్రమలకు ప్రోత్సహకాలు ఇవ్వడం ద్వారా ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటి ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ ఐటి పరిశ్రమదారుల్లో ఇప్పుడు కొత్త ఎనర్జీ కన్పిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఐటి రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఎంప్లాయ్‌మెంట్ ఏజన్సీలు, పరిశ్రమ పెద్దలతో చర్చిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖ ఐటి పరిశ్రమలో నెలకొన్న 50శాతం సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. విశాఖ ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ నగరానికి ఎయిర్ కనెక్టివిటీ పెంచాలని కోరారు. సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఐటి పరిశ్రమలకు సెక్యూరిటీ ట్రాన్స్ పోర్టు హైస్పీడ్ ఇంటర్నెట్ వంటివి కల్పించడం ద్వారా ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 30-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.2.26,
పునర్వసు సా.5.55,
వర్జ్యం తె.2.29-4.12,
దు.ఉ.8.31-9.21,
2) మ.12.42-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. ప్రయాణాలు.

**వృషభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** ఉద్యోగాలలో స్వల్ప స్థాన మార్పులు వుంటాయి. ప్రయాణాలలో నూతన పరిచయం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు నుండి బయటపడతారు. నూతన వస్త్రా, వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** కొత్త ఆశలు చిగురిస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీదే పై చేయిగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. వాహన సౌఖ్యం.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 229680
2nd Prize Rs.7000/- 49706
3rd Prize Rs.3500/-
01278 19745 28507 31472 47676
70731 75181 80025 85969 92997
4th Prize Rs.200/-
2681 3513 4095 5965 6396
6556 7350 8813 9417 9694
5th Prize Rs.100/-
0436 0465 0993 1170 4122
6773 6927 7143 7268 9357
6th Prize Rs.50/-
0019 2417 3655 5823 7327 8884
0255 2531 3878 5893 7427 8951
0256 2568 3965 6113 7486 9096
0466 2573 4071 6174 7545 9161
0579 2651 4118 6250 7847 9189
0596 2883 4253 6432 7862 9191
0732 2885 4275 6492 8087 9226
0748 2945 4444 6500 8092 9393
1176 3121 4540 6511 8181 9492
1283 3224 4565 6616 8190 9573
1643 3280 4888 6761 8262 9625
1717 3298 5214 6807 8387 9685
1720 3299 5325 6808 8389 9715
1739 3305 5512 6943 8533 9856
1743 3437 5650 6990 8641 9942
1878 3543 5744 6998 8844
2067 3591 5765 7228 8874

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 626303
2nd Prize Rs.7000/- 29750
3rd Prize Rs.3500/-
42823 45664 47524 50087 63824
65558 84085 88752 95682 96099
4th Prize Rs.200/-
2236 2297 3832 4993 5674
5984 6089 6859 7024 9045
5th Prize Rs.100/-
0350 2398 2663 5459 5471
6298 6897 7696 8303 8772
6th Prize Rs.50/-
0005 1492 2971 4916 6596 8872
0022 1554 3024 5019 6679 8895
0032 1577 3028 5036 6764 8904
0137 1610 3043 5395 6913 9031
0286 1616 3217 5397 6978 9048
0474 1693 3251 5562 6983 9235
0570 1967 3292 5607 7194 9239
0742 2031 3488 5650 7210 9337
0949 2138 3564 5671 7213 9437
1064 2310 3669 5683 7293 9589
1069 2313 4185 5792 7567 9821
1110 2349 4350 5856 7605 9842
1141 2500 4465 5917 8119 9908
1196 2647 4542 5981 8312 9968
1247 2820 4615 6004 8627 9995
1329 2896 4641 6187 8646
1333 2929 4824 6295 8751

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 249216
2nd Prize Rs.7000/- 83059
3rd Prize Rs.3500/-
18501 24300 43453 44910 45659
58774 59518 66000 86602 91948
4th Prize Rs.200/-
0074 0895 2997 4090 4468
4953 5170 5639 5991 6340
5th Prize Rs.100/-
0246 2850 3544 3800 5405
5495 7654 9184 9330 9531
6th Prize Rs.50/-
0029 1590 3842 5589 7170 9046
0100 2216 4040 5700 7297 9138
0107 2274 4095 5768 7346 9159
0137 2548 4097 5908 7545 9197
0433 2954 4164 6051 7721 9236
0475 3036 4305 6079 7803 9341
0503 3072 4340 6139 7832 9600
0605 3161 4681 6180 7836 9642
0615 3199 4752 6345 8132 9684
0830 3247 4837 6376 8280 9752
1018 3351 5010 6599 8596 9802
1176 3404 5027 6672 8624 9883
1248 3427 5122 6765 8787 9924
1253 3463 5127 6826 8803 9981
1268 3559 5206 6842 8829 9991
1395 3689 5458 7147 8858
1469 3693 5493 7151 9036

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 825235
2nd Prize Rs.7000/- 78771
3rd Prize Rs.3500/-
12944 25583 35926 50119 55769
57032 57232 62326 62700 73073
4th Prize Rs.200/-
3332 4447 5678 5964 6101
6791 6982 7072 7090 9561
5th Prize Rs.100/-
0089 0232 0356 0649 2269
3563 5565 8662 8765 9353
6th Prize Rs.50/-
0022 1748 3416 5122 7075 8239
0216 1757 3454 5261 7089 8261
0280 1870 3613 5774 7093 8526
0362 1891 3643 5799 7115 8553
0475 1909 3711 5889 7138 8564
0545 2243 3745 5965 7275 8796
0554 2440 4014 6025 7345 8923
0749 2478 4057 6435 7399 8998
0847 2534 4248 6501 7521 9461
1001 2668 4372 6598 7547 9482
1004 2694 4452 6599 7568 9627
1069 2741 4654 6689 7689 9661
1108 3025 4765 6723 7724 9815
1203 3052 4800 6743 7954 9834
1358 3099 4842 6855 8022 9842
1370 3283 4968 6926 8175
1716 3286 5018 6984 8188

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 334717
2nd Prize Rs.7000/- 43602
3rd Prize Rs.3500/-
05137 19736 20437 32663 34949
78566 79562 82645 89847 98253
4th Prize Rs.200/-
0121 1741 3270 4060 5018
5066 5086 5872 7997 8316
5th Prize Rs.100/-
0651 0840 1062 2865 3017
4742 4747 7424 7435 8538
6th Prize Rs.50/-
0036 1528 2791 5543 7316 8319
0173 1644 2818 5690 7377 8371
0241 1652 2993 5736 7401 8386
0243 1760 3180 5738 7432 8452
0617 1790 3298 5948 7760 8642
0652 1821 3380 5968 7814 8660
0679 1896 3532 6017 7964 8915
1153 1948 3788 6100 8009 8933
1192 2068 3862 6272 8088 8935
1238 2131 4116 6536 8120 9037
1271 2148 4199 6663 8163 9352
1358 2248 4499 6818 8200 9404
1360 2345 4503 6822 8219 9686
1367 2403 4846 6932 8241 9959
1443 2534 4872 7043 8272 9979
1446 2586 4959 7198 8282
1458 2717 5147 7290 8296

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 741232
2nd Prize Rs.7000/- 47833
3rd Prize Rs.3500/-
04461 22068 32457 36202 40928
42791 71964 72223 83197 90841
4th Prize Rs.200/-
1851 1891 2866 3416 7423
8009 8096 9235 9270 9520
5th Prize Rs.100/-
0435 3048 5278 7463 7694
7717 8111 8288 8477 9319
6th Prize Rs.50/-
0227 1972 2927 4611 6441 8304
0454 2121 2974 4741 6522 8345
0468 2169 3091 4813 6549 8677
0541 2319 3132 4969 6587 8720
0694 2347 3314 4999 6703 8734
1007 2354 3367 5182 6777 9010
1107 2394 3533 5253 6902 9017
1141 2427 3586 5255 6935 9083
1145 2512 3818 5312 6993 9093
1205 2622 3923 5458 7054 9121
1326 2664 4023 5509 7473 9181
1342 2739 4159 5541 7591 9367
1346 2806 4233 5670 7611 9809
1612 2840 4367 5726 7711 9992
1629 2906 4403 5856 7784 9997
1670 2912 4437 6013 8057
1958 2922 4511 6153 8134

## THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 491801
2nd Prize Rs.7000/- 16742
3rd Prize Rs.3500/-
04958 22079 31809 32139 40551
43065 72911 73699 76349 86153
4th Prize Rs.200/-
1446 2288 3340 3520 3627
4729 4790 4802 6261 9391
5th Prize Rs.100/-
0684 1263 2555 2780 3815
4355 5072 8546 8682 9240
6th Prize Rs.50/-
0034 1874 3511 4983 6730 8290
0152 1918 3626 5053 6774 8472
0257 1941 3759 5144 6891 8664
0326 1984 4096 5207 6895 8855
0876 2119 4181 5293 7061 8971
0954 2127 4193 5451 7231 9034
0974 2283 4194 5651 7434 9346
1179 2610 4260 5679 7455 9433
1226 2885 4295 5708 7525 9438
1231 3020 4382 6193 7604 9504
1337 3090 4453 6206 7660 9544
1409 3182 4497 6386 7690 9623
1579 3241 4503 6388 7782 9696
1604 3328 4631 6409 8020 9903
1831 3384 4643 6489 8051 9964
1839 3387 4669 6592 8058
1854 3509 4684 6651 8103

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 462251
2nd Prize Rs.7000/- 55629
3rd Prize Rs.3500/-
01710 06807 19344 49834 55192
58338 58541 63287 86365 87123
4th Prize Rs.200/-
0658 2677 2815 4535 4640
5120 6237 8208 9057 9221
5th Prize Rs.100/-
0712 1894 3135 4231 6083
7722 8526 8629 9044 9579
6th Prize Rs.50/-
0271 2620 3852 5977 7101 8464
0282 2729 3863 6111 7246 8489
0453 2748 3955 6351 7299 8603
0471 2757 4030 6432 7329 8739
0728 2897 4069 6455 7379 9131
0754 2949 4206 6526 7598 9138
0810 2988 4310 6556 7754 9198
0834 3147 4498 6591 7859 9347
0847 3159 4558 6605 7899 9380
0878 3170 4650 6641 8002 9553
1127 3216 4712 6695 8043 9646
1279 3397 4775 6712 8178 9764
1766 3482 4889 6826 8269 9790
2013 3489 4892 6838 8300 9852
2117 3533 5476 6851 8329 9950
2226 3662 5516 6895 8408
2401 3819 5678 6977 8426

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 257907
2nd Prize Rs.7000/- 11809
3rd Prize Rs.3500/-
09425 33830 35343 36726 56495
65283 67398 85140 87122 98026
4th Prize Rs.200/-
0558 1594 1930 2028 2343
3285 4348 4532 4600 5639
5th Prize Rs.100/-
3217 3548 3738 3785 4170
4617 4671 5312 7589 8271
6th Prize Rs.50/-
0154 2181 3734 6047 7196 8660
0210 2187 3887 6082 7418 8686
0269 2302 3899 6264 7507 8782
0355 2738 4021 6301 7615 8843
0497 2770 4048 6337 7716 8860
0520 2874 4099 6460 7721 8968
0680 3003 4477 6490 7782 9025
0848 3024 4674 6493 7805 9056
1454 3085 4675 6550 8125 9236
1478 3331 4867 6593 8197 9396
1486 3343 5078 6604 8220 9537
1547 3443 5487 6669 8226 9663
1592 3507 5508 6926 8249 9671
1652 3510 5748 7014 8324 9758
1688 3580 5763 7131 8412 9939
1743 3639 5769 7173 8555
2047 3693 5939 7190 8587

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 682116
2nd Prize Rs.7000/- 33092
3rd Prize Rs.3500/-
10811 21018 26946 27992 33168
33291 54842 61455 69294 90627
4th Prize Rs.200/-
0530 1286 3764 4158 5187
6331 8288 8459 8839 8998
5th Prize Rs.100/-
0086 1922 2540 3527 4617
6393 7451 7913 8011 9501
6th Prize Rs.50/-
0085 1035 2456 4034 5963 8076
0155 1052 2554 4050 6061 8084
0193 1205 2592 4136 6072 8929
0227 1226 3013 4221 6074 8947
0267 1249 3076 4333 6169 9019
0297 1298 3077 4336 6424 9110
0308 1315 3177 4425 6581 9236
0380 1320 3184 4565 6649 9296
0407 1394 3228 4643 6899 9379
0443 1458 3243 5194 7295 9490
0458 1551 3382 5294 7392 9628
0474 1585 3677 5343 7399 9649
0650 1617 3749 5449 7435 9829
0686 1670 3785 5544 7492 9910
0721 1874 3791 5616 7843 9996
0855 2022 3844 5739 7874
0926 2337 3876 5808 8055

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 351214
2nd Prize Rs.7000/- 73889
3rd Prize Rs.3500/-
16537 16857 49184 51657 62626
73115 73507 84201 84800 95772
4th Prize Rs.200/-
0837 1059 2562 3026 4498
4717 5135 7369 8738 8956
5th Prize Rs.100/-
0009 0453 1572 2249 2273
2436 7871 7961 9148 9923
6th Prize Rs.50/-
0048 2279 3830 5231 6952 8603
0127 2356 3843 5419 7096 8626
0331 2434 3905 5485 7232 8802
0467 2441 3932 5491 7290 8968
0725 2506 4018 5910 7337 9084
1004 2668 4139 5963 7351 9185
1057 2956 4217 6065 7460 9273
1092 3047 4262 6075 7858 9293
1176 3150 4388 6102 7925 9311
1329 3191 4427 6133 7999 9349
1348 3282 4480 6156 8248 9642
1580 3283 4605 6210 8295 9643
1756 3410 4656 6346 8300 9684
1965 3551 4690 6450 8413 9926
2092 3573 4898 6634 8449 9964
2177 3600 4906 6838 8488
2202 3648 4923 6855 8506

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 126227
2nd Prize Rs.7000/- 94159
3rd Prize Rs.3500/-
15497 15753 26495 37248 48102
59410 61399 72331 83285 94775
4th Prize Rs.200/-
1395 2178 2744 3042 3133
3375 6101 6783 9542 9810
5th Prize Rs.100/-
0621 0941 2179 3953 4371
4450 4652 6356 9594 9672
6th Prize Rs.50/-
0070 1916 3450 5246 6989 8782
0113 2059 3526 5422 7180 8800
0132 2069 3657 5460 7255 8819
0255 2079 3694 5580 7263 8831
0409 2219 3917 5641 7441 8985
0412 2266 4001 5681 7456 9126
0441 2307 4441 5922 7600 9144
0563 2414 4503 5985 7606 9341
0665 2430 4532 6055 7708 9383
0764 2564 4625 6191 7791 9440
1192 2607 4868 6211 7855 9451
1332 2844 4974 6249 8317 9453
1488 2980 5000 6418 8554 9459
1529 3074 5012 6497 8598 9912
1672 3097 5104 6547 8653 9974
1681 3129 5178 6683 8712
1862 3201 5234 6952 8765

# దగాపడ్డ పుంగనూరుకు గౌరవస్థానం కల్పిస్తా

## - సిఎం చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రికి రూ.పదిలక్షల చెక్కు అందచేస్తున్న ఆర్వీటిబాబు

**పుంగనూరు,ఆగస్టు 29 ప్రభాతవార్త** దోచుకునే నాయకుల వల్ల దశాబ్దంపైగా నష్టపోయిన పుంగనూరు నియోజవకవర్గాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని,పుంగనూరులో పరిశ్రమలతో పాటూ అభివృద్ధిచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పుంగనూరు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ఆర్వీటి నగేష్‌బాబు బుధవారం రాత్రి విజయవాడలోని సిఎం కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అన్నాక్యాంటీన్ల నిర్వహణ కోసం చేపట్టిన అక్షయ పాత్రపథకానికి ఆర్వీటిబాబు రూ.పదిలక్షలు విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మాజీ ఎంపి కెళవాతి రామకృష్ణారెడ్డి కాలం నుంచీనే ఆర్వీటి బాబు కుటుంబం తెలుగుదేశంకు పూర్తి మద్దతు దారులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన పుంగనూరు పరిస్థి తులపై ఆరాతీసినట్లు తెలిసింది. పరిశ్రమలు లేక నిరుద్యోగులు కర్నాటకకు వెడు తున్నారని, స్థానికంగా లభించే వనరులను రాష్ట్రప్రపంచవ్యాప్తంగా చేర్చేందుకు పరిశ్రమల ఏర్పాటు వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని ఆర్వీటిబాబు సూచించడంతో ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంత వరకు పుంగనూరులో జరిగిన అరాచకాలు, అవినీతి నిర్మాణాలు, కొండలు గుట్టలు మాయం చేయడం,గ్రానైట్‌భారీ తర లింపు, ప్రభుత్వ ధనం స్వాహాతో పాటూ మదనపల్లి,బోయకొండ రికార్డుల కాల్చివేత వంటి విషయాలపై తక్షణ చర్యలు అవసరమని ఆర్వీటి నగేష్‌బాబు ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పుంగనూరు నుంచే గత ప్రభుత్వ నాయకులు దోపిడీ ప్రారంభించి రాష్ట్ర సంపదను మింగేశారని, ఇక తాము పుంగనూరు నుంచి ఉన్నత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకుంటా మన్నారు. పుంగనూరుకు వచ్చిన పెప్పర్ కంపెనీ బస్సుల ఏర్పాటుపై పునరాలోచిస్తామని, అస్తవ్య స్తంగా తయారైన రాష్ట్రపరిస్థితిని చక్కదిద్దిన తరువాత ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని ఆయన ఆర్వీటి బాబుతో పేర్కొన్నారు. ఈసందర్భంగా నీమాటే వేదం..అనే పరాంకుశ నాగరాజ రాసిన అద్భుత ప్రశంసాగీతాన్ని ఆర్వీటిబాబు ముఖ్యమంత్రికి అందచేశారు. కలసిన వారిలో రాష్ట్రతెలుగు దేశంపార్టీ యువ జన తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు శ్రీరాంచిన బాబు,జిల్లా కార్యదర్శి యాలగిరి దొరస్వామి, నాయకులు దద్దాల సురేష్,పి. రమేష్‌లు ఉన్నారు.

# సెప్టెంబరు నెల సామాజిక పింఛన్లు ఆగస్టు 31నే పంపిణీ

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి నెలా 1 వ తేదీన పేదల సేవలో కార్యక్రమం క్రింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈ నెల 31 వ తేదీనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు నేడు ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 1 వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబరు 2వ తేదీన అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పెన్షనర్లు కచ్చితంగా నెల మొదటి రోజున పెన్షన్‌ను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం సెప్టెంబరు 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.ఆ రోజేనే నూటికి నూరు శాతం లబ్దిదారులకు పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.



క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు స్పోర్ట్ కిట్ అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

# రాష్ట్రంలో క్రీడారంగానికి మంచి రోజులు: యువజన క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు.ప్రతిభావంతులైన ప్రతి క్రీడాకారుడికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే క్రీడాకారులకు మంచి గుర్తింపు లభించిందని ప్రధానంగానే నేడు రాష్ట్రంలో ఎంతోమంది క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎక్కువగా ఉన్నారు వారందరూ క్రీడారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తామని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నా . ముందుగా ధ్యాన్చంద్ చిత్రపటానికి వివాళులర్పించారు. అనంతరం క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటమికి కుంగిపోకుండా ఓటమిని మెట్టుగా చేసుకొని విజయ శిఖరాలు అవరోధించాలని కష్టపడితే తప్పకుండా ఉన్నత స్థాయికి చేరుకుంటారని, ప్రతి ఒక్కరు క్రీడలు అలవాటు చేసుకోవాలని పి.వి. సింధు తెలిపారు. క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా క్రీడా విధానంలో ప్రతిపదలకు క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారికి తోడ్పాటు అందిస్తున్నామని శాప్ ఎండి తెలిపారు. కార్యక్రమానంతరం క్రీడాకారులకు స్పోర్ట కిడ్స్‌ను అందజేశారు. మునిసిపల్ స్టేడియం నుండి పివిపి మాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో మంత్రిపాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి శుభాకాంక్షలు

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాషా దినోత్సవం రాజకీయ ప్రముఖులంతా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహనీయులను నేడు తలచుకోవడం ద్వారా అమ్మ భాషకు సేవ చేసిన తెలుగు పెద్దలకు కృతజ్ఞతలు చెబుదామని "ఎక్స్" సామాజిక వేదికగా చంద్రబాబు తెలిపారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ మన భాషను సుసంపన్నం చేసుకుందామాన్నరు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించే బృహత్ బాధ్యతను మనం తీసుకుందామన్నారు. అదే వారికి మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. తెలుగు వెలగాలని తెలుగు భాష వర్థిల్లాలని కోరుకుంటూ దాని కోసం పని చేద్దామని చంద్రబాబు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం తెలుగు భాషా దినోత్సవంపై స్పందించారు. తెలుగు భాష తీయదనాన్ని భావి తరాలకు అందిద్దామన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు కీర్తించిన మన అమ్మ భాషను గౌరవించుకొందామన్నారు. నవ తరానికి తెలుగు గొప్పదనాన్ని తెలియచేద్దామన్నారు. గ్రాంథికంలో ఉన్న తెలుగును వాడుక భాషకు తీసుకువచ్చి రచనలు చేయడం వల్లే భాషా సౌందర్యం ఇనుమడించిందని పవన్ అన్నారు. ఇందుకు వ్యవహారిక భాషోద్యమ మూల పురుషుడు గిడుగు వెంకట రామూర్తి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించు కొంటున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి అంజలి ఘటిస్తున్నాని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి మంచి మన విద్యార్థులకు తెలుగుభాష నేర్పించడం ద్వారా మాతృ భాష విలువ తెలియడమే కాదు వారి ఆలోచన పరిధి విస్తృతమవుతుందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లోనూ తెలుగు భాష వినియోగం పెంచే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నిత్య వ్యవహారంలోనూ మన భాషకు పట్టం కట్టినప్పుడే తెలుగు భాషో దినోత్సవానికి సార్థకత చేకూరుతుందని పవన్ అన్నారు.

# ఇ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలు

## - రాష్ట్ర బిసి,ఇడబ్ల్యూఎస్,చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత

**సచివాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని,ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్,చేనేత,జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు.నేతన్నలకు 365రోజులు పని కల్పించడమే సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆమెను ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు గురువారం కలసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ,గడిచిన 5ఏళ్ళలో చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యమైనందన్నారు.2014-19లో తమ ప్రభుత్వం నేతన్నల అభ్యున్నతికి అమలుచేసిన అన్ని పథకాలను గత జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.మరోసారి చంద్రబాబు అధికారంలోనికి రావడంతో చేనేతకు మంచి రోజులు వచా ్చయన్నారు.2014-19లో అమలుచేసిన అన్ని పథకాలను మళ్ళీ అమలు చేస్తామన్నారు.చేనేత వస్త్రాలపై జీఎస్టీని మినహాయించే అంశంపై త్వరలో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు.ఏడాదిలో 365 రోజులు పని కల్పించాలన్నది చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమన్నారు.చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు ఇప్పటికే ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చర్చించారన్నారు.విజయవాడలో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర ్శన పెద్దఎత్తున విజయం సాధించిందన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రదర్శనలు రాష్ట్రమంతటా నిర్వహించి చేనేత ఉత్పత్తుల విక్రయాలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.అంతకుముందు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సవితకు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు అందజేశారు.కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పిఎం.త్రినాథ్,టి.మోహనకృష్ణ, బి.ఆనందప్రసాద్ ,కె.కోటేశ్వరరావు, వి.పల్లపురాజు,ఫణికుమార్,పరమేశ్వరరావులు ఉన్నారు.

# ట్రబుల్ ఐటీగా నూజివీడు త్రిబుల్ ఐటీ

## ఆహారం,పారిశుధ్యం బాగాలేదని మంత్రి కామెంట్

## మెరుగైన వైద్యానికి సత్వర చర్యలు



ఆహార పదార్ధాలను తనిఖీ చేసిన మంత్రి

**ఏలూరు, ఆగష్టు29 ప్రభాతవార్త.** రాష్ట్రంలో నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యాసంస్థ గత రెండు మూడు రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలతో ట్రబుల్ ఐటీగా మారింది. వందలాది మంది విద్యార్థులు పలు వ్యాధులతో మంచానపడ్డారు. నూజివీడు క్యాంపస్‌లో ఇటీవల శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కూడా కలవడంతో సంఖ్యాపరంగా విద్యార్థులు ఎక్కువయ్యారు. అయితే వసతుల్లో ఎలాంటి మార్పులేకపోవడం మెస్,భోజనం, పారిశుద్యం ఏమాత్రం బాగోకపోవడం, టాయ్‌లెట్స్ దుస్థితి మొత్తంగా విద్యార్థులు అనారోగ్యం పాలైన విషయం తెలిసిందే. ఆసుపత్రికి వెళ్ళేవారు వెలుతున్నారు వచ్చేవారు వస్తున్నారు. పరిస్థితి మాత్రం పూర్తిగా చేయిదాటిపోయింది.దీంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాలతో రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి బుధవారం రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట దాటే వరకు కళాశాలలో ఉండి అన్నీ విభాగాలను కూలంకుషంగా పరిశీలించారు.కళాశాల డైరెక్టర్,ప్యాకల్టీలు,పాలన సిబ్బందితో చర్చించి తగిన ఆదేశాలు ఇచ్చారు. త్రిబుల్ ఐటీలో సమస్యలు ఉన్నాయని మంత్రి స్పష్టంచేసారు. ప్రతిష్టాకరమైన ఐటీ క్యాంపస్ ఆరోగ్యకరంగా లేదన్నారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించలేదని కాంట్రాక్టర్ నాణ్యమైన ఆహారం అందించపోవడం సమర్ధనీయం కాదన్నారు దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం పాడయ్యిందని ఇందుకు ఎవరు జవాజుదారితనం వహిస్తారని ప్రశ్నించారు. అలసత్వాన్ని సహించేది లేదని పరిశీలన బృందం ఇచ్చే నివేదికను చూసాక బాధ్యులపై చర్చలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సమూలమైన మార్పులు చేపట్టడం జరుగుతుందని మంత్రి స్పష్టంచేసారు. క్యాంపస్‌లో అవసరమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరమర్శించి వారి నుంచి వివరణ తీసుకున్నారు.విద్యార్థుల సంఖ్య ఎక్కువుగా ఉన్నందున డైనింగ్ హాల్స్,కిచెన్‌లలో మార్పులు చేస్తామని పుడ్ టెక్నాలజీ నిపుణులను కూడా నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఆడిటోరియంలో విద్యార్థులతో కలిసి మంత్రి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలు విద్యార్థులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు.కళాశాల డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం రిజర్వాయర్ సమీపంలో నగరవనం ఏర్పాటు: ఎఫ్‌ఆర్‌ఓ లోకేష్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ప్రాధాన్యతను ఉమ్మడి ప్రభుత్వం గుర్తించింది.డెప్యూటీ సిఎం చేపట్టిన నగర వనాల ఏర్పాటులో ఈ దివ్యక్షేత్రం ప్రాదాన్యతను గుర్తించి నిధులు మంజూరు చేయటం గమనించదగ్గ విషయం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఈ దివ్యక్షేత్రంలో ఆలయానికి అనుబంధంగా కైలాసగిరి పర్వత పంక్తులు 22 కిలో మీటర్లు ఉన్నాయి.ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసే ఈ కైలాసగిరుల్లో అద్భుతమైన శోభ చోటు చేసుకుంది. ఈ గిరుల నుంచే తెలుగుగంగను తిరుపతి వాసుల దాహార్తిని తీర్చుటకు 'రామాపురం రిజర్వాయర్‌ను' ఏర్పాటు చేసారు. ఈ సమీపంలో 'నగరవనం' ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేంకు అటవీశాఖ నిర్ణయించింది. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక క్షేత్రంలో రూ.2కోట్లతో నగరవనం పథకం కింద కైలాసగిరి నగరవనం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు అటవీశాఖ అధికారి లోకేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాంతపు రోజుల్లో పట్టణ ప్రజలు ఆహ్లాదకరంగా కుటుంబసభ్యులతో గడిపేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారు 50హెక్టార్లలో పచ్చదనం పెంపుతో పాటు సాహసోపేతమైన క్రీడలు, మానసికోల్లాసం కలిగించే వాతావరణాన్ని నగరవనంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర వనాలను ఏర్పాటు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే పథకాన్ని తీసుకొచ్చారని నగరవనం పథకం కింద ఏర్పాటు చేయడంతో పాటు కైలాసగిరి కొండల్లో రిజర్వ్‌ఫారెస్టులో చెట్లు లేని భూములను గుర్తించారన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదానికి ఆర్‌ఎస్ బ్రదర్స్‌రూ.3.70కోట్లు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అందిస్తున్న ఎస్వీఅన్న ప్రసాదం ట్రస్ట్‌కు ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ యాజమాన్యం భారీ విరాళమిచ్చింది. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం పోట్టివేంకటేశ్వర్లు, రాజమౌళి, ప్రసాదరావు, మాలతీలక్ష్మికుమారి కలసి 3.70కోట్లు రూపాయలు విరాళాల చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాల తయారీకి వినియోగించాలని కోరారు.

## సామాన్యభక్తులకు ఆధార్‌కార్డుపై ఒకరికి రెండు లడ్డూలు



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానంలో అధికారుల తీరు వర్ణనాతీతంగా మారింది. ఇప్పటికే దేవుని ప్రోక్తం లడ్డూప్రసాదం ధర 50 రూపాయలుకాగా కల్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ)ధర 200రూపాయలు, వడ 100 రూపాయలకు విక్రయిస్తున్న టిటిడి అదనపు లడ్డూలు ఉత్పత్తిదిశగా ఆలోచన చేయాల్సింది పోయి సామాన్యభక్తులకు విక్రయించే లడ్డూల కోత విధించడానికి ముందే లడ్డూలకు దళారుల బెడద ఎక్కువైందని చెప్పడం ఆశ్చర్యంగా మారింది. ఇప్పటికే శ్రీవారి లడ్డూధర 50 రూపాయలుగా విక్రయిస్తుండటంతో ప్రసాదం కోరినన్ని లడ్డూలు ఇవ్వడంలేదనే భక్తుల నుండి విమర్శలు, అసహనం వ్యక్తమవుతోంది. తాజాగా టిటిడి అధికారులు తమపాలన బ్రాండ్ చూపాలని ఇప్పుడు సామాన్యభక్తులకు విక్రయించే లడ్డూలపై ఆంక్షలు అమలుచేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శన టోకెన్, టిక్కెట్‌పై ఒక ఉచిత లడ్డూ అందుకునే విధానం అమలవుతోంది. అదనపు లడ్డూలు కోసం ఒక్కోలడ్డూ 50రూపాయలు లెక్కన పొందుతున్నారు. మరీ భక్తుల రద్దీ 1.30లక్షలమందికి పెరిగితే ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే కౌంటర్లలో సిబ్బంది విక్రయిస్తుంటారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా టిటిడి ఆంక్షలు అమలుచేస్తోంది. ఎటువంటి దర్శన టిక్కెట్లు ,టోకెన్లు లేకున్నా సామాన్యభక్తులకు ఆధార్‌కార్డుపై ఒకరికి 2లడ్డూలు అందుకునే వెసలుబాటు కల్పించారు. ఇక దర్శన టిక్కెట్,టోకెన్ కలిగిన భక్తులు ఉచిత లడ్డూతోబాటు నాలుగునుండి ఆరు లడ్డూలు కొనుక్కోవచ్చని గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. దళారులు ఎక్కువై లడ్డూలను భక్తులకు అధిక ధరలకు విక్రయించినట్లు టిటిడి గుర్తించిందని ప్రకటించారు.

## టిటిడికి రవాణావాహనం విరాళం



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి రవాణాకు అవసరమైన టాటాయోధ 1700బిఎస్ విఐ వాహనాన్ని దాత అందించారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన శ్రీవారి భక్తుడు, దాత రవీంద్రారెడ్డి సుమారు 10లక్షలు రూపాయలు విలువైన ఈ వాహనాన్ని ,తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ సుబ్రమణ్యం దాత కుటుంబం పాల్గొన్నారు.

## కల్యాణకట్టపీస్‌రేట్ క్షురకులకు వేతనం పెంపు

### -రూ.25వేలు ఇవ్వడంపై పాలాభిషేకం

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణతో తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకుల వేతనం 25వేల రూపాయలు పెంచడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి వేతనాలు పెంచుతామని, కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులకు 25వేలు జీతం ఇస్తామని హామీని నెరవేర్చారు. దీంతో గురువారం ఉదయం తిరుమలలోని కల్యాణకట్టలో పనిచేసే పీస్‌రేట్ క్షురకులు అధ్యక్షుడు హరి, కార్యదర్శి జి.ప్రసాద్, కమిటీ సభ్యులు రాదాదేవి, సాధికార కమిటీ సభ్యుడు మన్నెం శ్రీనివాసులు పెద్దసంఖ్యలో క్షురకులు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు అలిపిరి వద్ద పాలాభిషేకం చేశారు. అలాగే పాదాలమండపం వద్ద ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరించాలని, స్వామివారి ఆశీస్సులుండాలని వేడుకుంటూ కొబ్బరికాయలు కొట్టారు. నాయిబ్రాహ్మణులకు వేతనంతోబాటు పేస్లిప్ అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోడ్పాడలని కోరారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు మలక్‌పేట ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చెప్పారు.గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమలేశుని లడ్డూప్రసాదాలకు మళ్లీ కర్ణాటక 'నందిని' నెయ్యి!

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదాలను మరింత నాణ్యతగా,రుచిగా తయారుచేసేందుకు కర్నాటక "నందిని" నెయ్యి వినియోగించాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీంతో రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. పైగా నాణ్యతతోకూడిన నెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేయనుంది. కెఎంఎఫ్‌తో గతంలోనూ టిటిడి ఎన్నోఏళ్ళుగా ఒప్పందం ఉన్నా నాణ్యతలేదనే ఆరోపణలపై గత టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఉన్నతాధికారి రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పుడు మళ్ళీ భక్తుల నుండి అందిన ఫిర్యాదులతో నాణ్యతతో లడ్డూల తయారీకి నాణ్యత నెయ్యి వినియోగం తప్పనిసరి అని పోటుకార్మికులు తెలిపారు. దీంతో టిటిడి అధికారులు కెఎంఎఫ్‌తో టెండరు ఖరారుచేసి రెండు ట్యాంకర్ల నెయ్యిని బుధవారం రాత్రి తిరుమలకు చేరుకునేలా చూశారు. తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నివేదించే నైవేద్యప్రసాదాల తయారీ, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తోంది. లడ్డూప్రసాదాలను భక్తులకు రుచిగా, నాణ్యతతో విక్రయించడానికి నందిని నెయ్యి శరణ్యమని భావించారు. ఇప్పటికే తిరుమలేశుని లడ్డూప్రసాదం నాణ్యతతో తయారీచేయడంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కార్యాచరణ రూపొందించారు. ఇందుకు ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న నెయ్యి తెప్పించుకుని లడ్డూలు తయారుచేసి, వాటి నాణ్యత పరీక్షించారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దేవుని దర్శనం తరువాత అంతేప్రీతిపాత్రంగా తమతో బాటు పట్టుకెళ్ళే లడ్డూప్రసాదాల ధర ఒక్కో లడ్డూ 50 రూపాయలు వెచ్చిస్తున్నా రుచికరంగా, నాణ్యత లేకపోతోందనేది భక్తుల ఆరోపణలు.

# శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషంగా ఉంటుందని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్, భూపాల్‌పల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No. 6042/2000/F5/PH/CVO/CMOH, Dt.28.08.2024

**Number of Works: 8,** Value of Works: Zone-I - Rs.5,97,600, Zone-II- Rs.18,06,000/-, Zone-III - Rs.18,48,000/- Zone-IV-Rs.19,87,200/-, Zone-V - Rs.32,44,800/- Zone-VI - Rs.33,88,800/-, Zone-VII- Rs. 14,76,000/- Zone-VIII- Rs. 13,92,000/-

**Tender Opening Date: 31.08.2024, Closing Date: 06.09.2024.**

**Note: Further details at http://www.apeprocurement.gov.in**

**O/o. the CMOH, Cell: 8886338111** - For Commissioner


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపు, ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పాలకులు పదేపదే చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతుందే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి ఒకవ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటిరోజు ఉండడం లేదు. ఒక ప్రాంతంలో ఉన్న ధర మరొక ప్రాంతంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతుకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ ఊహకందని రీతిలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటికి ధరలు పాతాళలోకానికి దిగజారిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఆకాశానికి ఎదిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులు, అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేక పోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మకైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల దాడులకు కూడా పాల్పడ్డారు. కేసులు పెట్టి రైతులను వేధించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చిన పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ కమార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా నేతల బంధుమిత్రులనో, లేక తమ తోకలుగానో, బకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, తమకు అవకాశం రానివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన ఈ కమిటీల ఉనికి నామమాత్రంగానే మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్న దళారులపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఏవస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బియ్యాన్నే తీసుకుందాం. రికార్డుస్థాయిలో గత మూడునాలుగు యేళ్లుగా వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. నిల్వ చేసుకునేందుకు గోదాములు కూడా సరిపోవడంలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారేది. ఇలాంటి పరిస్థితుల్లో బియ్యం ధర ఇప్పుడు కిలో అరవై రూపాయలకు దాటిపోయింది. ఒక్క బియ్యమే కాదు పప్పుదినుసులు కానీ, మిర్చిలాంటి వాణిజ్యపంటలు కానీ అన్నిధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కూరగాయల ధరల గురించి చెప్పలేని పరిస్థితి. ఒకపక్క ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గడం, మరొకపక్క వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో కూరగాయల సాగుగణనీయంగా తగ్గిపోతున్నది. నూనెల పరిస్థితి చెప్పలేం. పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీచేయలేకపోతున్నారు. ప్రభుత్వం అనేది ఒకటి ఉందా? నియంత్రణ చేసే అధికారం దానికి ఉందా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి. ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారిగూర్చి చింతలేదు కానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా ఉంది. పాలకులు కళ్లుతెరవాలి. ధరల నియంత్రణను మాటల్లోకాదు చేతల్లో చూపాలి.

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.



సెనెకా

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.



మాక్సింగోర్కీ

## ప్రజావాక్కు



### పారదర్శకంగా ఉండాలి

**ఇటీవల** తెలంగాణలో కాంగ్రెసుప్రభుత్వం తమ ఎన్నికల హామీలో భాగంగా కొత్త రేషన్ కార్డులు జారీ కోసం ప్రక్రియ మొదలుపెట్టింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. ఇందులో ఆచితూచి వ్యవహరించాలి. కొత్త కార్డుల జారీ పారదర్శకంగా ఉండాలి. భారాసా అధికారంలో ఉన్నప్పుడు ఇదిగో, అదిగో అని ప్రజలను ఊరించింది. కానీ జారీ చేయలేదు. ఇక ఈప్రభుత్వం జారీచేసేందుకు కృషి చేస్తుంది. ఇక్కడ కొంత ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ కొత్త రేషన్ కార్డులు ఇష్టానుసారంగా కాకుండా అసలైన అర్హులకే చెందాలి. అంతేకానీ పార్టీల వారికీ అధికార పార్టీ నేతలకు వారి అనుచరులకు అందకుండా అడ్డుకోవాలి. రాష్ట్రంలోఎంతోమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి వారికి మాత్రమే ఈ కార్డులు అందేలా జాగ్రత్త పడాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకం విశ్వాసం కలుగుతాయి. రేషన్ కార్డులను మరే ఇతర పథకాలకు అనుసంధానం చేయవద్దు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**దేశభాషలందు** తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. గత దశాబ్దకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఆంగ్లభాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తున్న ఈ తరుణంలో తమిళనాడు ఎంపి గోపీనాథ్ లోక్‌సభలో ప్రమాణస్వీకారం తన మాతృభాష తెలుగులో చేయడం హర్షణీయం. అలాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కూడా తెలుగులో మాట్లాడటం ఈపరిణామంతెలుగు భాషాభిమానులను పులకింపచేసింది. ఇదేస్ఫూర్తిని చట్టసభల్లో జరిగే చర్చల్లోనూ, ప్రశ్నలను లేవనెత్తడంలోనూ చేయాలి.

-ఎన్.రాజశేఖర్, నల్గొండజిల్లా

### ధరలను తగ్గించండి

సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నాయి. గత కొన్నివారాలుగా నిత్యావసరాలకు రెక్కలొచ్చాయ్. కందిపప్పు, పెసరపప్పు, నూనె, చింతపండు ఎండు మిర్చిఅన్నిధరలు ఆకాశాన్ని అంటాయి. వాటికితోడు కూరగాయల ధరలు కూడా పెరగడం భారంగా మారింది. ప్రభుత్వం తక్షణం ధరలను నియంత్రించాలి.

-జి. భాస్కర్, హైదరాబాద్

### తప్పుడు మాటలు

**దేశంలో** సాంకేతిక విప్లవానికి నాంది పలికినవారు పంచాయతీలను పటిష్టపరిచి గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారు 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన వారు దేశంలోనూ పాలనలోనూ ఎన్నోమార్పులు తెచ్చినవారు మృదుభాషి, స్నేహశీలి, మంచిమనసున్న వారు దివంగత మాజీప్రధాని రాజీవ్ గాంధీని అవమానిస్తూ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో స్థాపించడమేంటని దాన్నిమేము కూలగొడతామని రాజీవ్‌గాంధీ విమానాశ్రయం పేరును మార్చి వేస్తామని అంటూ మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ నాయకులకే కాక రాజీవ్ గాంధీని వ్యక్తిగతంగా ఇష్టపడేవారందరికి చాలా బాధ కలిగిస్తోంది. కొద్దిరోజుల క్రితం మహిళలను కూడా కెటిఆర్ తన మాటలతో అవమానించి చాలా మందికి బాధ కలిగించారు.

-మిథునం, హైదరాబాద్

### రెండు ఇళ్లకు ఒకే నంబర్

**తెలంగాణ** ప్రభుత్వం రాజధాని మహానగరానికి అనేక సౌకర్యాలు కలిగించడానికి అంటూ సర్వే చేస్తామంటోంది. రాజధానిలో కలిసిపోయిన మునిసిపాలిటీలతోనో మహానగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అయింది. ఈ కలిసిపోయిన మున్సిపాలిటీలలో ఖాళీ స్థలంలో నిర్మితమైన భవనాకి ఇంటి నెంబర్ ఉదాహరణకు 18 ఇస్తే, ఎడమ పక్కన, కుడిపక్కన నిర్మితమైన వాటికి రెంటికీ 19 నెంబరు ఇచ్చేశారు సిబ్బంది. బ్యాంకు ఎటియం కార్డుల వంటివి తికమకలో తిరిగి వెళ్తున్నాయి. ఇలాంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే సరిచేయాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

### పెరుగుతున్న నిరుద్యోగం

**భారత్‌లో** నిరుద్యోగం వివిధకమిటీల ద్వారా అవగతం అయింది. అది దంత్వాల కమిటీ 1969 రూపంలోనూ, 1973 భగవతి కమిటీరూపంలో నిర్వచనాలు వచ్చిన కార్మికశక్తి మొదలైన సామాజిక ఆర్థిక అంశాలపైన ప్రామాణీకరణ జరిగింది. భగవతి ప్రకారం 183రోజుల కంటే తక్కువ రోజులు పని చేసిన వారు నిరుద్యోగిగా పరిగణించి 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో అసంఘటిత రంగంలో ఉద్యోగాల కల్పనమూలంగా సంఘటిత రంగంలో ఉద్యోగాలకల్పన జరగలేదు అని మాంటెక్‌సింగ్ అహ్లువాలియా లాంటి వాళ్ల ప్రతిఘటించారు. అసంఘటిత రంగం ద్వారా 50శాతం ఆదాయం లభించినా అందులో ఐదు శాతం ఉపాధి వృద్ధి లభిస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'హైడ్రా'తో అక్రమాలకు చరమాంకం?

**తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటిపార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు.**



మన్నారం నాగరాజు

అక్రమం, అరాచకం, అన్యాక్రాంతం వంటివి అంతరించేందుకు అడుగులు వేస్తున్న హైడ్రాకు జేజేలు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు, కబ్జాకు గురైనట్టు ఎప్పుడూ కాలేదంటే అతిశయోక్తి కాదు. అబద్ధం అంతకంటే కాదు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనైతే ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారు అయింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా చెరువులు, కుంటల కబ్జాలు జరిగాయన్న విషయం చిన్న పిల్లలను అడిగినా చెప్పే పరిస్థితి ఉన్నది. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ సర్కారు, కెసిఆర్ హయాంలో అవకతవకలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తూ అడుగులు వేస్తున్నది. తొలుత కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశం, తాజాగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలతో రాజధాని హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలపై ప్రభుత్వం చాలాదృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నది. ఇప్పటికే హైడ్రా అధికారులు హైదరాబాద్ పరిధిలోని అనేక ప్రదేశాలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లోని అక్రమ భవనాలను కూల్చుతున్నారు. చట్టాల పరిధిలో పనిచేస్తూ, చట్టాలను తోసిపుచ్చి నిర్మించిన అనేక భవనాలను బుల్డోజర్లతో కూల్చేస్తూ ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం సర్వత్రా సంతోషకరమైన అంశం. ఈ పరిణామం అందరం స్వాగతించాల్సిన విషయం. అయితే పేదల గుడిసెల వైపు హైడ్రా చూడటం సరికాదు. గతవారం రోజులుగా హైడ్రా అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా వేగం చూసే జన్వాడ ఫాంహౌస్ కేసులో మాజీ మంత్రి కెటిఆర్ తన బినామీ వ్యక్తి (పేరుకే లీజుకు తీసుకున్న అని చెప్పారు)తో హైకోర్టును ఆశ్రయించినా అక్కడేం ఊరట కల్గలేదు. ఇక ప్రముఖ సినీ నటుడు తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చి వేయడం సాహసోపేతలమైన చర్యగా అభివర్ణించవచ్చు. చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు తన మిత్రులైనా విడిచిపెట్టేది లేదని ముఖ్యమంత్రిఅన్నారు. హైడ్రాకు స్వయంప్రతిపత్తి కల్పించి ఆ సంస్థ కమిషనర్‌గా ఏవి రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం చాలా మంచి పని చేసిందని చెప్పవచ్చు. ఆయనకు మంచి సిన్సియర్ అధికారి అని పోలీసు డిపార్టుమెంటులో పేరుంది. అందుకే అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తూ, అక్రమార్కులు, విక్రమార్కుల గుండెల్లో ఆయన రైళ్లను పరిగెత్తిస్తున్నారు. ఆ సంస్థ స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని కల్పించి, రాజకీయ విమర్శలు రాకుండా జాగ్రత్తపడుతోంది. ఇదే సమయంలో గత పదేళ్లకాలంలో తమ ప్రాంతాలలో జలసిరితో



కళకళలాడిన చెరువులు, కుంటలను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన బిఆర్ఎస్ నేతల అక్రమాలను బయటపెట్టడమే హైడ్రా లక్ష్యమని, వారు చెరపట్టిన ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల కబ్జాల అంతు చూడాలని కూడా సామాజిక పర్యావరణ వేత్తలు బలంగా కోరుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై కెసిఆర్ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ భూములను చెరబట్టిన వారి పీచమణచటమనే పనిని మొదలు పెట్టి తన నిబద్ధతను చాటుకుంటోందనే ప్రశంసలు తెలంగాణ ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. అయితే విపక్ష బిఆర్ఎస్ నేతలు మాత్రం హైడ్రా తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శలకు దిగుతున్నారు. హైడ్రా కూల్చివేతలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అయితే ఒక అడుగు ముందుకువేసి ఏకంగా ఎదురుదాడి మొదలుపెట్టారు. హైడ్రా కేవలం తమ పార్టీ నేతల నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటోందని, కాంగ్రెస్ మంత్రులు, టిడిపి అధినేత నిర్మాణాల జోలికిపోగలదా? అంటూ పసలేని వాదనను తెరపైకి తెచ్చే యత్నం చేశారు. తద్వారా ఒక స్వతంత్ర ప్రభుత్వ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆటంకం కలిగించడమే కాకుండా వాటికి రాజకీయ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా తమ పార్టీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపట్టారనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారని భావించాల్సివస్తోంది. హైడ్రా తీసుకుంటున్న చర్యలను సామాన్యులు స్వాగతిస్తున్నారు. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాదని, రానున్నరోజుల్లో జిల్లా, మండల స్థాయి వరకు హైడ్రా చర్యలు తీసుకోనున్నదనే వార్తలతో క్షేత్రస్థాయిలోని గులాబీ శ్రేణుల్లో కలకలం నెలకొంది. ఇదే సమయంలో గత పదేళ్లుగా వీరు చేపట్టిన అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులు చేసీ చేసీ విసిగిపోయిన సామాజిక కార్యకర్తలు, పర్యావరణ ప్రేమికులు, మరోసారి ధైర్యంగా తమ ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల మీద ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో సాగిన పలు అక్రమాలను గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. వీటిని రాజకీయ కోణంలోచూస్తూ విపక్షాలూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ధైర్యంగా ముందుడగు వేస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటి పార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితోముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఈ సాహసోపేతమైన అడుగుల ద్వారా సిఎం రేవంత్ ఒక మార్కునైతే సృష్టించగలిగారని స్పష్టంగాచెప్పవచ్చు. ఇదేవిధంగా ప్రభుత్వం ముందుకెళ్లి అక్రమార్కులు, వక్రమార్కులకు తగిన గుణపాఠంచెప్పాలి. ●

# చిన్న పరిశ్రమలతో దేశానికి పెద్ద ప్రయోజనాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ సర్వతోముఖాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి చిన్నతరహా పరిశ్రమలు వెన్నెముకగా నిలవడంతోపాటు ఉద్యోగ ఉపాధుల కల్పనలో పెద్దఎత్తున దోహదపడుతున్నాయి. ఈ విషయాలను గ్రహించిన భారత ప్రభుత్వం 30 ఆగస్టు 2000ను చిన్నతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వాలనే సదుద్దేశ్యంతో సమగ్ర పాలసీ ప్యాకేజీని తీసుకురావడం జరిగింది. సమగ్ర దేశాభివృద్ధిలో సింహభాగం తీసుకోవడంతో ఆ రోజుకు గుర్తుగా 2001 నుంచి ప్రతియేటా 30 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా పౌరసమాజం, పరిశ్రమ వర్గాలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, జాతీయ చిన్న పరిశ్రమ దినం (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం చేయడం, సఫల చిన్న పరిశ్రమల యాజమాన్యాలను సన్మానించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనివ్వడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, ప్రజల్లో వీటిపట్ల అవగాహన పెంపొందించడం, కష్ట సమయాల్లో ఆదుకోవడం, వాటి అవసరాలను సింగిల్‌విండో విధానంలో పరిష్కరించడం లాంటి ఉద్దేశాలను ప్రచారం చేసే వేదికగా 'జాతీయ చిన్న పరిశ్రమ దినం' ఉపయోగపడుతున్నది. పదికోట్లకు మించని పెట్టుబడులతో ప్రారంభమై, 50కోట్లకు మించని వార్షిక ఆదాయాన్నిచ్చే పరిశ్రమలను చిన్నపరిశ్రమలు అంటారు. నేడుఅత్యంత భారీ పరిశ్రమలను నడుపుతున్న యాజమాన్యాలు తొలినాళ్లతో చిన్న పరిశ్రమల స్థాపనతోనే ఎదిగిన వారే అని గమనించాలి. రిలయన్స్, ఇన్ఫోసిస్ లాంటి అనేక ప్రఖ్యాత కంపెనీలు కొన్ని దశాబ్దాల క్రితం చిన్న పరిశ్రమలుగానే ప్రారంభమైనట్లు మనకు చరిత్ర వివరి స్తున్నది. సృజనశీలురు, విలక్షణ ఆలోచనపరులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా వేల, లక్షలమంది సూక్ష్మ, చిన్న పరిశ్రమ స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాల వెంట



పడకుండా సొంత చిన్న పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు. అనేకులు సఫలం కూడా అవుతున్నారు. పేదవర్గాలకు చెందిన యువ విద్యావేత్తలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో కూడిన లేదా వడ్డీ లేని రుణాల రూపంలో ఆర్థికసహాయం కూడా అందించడం జరుగుతోంది. డిజిటల్ ప్రపంచ ఆలోచనలను పసిగట్టి వైవిధ్యమైన వస్తువులను తయారు చేయడం, భారీ పరి శ్రమలకు ముడిసరుకు లేదా మధ్యంతర వస్తువులను అం దించడం, వస్తు పంపిణీ వ్యవస్థలో కీలకపాత్ర వహించడం లాంటి ప్రధాన బాధ్యతలను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ లు సమర్థవంతంగా మోస్తున్నాయి. అధికశాతం దేశ యువత ఎంఎస్ఎంఈ రంగాల్లో ఉద్యోగ ఉపాధులు పొందుతున్నారని గమనించాలి. భారత దేశవ్యాప్తంగా 6.3 కోట్లకుపైగా ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు భారీ అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన విడి భాగాలను సరఫరా చేయడం జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో అధిక భాగం ఈ రంగంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ఔళి, తోలు, ఔషధాలు, ఆటోమోటివ్స్, ఆభరణాలు, రత్నాలు లాంటి అనేక ఉత్పత్తులు 45శాతం వరకు ఎంఎస్ఎంఈల ద్వారానే జరుగుతున్నాయి. ఎంఎస్ఎంఈల కృషితో 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ వ్యవస్థగా అవతరించనున్నది. 2020 నుంచి 'ఆత్మనిర్భర్ భారత్' ప్యాకేజీ కింద ఎంఎస్ఎంఈలకు భారీ ఎత్తున ఊతం ఇవ్వడం కొనసాగుతున్నది. చిన్న పరిశ్రమల ద్వారా ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను సంరక్షించడం లాంటి పలు ప్రయోజనాలు కలిగి ఉన్న ఎంఎస్ఎంఈలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని గమనించాలి. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి ఎగ్జిబిషన్స్, ట్రేడ్ ఫెయిర్స్, సెమినార్లు, వర్క్‌షాపులు, అవార్డులు, గుర్తింపులు, విధానపరమైన మద్దతు ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ఆర్థిక సహాయం, డిజిటల్ టెక్నాలజీని అందుబాటులోకి తేవడం లాంటివని కాలానుగుణంగా జరగాలి. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న ఎంఎస్ఎంఈలను అక్కున చేర్చుకొని, అవసరమైన మద్దతు ఇస్తూ నిబద్ధతతో కూడిన చేయూతను అందించాలి. ●

# ప్రజాపాలనలో మహిళకు భద్రత కల్పించలేమా?

మేకిరి దామోదర్

మన దేశాన్ని 'భారతమాత'గా సమాజంలో మహిళను తల్లిగా, ఇల్లాలిగా, చెల్లిగా, కన్నబిడ్డగా సమున్నతంగా, సముచితంగా మర్యాదపూర్వకంగా గౌరవించాల్సిన నాగరిక సమాజం మనది. కానీ నేడు మనిషి విచక్షణ కోల్పోయి మహిళలపై ఇంటా, బయట కనీస భద్రత లేని తీరుతో హింస, హత్యాచారాలు, హత్యలు, అఘాయిత్యాలు, నానాటికి పెరిగిపోతున్నాయి. మానవ మృగాలు అనేక విధాలుగా ఆకృత్యాలకు పాల్పడుతూ, అనాగరికతకు ముఖచిత్రంగా మారుతోంది. ప్రజాస్వామ్యదేశంలో చట్టబద్ధ పాలనలో ఆడపిల్లలు, మహిళలపై అమానుష ఆకృత్యాలకు బరితెగిస్తూ, తెగబడుతున్న కీచకులకు సకాలంలో కఠినశిక్షలు విధించలేనప్పుడు, లింగ వివక్షను సమూలంగా సమాజం నుండి నిర్మూలించనప్పుడు చట్టబద్ధపాలన ఎలా అవుతుంది? కోల్‌కత్తాలోని ఆర్జీకర్ వైద్యకళాశాల ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై ఘోరాతి ఘోరంగా, అమానుషంగా హత్యాచార ఘటనకు పాల్పడిన రాబంధులకు శిక్షపడుతుందా? చట్టాలు చట్టుబండలై, నేరస్తులకు చుట్టాలవుతున్నాయని యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనవుతుంది. గత 12యేళ్ల క్రితం దేశ రాజధానిలో కదులుతున్న బస్సులో 'నిర్భయ'పై జరిగిన అత్యాచారం దేశవ్యాప్తంగా గగ్గోలు రేపింది. స్త్రీలకు సరైన రక్షణ కల్పించలేని వ్యవస్థఅసమర్థతను చీత్కరిస్తూ ఆనాడు యువత పెద్దఎత్తున ఉద్యమించింది. ఇకపై అటువంటి ఘోరకృత్యాలు దేశంలో చోటుచేసుకోకుండా చూస్తామంటూ మాటలెన్నో చెప్పిన నాటిపాలకులు హడావుడి చట్టాలకు పదును పెట్టారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన కీచకులకు కఠినశిక్షలు పడేలా చట్టాలను రూపొందించారు. అయినా ఆతర్వాత కూడా హైదరాబాద్‌లో 'దిశ' ఉదంతం చూశాం. ఇలా మహిళలపై అకృత్యాలు నిత్యం దేశంలో జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు ఎన్ని వచ్చినా 'శిక్ష పడుతుందనే భయం లేకనే' ఇంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. ఆనాటితో పోలిస్తే పరిస్థితులు ఇంకా అధ్వాన్నంగా తయారయ్యాయి. అధికారిక గణాంకాల ప్రకారమే 2012లో దేశవ్యాప్తంగా స్త్రీలపై దాదాపు పాతికవేల అత్యాచారాలు చోటుచేసుకున్నాయి. 2022లో అవి 31,516కు పెరిగినాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, ఒడిశాలో మృగాళ్లు స్వేచ్ఛా విహారం చేస్తున్నట్లు సర్కారీ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్త్రీలపై లైంగిక దాడులు ఎక్కువగానే జరుగుతున్నాయి. గృహహింస, అపహరణ, హత్యాచారం, బాలికలు, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల వంటివి యేడాది యేడాదికి అధికమవుతున్నాయి. ఇది మహిళలకు ప్రాణసంకటంగా, ప్రగతికి ఆటంకంగా మారుతుంది. ఇదిలా



ఉంటే బాలికలు, మహిళలపై నమోదవుతున్న అనేకానేక ఘోర ఘటనలు అసలువెలుగులోకి రావడంలేదు. ఫిర్యాదు చేసేందుకు బాధితులు వెనుకాడడమే అందుకు ప్రధాన కారణం. వారు ధైర్యంగా ఫిర్యాదు ఇచ్చిన సందర్భాల్లోనూ కేవలం 1.6శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతుండటం వాస్తవపరిస్థితికి అద్దంపడుతుంది. ఇలాంటి అలసత్వం మూలంగా దేశంలో మహిళలు, బాలికలపై హింస అంతకంతకూ పెరిగిపోతోంది. కేంద్ర గణాంకాలు కార్యక్రమాలు అమలు మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన 'భారత్‌లో మహిళలు- పురుషుల పరిస్థితి- 2023' నివేదిక ప్రకారం మహిళలపై జరిగిన దారుణాలపై విచారణకు వచ్చిన ఉదంతాల్లో కేవలం రెండు శాతంలోపు కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నాయి. ఇలా అనేకరకాలుగా స్త్రీలపై హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు, బలవంతపు వివాహాలు, సైబర్ వేధింపులు, అక్రమ రవాణా, దాష్టీకాలు జరుగుతున్నాయి. ఈ హింసాత్మక పరిస్థితులు వారి ఎదుగుదలకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయని నివేదిక వివరించింది. దాన్ని అంతం చేయడం ద్వారానే అతివల సాధికారతకు అడ్డంకులు తొలుగుతాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో బాధితుల్లో అత్యధికులు 18 నుంచి 30 యేళ్లలోపు మహిళలే అధికంగా ఉండడం, బాధితుల్లో పనిచేసే వారిలోనే ఎక్కువ మందిపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇంటా, బయట పనిచేసే చోటుకు వెళ్తున్నప్పుడు అఘాయిత్యాలకు బలవుతున్నారు. రాత్రిపూట పని వేళల్లో పనిచేసే ప్రదేశాలలోఅత్యాచారాలు జరుగుతున్నాయి. హత్యాచార నిరోధానికి ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఘటనలు జరగడం మాత్రం ఆగడం లేదు. ఘటనల్లో చాలావరకు ఎక్కువగా వెలుగుచూడడంలేదు. తమపై జరిగిన హింసాత్మక ఘటనలు బయటపెట్టడం తమకు కళంకంగా, అవమానంగా మారుతుందనే భయాందోళన, అపోహలతో చాలా మంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. భారతదేశం ప్రగతి పథంలో ఆర్థిక శక్తిగా దూసుకుపోతుందని గొప్పలుచెప్పుకున్నా పాలకులారా ఆర్థిక కార్యకలాపాల్లో అన్ని రంగాల్లో, విభాగాల్లో మహిళా భాగస్వామ్యం పెరగాలి. అది సాధ్యపడాలంటే పని ప్రదేశాల్లో కనీస రక్షణ చర్యలుచేపట్టాలి. కానీ అన్నిచోట్ల విపరీతమవుతున్న లైంగిక వేధింపులు మహిళా అభ్యున్నతికి ఆటంకంగా నిలుస్తున్నాయి. సమాజాన్ని వెనక్కి నడిపించే ఇటువంటి వాటిని అరికట్టాలంటే పని ప్రదేశాల్లో ఇంటా, బయట లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పక్కాగాఅమలు చేయాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో కేసులను సత్వరం విచారణ జరిపి దోషులకు కఠినమైన శిక్షలు విధించాలి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దేశానికి తలవంపు తెస్తున్న ఈ హత్యాచార విష సంస్కృతిని రూపుమాపినప్పుడే ఈ దేశం బాగుంటుంది. మహిళలు ఆగ్రహిస్తే ఈ సృష్టికి, మానవజాతికి పుట్టగతులుండవు. పాలకా, పొలిటికల్ మైలేజ్ వీడుమా? ఓ ఆధునిక సమాజమా? విద్యాబుద్ధలతో చైతన్యవంతులైన కూడా అనాగరికంగా విచక్షణ కోల్పోయి మహిళలపై నీచాతి నీచమైన అమానుష, ప్రవర్తన వీడండి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో పాలకులు, పాలితులు తమ తమ బాధ్యతలను తు.చ తప్పక పాటిస్తే మనం ఆశించిన సమున్నత విలువైన సమాజం ఏర్పడుతుంది. ●

# సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలను ముంచేస్తున్న వర్షాలు

## విశ్వామిత్రి నది పొంగడంతో వీధుల్లోకి వచ్చిన మొసళ్లు



**అహ్మదాబాద్, ఆగస్టు 29:** గుజరాత్‌లో ఉప్పొంగిన వరదలకు గాను ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోయారు. గడచిన మూడు రోజులుగా గుజరాత్‌లో సౌరాష్ట్ర, కచ్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోకూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరద పీడిత ప్రాంతాలనుంచి మూడురోజుల్లోను 18 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. ట్రాక్టర్‌ట్రాలీ ఒకటి కొట్టుకుపోయిన సంఘటనలో ఏడుగురి మృతదేహాలు ఇప్పటికీ లభించలేదు. వడోదరలో కూడా భారీఎత్తున వర్షాలుకురిసి లోతట్టుప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. విశ్వామిత్రి నది గట్లు తెగిపోవడంతో నివాసిత ప్రాంతాలు, రోడ్లను ముంచెత్తింది. దీనితో వాహనాలు కూడా కొన్ని కొట్టుకునిపోయాయి. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, సైన్యం రంగంలోకి దిగి సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఒక్క వడోదర నుంచే ఐదువేల మందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో దేవ్‌భూమి ద్వారక, జామ్‌నగర్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాలు 50 మిల్లీమీటర్లనుంచి 200 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణశాఖ ప్రకటించింది. భనవాద్ తాలూకాలో అత్యధిక వర్షపాతం అంటే 185 మిల్లీమీటర్లు కురిసిందని తేలింది. 120కిపైగా ఉన్న రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటిమట్టంతో నడుస్తున్నాయి. 24 నదులు ప్రమాదకరస్థాయినిమించి ప్రవహిస్తున్నాయి. ట్రాఫిక్, రైలు సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది. గురువారంకూడా సౌరాష్ట్రప్రాంతంలో వర్షాలు కురిసాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా హెచ్చరికలుచేసింది. ప్రస్తుతం గుజరాత్‌కు 105శాతం సగటు వార్షికవర్షపాతం నమోదయింది. మరింతగా వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే భారీ వర్షాలకు విశ్వామిత్రి నది పొంగిప్రవహిస్తుండటంతో నదిలో ఉన్న మొసళ్లు అన్నీ బయటకు వచ్చేసాయి. వడోదరలో పెద్దసంఖ్యలో మొసళ్లు రోడ్లపైకి రావడంతో స్థానికులు, ఆప్రాంత వాసులు భీతిల్లిపోయారు. స్థానికులు ఒక 15 అడుగులమొసలిని పట్టుకుని అటవీశాఖకు అప్పగిస్తే ఆమొసలిని తిరిగి నదిలో వదిలివేసారు. అకోటా స్టేడియం ప్రాంతంలో ఈ భారీ మొసలి రోడ్డుపైకి వచ్చింది. ఇదే ప్రాంతంలో ఒక మొసలి వీధి శునకాన్ని తన పళ్లబిగువున పట్టుకుని నీటిలో కదులుతుండటం కనిపించింది. విశ్వామిత్రి నది పొంగి ప్రవహించడమే ఇందుకు కారణమని చెపుతున్నారు.



## త్వరలో భారత్ మొత్తం డోజోయాత్ర! -రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ త్వరలోనే భారత్‌జోడో యాత్ర తరహాలో భారత్ డోజోయాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్ ఖాతాలో ఈ అంశాన్ని తెలియజేసారు. మార్షల్ ఆర్ట్స్‌కు స్కూలుగా ఈ డోజో యాత్ర పనిచేస్తుందని అన్నారు. గతంలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూడా జియు-జిట్సు అభ్యాసాలను చేసారు. జర్మనీ వ్యాయామ క్రీడను తన జోడోయాత్రలో తానుచేయడంతోపాటు ఔత్సాహికులతో కూడా చేయించారు. రెండునెలలపాటునిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మణిపూర్‌నుంచి ముంబయి వరకూ సాగింది. భారత్ జోడో యాత్ర నిర్వహించిన ఏడాది తర్వాత భారత్‌జోడో న్యాయ్‌యాత్ర నిర్వహించారు. జోడో యాత్రను 2022 సెప్టెంబరునుంచి 2023 జనవరి వరకూ నిర్వహించారు. సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో విడుదలచేసిన ఎనిమిది నిమిషాల వీడియోలో చిన్నారులకు వివిధ మెళుకువలను నేర్పుతూ కనిపించారు. ఐయికిడోలో తనకు బ్లాక్ బెల్ట్‌రాగా జియు-జిట్సు క్రీడలో ఆయనకు బ్లూబెల్ట్ లభించినట్లు తేలింది. మెడిటేషన్‌కు అత్యంత వీలుగా ఉంటే జియు జిట్సు, ఐయికిడో కళను భావితరానికి చేరువచేసేందుకు కొన్నిమెళుకువలు వారికి అలవడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మీ అందరితో ఉన్న అనుభవాన్ని షేర్‌చేసుకోవాలనే డోజో యాత్రగురించి వివరించినట్లు రాహుల్ తెలిపారు. ఆయనవిడుదలచేసినవిడియోకు భారత్‌డోజో యాత్ర సత్వరమే వస్తోంది అన్న శీర్షికను జతచేసారు.

## పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాలు లభ్యం

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీఎస్‌ఎఫ్ సంయుక్త బృందాలు యాంటీ నక్సల్ పెట్రోలింగ్ శోధనకు బయలుదేరగా గురువారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ నిర్ధారించారు. కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో శోధించగా ముగ్గురు మహిళా నక్సలేట్ మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆయుధాలతో సహా నక్సల్స్‌కు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైనికులందరూ సురక్షితంగా ఉన్నారని, శోధన ఆపరేషన్ జరుగుతోందని, ప్రచారం పూర్తయిన తరువాత వివరణాత్మక సమాచారం విడుదల చేయబడుతుందని ఎస్పీ వెల్లడించారు.

# బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం..

## ప్రపంచ బ్యాంకు సాయానికి వినతి



**ఢాకా, ఆగస్టు 29:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో బీభత్సం సృష్టించింది. అల్లర్ల కారణంగా దేశానికి ఎంతో నష్టం జరిగింది. ప్రస్తుతం బంగ్లా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక ప్రభుత్వం.. ఆర్థిక మద్దతు కోసం ప్రపంచ బ్యాంకు సాయం కోరినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. తమకు ఆర్థిక మద్దతు అందించాలని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఎడిబిలను సాయం కోరింది. 8 బిలియన్ డాలర్లను సమకూర్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఈ దేశానికి 100 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ అప్పు ఉంది. ఈ రుణాలు చెల్లించడానికి ఐఎంఎఫ్ నుంచి 300 బిలియన్ డాలర్లు, పునరావాస కార్యక్రమాలకు మరో 300 డాలర్లు కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలోనే తాత్కాలిక ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు ఐఎంఎఫ్ బృందం వచ్చే నెల ఢాకాకు వెళ్లనున్నట్లు సమాచారం. గతేడాది షేక్ హసీనా ప్రభుత్వం రుణ కార్యక్రమం కింద ఐఎంఎఫ్ నుంచి 4.7 బిలియన్ డాలర్లకు గాను ఇప్పటివరకు 2.3 బిలియన్ డాలర్లను పొందింది. ప్రస్తుతం బంగ్లాలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆహార ఉత్పత్తుల ధరలు 14 శాతానికి పైగా పెరిగింది. 13 యేళ్లలో ఇదే అత్యధికం. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగంలో ఒత్తిడిని అధిగమించేందుకు యూనస్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌ను సాయం కోరినట్లు తెలుస్తోంది.

కాగా.. రిజర్వేషన్లకు స్వస్తిపలికి ప్రతిభ ఉన్నవారికి పట్టం కట్టాలనే డిమాండ్.. షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసింది. దీంతో ఆమె ప్రధాని పదవితోపాటు దేశాన్ని వీడారు. ఆ తర్వాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా యత్నించింది. రాజకీయ అనిశ్చితితో తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సద్దు మణిగినట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

## తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మోడీ

### తెలుగులోనే ట్వీట్ చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భాషా జ్ఞాని గిడుగురామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగుభాషా దినోత్సవం అమలవుతున్న సంగతి తెలిసిందే. గురువారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ప్రధానిమోడీ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుభాషాభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ, ముఖ్యంగా యువతకి నా ధన్యవాదాలు అంటూ మోడీ తెలుగులోనే ట్వీట్‌చేయడం విశేషం. తన సాహిత్యంతో తన సాంఘిక సంస్కరణా దృక్పథంతో ఎన్నో తరాలపై చెరగని ముద్రవేసిన గిడుగు వెంకట రామ్మూర్తికి ఈరోజు నివాళులు అర్పిస్తున్నాను అంటూ మోడీ తన ట్వీట్‌లో వెల్లడించారు. నేడు విద్యార్థులతో జరిగిన ఒక విడియోకాన్ఫరెన్స్‌లో మోడీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. టోనీ అనే తెలుగు విద్యార్థితోమాట్లాడుతూ తనకు తెలుగు బాగా వచ్చునని చమత్కరించారు. టోనీ తెలుగులో మాట్లాడిన కొన్ని మాటలు విని చూడు నాకెంత బాగా ఆర్థం అయిందో అంటూ నవ్వేసారు.

## హర్యానా మాజీ సిఎం ఆస్తులు జప్తుచేసిన ఇడి

**చండీగఢ్, ఆగస్టు 29:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ హుడాకేసు విషయంలో ఇడి కీలక చర్యలు తీసుకుంది. ఎంజీఎఫ్ డెవలెప్‌మెంట్ లిమిటెడ్‌తోసహా హుడా ఎమ్మార్ ఇతర నిందితులపై మనీ లాండరింగ్‌కేసులో రూ.834 కోట్ల విలువైన ఆస్తులను దర్యాప్తు సంస్థ అటాచ్‌చేసింది. ఈ ఆస్తులు గురుగ్రామ్ ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి. ఎమ్మార్ ఎంజీఎఫ్, హుడా, డైరెక్టర్ డిటిసిపి త్రిలోక్‌చంద్ గుప్తాతో కలిసి చౌకధరలకు భూమిని లాక్కున్నారనే ఆరోపణలున్నాయి. దీనితోప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లిందని అధికారులు చెపుతున్నారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తుచేస్తోంది. ఈ ఎఫ్ఐఆర్‌లో అప్పటి హర్యానా సిఎం భూపేంద్రసింగ్ హుడా అప్పటి డిటిసిపి డైరెక్టర్‌త్రిలోక్‌చంద్ గుప్తా ఎంఎస్ ఎమ్మార్‌ఎంజీఎఫ్ ల్యాండ్ లిమిటెడ్, 14 వలసదారుల కంపెనీలపై చర్యలుచేపట్టారు. ఎమ్మార్ ఇండియాకు చెందిన 501.13 కోట్లు, ఎంజీఎఫ్ డెవలప్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన 332.69 కోట్ల విలువైన 401.654 ఎకరాల్లో విస్తరించిన స్థిరాస్తులను ఈడీ జప్తుచేసింది. ఈ ఆస్తులు హర్యానా, ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి.

# వెస్ట్‌బ్యాంక్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

## 9 మంది పాలస్తీనియన్ల మృతి



**జెరూసలెం, ఆగస్టు 29:** ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. జెనిన్ సహా పలు నగరాల్లో సోదాలు నిర్వహించింది. డ్రోన్లు, ప్రత్యేక దళాలతో ఉగ్రవాదుల కోసం జల్లెడ పట్టింది. బుల్‌డోజర్లను రంగంలోకి దించింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో తొమ్మిది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి తర్వాత గాజాపైనే కాదు వెస్ట్‌బ్యాంక్‌లోని పలు నగరాలపై తరచుగా ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది.

తుల్కరెమ్ నగరంలోపాటు, అల్ ఫరా శరణార్థి శిబిరాన్ని కూడా ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. హమాస్, పాలస్తీనా, ఇస్లామిక్ జిహాదీ సంస్థలకు చెందిన మిలిటెంట్లు కూడా కాల్పులు జరిపారు. అల్ ఫరా శరణార్థి శిబిరానికి వెళ్లే రహదారులన్నింటిని ఇజ్రాయెల్ దిగ్బంధించింది. గత 20 ఏళ్లలో వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన అతి పెద్ద ఆపరేషన్ ఇదేనని రక్షణ రంగ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గాజాలోని ఉగ్రవాద మౌలిక వసతులను నాశనం చేస్తున్న తరహాలోనే వెస్ట్‌బ్యాంక్‌లోను దాడులు చేయాల్సిన అవసరం ఉందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాంట్జ్ పేర్కొన్నారు. గత 10 నెలలుగా ఇజ్రాయెల్ దాడుల్లో వెస్ట్‌బ్యాంక్‌లో 652 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. మరోవైపు ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని 15 దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఉద్రిక్తతలు పెరిగితే సంఘర్షణ విస్తృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి.

## బిజెపిచీఫ్ నడ్డాను కలిసిన ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రైతుల నిరసన ప్రదర్శనలపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి హైకమాండ్ మందలింపులకు గురయిన బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన నివాసంలో కలిసారు. ఈవారంలో రైతులపట్లచేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయిన తర్వాత కంగనా రెండోసారి బిజెపి అధ్యక్షుడిని కలిసారు. రైతులు వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు సుదీర్ఘకాలంగా ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. రైతు అందోళనలు బంగ్లాదేశ్ తరహా అందోళనను తలపిస్తున్నా యని, అయితే దేశంలో పటిష్టమైన నాయకత్వం ఉందని కంగనా వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల్లో చైనా, అమెరికాల కుట్ర కూడా ఉండి ఉంటుందని చేసిన వ్యాఖ్యలపై విపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి.

పార్టీపరంగా బిజెపి వెంటనే స్పందించింది. పార్టీకి సంబంధంలేదని ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలని, పార్టీకి ఆమె వైఖరికి ఎలాంటిసంబంధం లేదని వివరించింది. అంతేకాకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ హైకమాండ్ ఆమెను సున్నితంగా మందలించింది. బిజెపి ముందునుంచి సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్, సామాజిక సామరస్యం కూడా పాటిస్తుందని ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకుతావులేదని వ్యాఖ్యానించింది.

# జపాన్‌లో జనాభాకు టోక్యోనే అడ్డంకి

## పల్లెకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రభుత్వ సాయం!

**టోక్యో, ఆగస్టు 29:** జపాన్‌లో వేగంగా తగ్గిపోతున్న జనాభా సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం వినూత్న పథకాన్ని సిద్ధం చేసింది. టోక్యోలోని ఒంటరి యువతులు పల్లెటూళ్లకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. 2025 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక మహిళ టోక్యో నుంచి గ్రామీణప్రాంతాలకు వెళ్లి పెళ్లి సంబంధాలను చూసుకోవడానికి అవసరమైన ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. అదే ఆ మహిళలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలకే తమ మకాం మారిస్తే మరింత నగదును సాయం రూపంలో అందించాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో గ్రేటర్ టోక్యోకు భారీ సంఖ్యలో యువతులు విద్యా, ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాల కోసం వలస వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

వీరి సంఖ్య పురుషులతో పోలిస్తే అధికంగా ఉంది. సదరుమహిళలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లకుండా టోక్యోలోనే స్థిరపడుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి గణనీయంగా పడిపోయింది. జపాన్‌లోని మొత్తం 47 ప్రిఫెక్చర్స్‌లో టోక్యోను మినహాయిస్తే 46 చోట్ల 15,49 ఏళ్ల మధ్య మహిళల సంఖ్య 91 లక్షలు. అదే ప్రాంతాల్లో పురుషుల సంఖ్య 1.11 కోట్లుగా ఉంది. కొన్ని ప్రిఫెక్చర్స్‌లో స్త్రీ పురుషుల సంఖ్య మధ్య తేడా 2:30 శాతాన్ని మించిపోయింది. జపాన్‌లో తగ్గిపోతున్న జనాభా సంఖ్యను అడ్డు కోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరపడాలనే యువతులను ప్రోత్సహించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. ప్రస్తుతం జపాన్‌లో అతి తక్కువగా 7,27,277 జననాలు మాత్రమే నమో దయ్యాయి. ప్రస్తుత జనాభా సంఖ్య కొనసాగాలంటే ఇది 2.1గా ఉండాల్సిన అవసరం ఉంది.

## భారత్‌కు రెండో అణుజలాంతర్గామి సిద్ధం

### పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే ఐఎన్‌ఎస్ అరిఘాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ నావికాదళంలోకి మరో కొత్త నౌక వచ్చిచేరింది. అణుసంపత్తిని మెండుగా కలిగి ఉన్న ఐఎన్ఎస్ అరిఘాత్ నౌక తాజాగా పరీక్షల అనంతరం వాడుకలోనికి తెచ్చేందుకు సముద్రజలాల్లోకి వదిలారు. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్ రూపొందించిన ఈ అరిఘాత్ జలాంతర్గామి గంటకు 44 కిలోమీటర్లవేగంతో ప్రయాణిస్తుంది. అలాగే గంటకు 2228 కిలోమీటర్ల వేగంతో జలాల అంతర్భాగంలోకి వెళ్లిపోతుందని నేవీ అధికారులు ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భారతీయ వ్యూహాత్మక కమాండ్ వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రి, చీఫ్ ఆఫ్‌నేవల్ స్టాఫ్ దినేశ్ త్రిపాఠిలు ఇతర డిఆర్‌డిఒ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శత్రువులను నిర్మూలించే శక్తిగా అరిహాంత్‌ను సంస్కృతంలో భావిస్తారు. అన్నివర్గాలనుంచి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మొదటి అణుజలాంతర్గామికి అరిహాంత్ అని పేరుపెట్టారు. ఇపుడు అరిహాంత్‌కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఐఎన్ఎస్ అరిఘాత్‌ను వైజాగ్‌లోని షిప్‌బిల్డింగ్‌సెంటర్ నిర్మించింది. కొత్త అణు జలాంతర్గామి 83 మెగావాట్ల ఒత్తిడితోకూడిన జల రియాక్టర్ల సాయంతో పనిచేస్తుంది. ఎక్కువ కాలం సముద్రం అడుగున నిలిచి ఉండే సామర్థ్యంతో ఉంటుంది. దీర్ఘకాలిక రక్షణరంగ ప్రయోజనాల నిమిత్తం ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రూపొందించినట్లురక్షణ శాఖ ఒక ప్రకటనను విడుదలచేసింది.

## బెంగాల్‌లో బిజెపి అరాచకం

### ఆర్జేడి నేత తేజస్వియాదవ్

**పాట్నా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి అరాచకం సృష్టిస్తోందని బీహార్‌లో విపక్ష ఆర్జేడి నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటనపై తేజస్వి గురువారం స్పందించారు. మార్కెట్లలో దుకాణాలను కాషాయ శ్రేణులు లూటీచేస్తున్నారని ఆరోపించారు. శాంతియువత వాతావరణాన్ని భగ్నంచేయాలని బిజెపి కోరుతోందని మండిపడ్డారు. వారు ప్రజలను నిరంతరం రెచ్చగొడుతూ అలజడులకు ప్రేరేపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక లైంగిక దాడుల పరంగాచూస్తే యూపి సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా వెలుగు చూస్తున్నట్లు తెలిపారు.

బీహార్‌లోను లైంగిక దాడుల ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నా యనిఅన్నారు. వీటిపై వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారని తేజస్వియాదవ్ నిలదీసారు. బిజెపి ప్రతిచోటా భయానక వాతావరణం సృష్టించాలని కోరుకున్నా అలాచేయడంలో ఆపార్టీ ఎప్పుడూ ఫలప్రదం కాలేదని అన్నారు. కాగా కోల్‌కత్తాలోని రాధాగోవింద్‌కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలోట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి ఇచ్చిన బెంగాల్ బంద్ హింసాత్మకంగా మారింది.

# జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు..




**సిమ్లా,ఆగస్టు29:** ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమైన రాష్ట్రానికి అండగా నిలిచేందుకు సిఎం, మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల పాటు జీతభత్యాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అందులో చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు భాగం కానున్నారు. ఈ ప్రకటన చేసింది హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు. గురువారం అసెంబ్లీలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. హిమాచల్‌ప్రదేశ్ భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడటంతో అల్లకల్లోలమైంది. ఆగస్టు నెలలో కులు, మండి, శిమ్లా జిల్లాల్లో కురిసన వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లతయింది. జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్యలో 100 మంది మృతి చెందారు. బ్రిడ్జిలు, రోడ్లు, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. దాంతో రోజువారీ కార్యకపలాపాలతో పాటు పర్యాటకంపై ప్రభావం పడింది. గత ఆగస్టులో కూడా హిమాచల్‌ప్రదేశ్‌కు ఇదే పరిస్థితి ఎదురైంది. రూ.10 వేల కోట్ల ఆస్తినష్టం సంభవించిందని అప్పట్లో సిఎం వెల్లడించారు. ఈ విలయంతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్రానికి గత ఏడాది, ఈసారి కేంద్రం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. విపత్తు అనంతరం పునర్నిర్మాణంకింత రూ.9వేలు కోట్లు అవసరమవుతాయని ఈ రోజు అసెంబ్లీలో సుఖు వెల్లడించారు. కేంద్రం ఇంకా నిధులు విడుదల చేయలేదని చెప్పారు. 68 సభ్యుల అసెంబ్లీలో కాంగ్రెస్ 40, బిజెపికి 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిముందే పార్టీ కార్యకర్త ఆత్మాహుతియత్నం



**చెన్నై, ఆగస్టు 29:** తమిళనాడులోని డిఎంకె కార్యకర్త ఒకరు మదురై ఎమ్మెల్యే జి తలపతి ఇంటివద్ద సజీవదహనానికి పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. గణేశన్ అనే వ్యక్తి సుదీర్ఘకాలంపాటు పార్టీకి సేవలు అందిస్తున్నాడు. గురువారం హటాత్తుగా పార్టీ డిఎంకె ఎమ్మెల్యే ఇంటివద్దకు ఉదయం ఎనిమిది గంటల సమయంలో వచ్చి తనకుతానుగా సజీవదహనానికి ప్రయత్నించాడు. అంతేకాకఉండా తళపతికి వ్యతిరేకంగా నినాదాలు కూడాచేసాడు.

పలువురు జోక్యంచేసకునే ముందే తనకుతానుగా కాల్చుకుని చనిపోవాలని ప్రయత్నించాడు. వెంటనే ఆతడిని తిరుపరకుంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఐసియులో చేరి చికిత్స పొందుతున్నాడు. పార్టీలో తన హోదాను తగ్గించడంలో ఎమ్మెల్యే గణేశన్ పాత్ర ఎంతో ఉందని అందువల్లనే ఆత్మాహుతికి పాల్పడినట్లు చెపుతున్నారు. పోలీసులు ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వనితా క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం




ప్రభాతవార్త నరసాపురం :తెలుగు భాషాదినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం నర్సాపురం స్థానిక బాలికోన్నత పాఠశాల లో కాపు వనితా క్లబ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు పొందిన నర్సాపురం గ్రంధాలయాధికారిణి కె. జె. యస్.యల్ కుమారి మరియు బాలికోన్నత పాఠశాల పియిటి ఉపాధ్యాయిని ఇందిరావాణి లకు వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు వనితా క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు తల్లి వంటిదని చాలామంది పరభాషా వ్యామోహంలో పడి తల్లి లాంటి తెలుగు భాషను మర్చిపోతున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఉద్భోధించారు. ఈ సందర్భంగా గ్రాంధిక భాషను కాదని వ్యావహారిక భాషను వాడుకలోకి తీసుకు వచ్చిన గిడుగు రామ్మూర్తి పంతులుగారిని , హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ని స్మరించుకున్నారు. పోటీలలో



గెలుపొందిన బాల బాలికలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత , కోశాధికారి రంగినీడి భరణి, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల, సభ్యులు సుంకర రాజకుమారి, నాగమణి, గంటా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం

ఏలూరు : ప్రభాతవార్త : వచ్చే నవంబర్ నుండి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించి మెదటి దశ నిర్మాణం పూర్తి చేస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. 12,000 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గ



సమావేశంలో ఆమోదం తెలపటం పట్ల ఎంపీ హర్షం తెలిపారు. కాపర్ డామ్, డయాఫ్రమ్ వాల్ తో సహా పూర్తిస్థాయిలో గేట్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. పోలవరం నిధులు మంజూరు కావటంలో చంద్రబాబు నాయుడు కృషి చాలా ఉందన్నారు. ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, జలశక్తి మంత్రులను పలుమార్లు కలిశారన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా, తెలుగు వారు తల ఎత్తుకు తిరగాలన్నా ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసారు. గత ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రం 25 సంవత్సరాలు వెనుకబడిందన్నారు. 12,127 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయటానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు కేటాయింపు, పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి దిగుమతి సుంకం వేయబోతున్నారని, ఎన్నికల్లో చెప్పిన ప్రతి పనీ చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర రధసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు చెప్పారు.

## మంత్రి రామానాయుడును కలసిన నరసాపురం క్రొత్త డియస్పి .మురళీ కృష్ణ



ప్రభాతవార్త పాలకొల్లు : గురువారం స్థానిక రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను డియస్పి అందజేశారు. శాంతి భద్రతలుపై మంత్రి చర్చించారు. గంజాయిపై ఉక్కుపాదం మోపాలని ఎంతటి వారైనా శిక్షలు కఠినంగా అమలుచేయ్యాలని, డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు క్రొత్త డియస్పిని అభినందించారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చాట్రాయి, ఆగస్టు 29, ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన చాట్రాయి మండలం, తుమ్మ గూడెం శివారు గుడిపాడు గ్రామంలో గురువారం జరిగింది. చాట్రాయి ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గుడిపాడు గ్రామానికి చెందిన కొమ్ము స్వాతికి (28) అదే గ్రామానికి చెందిన పాపారావుతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న స్వాతిని మంగళగిరి ప్రైవేటు ఆసుపత్రి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఆయన చెప్పారు. మృతురాలు స్వాతి అన్న ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నవంబరులో పోలవరం ప్రాజెక్టు పనులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వచ్చే నవంబర్ నుండి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించి మెదటి దశ నిర్మాణం పూర్తి చేస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. 12,000 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపటం పట్ల ఎంపీ హర్షం తెలిపారు. కాపర్ డామ్, డయాఫ్రమ్ వాల్ తో సహా పూర్తిస్థాయిలో గేట్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. పోలవరం నిధులు మంజూరు కావటంలో చంద్రబాబు నాయుడు కృషి చాలా ఉందన్నారు. ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, జలశక్తి మంత్రులను పలుమార్లు కలిశారన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా, తెలుగు వారు తల ఎత్తుకు తిరగాలన్నా ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసారు. గత ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రం 25 సంవత్సరాలు వెనుకబడిందన్నారు. 12,127 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయటానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు కేటాయింపు, పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి దిగుమతి సుంకం వేయబోతున్నారని, ఎన్నికల్లో చెప్పిన ప్రతి పనీ చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర రాధసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొలువు తీరనున్న గణనాథులు

## - మట్టి ప్రతిమలకు గిరాకి
## - గ్రామాలకు తరలుతున్న వినాయక ప్రతిమలు



తణుకు రూరల్ (ప్రభాతవార్త) : జై జై గణేశా జై కొట్టు బొజ్జ గణేశా గణపతి పప్పా మోరియా అని అనేందుకు సమయం ఆసన్నమైంది. ఇంకా కేవలం తొమ్మిది రోజులున్నాయి. వినాయక చవితి పండగ సమీపిస్తుండటంతో కళాకారులు విగ్రహాల తయారీని వేగవంతం చేశారు. షెడ్లలో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలకు తయారీదారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే సిద్ధమైన విగ్రహాలు వివిధ రూపాల్లో చూపరులకు కనువిందు చేస్తున్నాయి. రెండు ఫీట్ల ఎత్తు వినాయకుడి నుంచి మొదలుకొని తొమ్మిది ఫీట్ల ఎత్తు లంబోదరుడి వరకు విగ్రహాలను తయారు చేస్తున్నారు. అలాగే ఆర్డర్ల ద్వారా విగ్రహాలను తయారు చేయించుకునే వారు కొన్ని రోజుల ముందే కొంత నగదు అడ్వాన్స్ ఇచ్చి తమకు నచ్చే ఆకృతిలో విగ్రహాలను తయారు చేయించుకున్నారు. వచ్చేనెల 6న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఇప్పటి నుంచే వినాయక ఉత్సవ కమిటీలు విగ్రహాల తయారీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు, యువత నిమగ్నమయ్యారు. విగ్రహాల తయారీ ప్రాంగణాల నుంచి గణనాథులను మండపాలకు తరలిస్తున్నారు. డీసీఎంలు, లారీలు, ట్రాలీల్లో గణనాథులను గ్రామాలు, పట్టణాల్లోని వీధులకు తరలిస్తున్నారు.

**యువకులను ఆకట్టుకునే నేతల ప్రణాళిక**

ఆంధ్రప్రదేశ్లో కూటమి విజయం సాధించి అధికారాన్ని చేపట్టడంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలతో పాటు గోదావరి జిల్లాలో అత్యధిక అభిమానులు కలిగిన కథానాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం కూడా అదే వారంలో ఉండడంతో ఈ సారి భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి రెట్టింపు స్థాయిలో ఉత్సాహం చూపిస్తున్నారు.

**మట్టి విగ్రహాలకు పెరుగుతున్న ఆదరణ:**

ఇప్పటివరకూ వినాయకులను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల ముప్పు ఏంటనేది ప్రజల్లో అవగాహన వచ్చిందని అనుకోవచ్చు. ఇదీ నీటిలో కరగదు. మట్టిలో కలవదు. నిప్పునకూ దహనం కాదు. దీని ముడిపదార్థం జిప్సం. పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువుల్లో, ఇతర నీటి వనరుల్లో వేస్తాం. ఆ నీటిని మనుషులు, ఇతర జీవరాసులు వాడితో హాని కలిగించే ఆస్కారం ఉంది. విగ్రమాల తయారీలో వాడే హానికారక రసాయనాలతో డయేరియా, చర్మ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. చర్మం రంగు మారడం, స్కిన్ క్యాన్సర్కు ఆస్కారం ఉంది. ఆర్సానిక్స్ వల్ల తల వెంట్రుకలు ఊడతాయి. సీసం ప్రభావంతో కడుపు నొప్పి వస్తుంది. శరీర పటుత్వం తగ్గుతుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసిన నీటిని వినియోగిస్తే వివిధ రకాల వ్యాధులొస్తాయి. దీంతో పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ.. రసాయనాలు, పీఓపీల దుష్ప్రభావాలపై పెరుగుతున్న అవగాహనతో యేటేటా మట్టివిగ్రహాలకు ఆదరణ పెరుగుతోంది. పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ఇళ్లలో పూజించుకునే మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇస్తుంటారు. గోదావరి జిల్లాల్లో రావులపాలెం, అత్తిలి, పెనుమంట్ర దువ్వ విగ్రహాలకు డిమాండ్ ఉంది. రావులపాలెం విగ్రహాలను తయారు చేసే కూరు వెంకటేశ్వర్లు విగ్రహాల తయారీలో 12 మంది కూలీలకు ఉపాధి



కల్పిస్తున్నారు. వినాయక చవితికి నాలుగు నెలల ముందు నుంచి విగ్రహాల తయారీని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సారి గణేష్ విగ్రహాలకు డిమాండ్ బాగానే ఉందనీ వారివద్ద ఇప్పటికే 60 విగ్రహాలు బుక్ అయ్యాయి. ఇప్పటి వరకు 110 విగ్రహాల వరకు తయారు చేసి అమ్మకానికి సిద్ధం చేశాం. ఒక్కో విగ్రహం ధర 10వేల నుంచి 50వేల వరకు ఉన్నాయి. ముడి సరుకుల ధరలు పెరిగిన కారణంగా గతేడాది కంటే ఈ సారి విగ్రహాల రేట్లు 10శాతం వరకు పెంచాల్సి వచ్చింది. ప్రస్తుతం మా వద్ద అన్ని రకాల విగ్రహాలు అందుబాటులో ఉన్నాయనీ చెప్పారు. విగ్రహాల ఏర్పాటుకు వినియోగించే రంగులు, ఇతర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. దీంతో మాకు గిట్టుబాటు కావడం లేదు. దీంతో తమకు నష్టం వస్తోందని విగ్రహాల తయారీదారులు విచారిస్తున్నారు. 2 అడుగుల ఎత్తు విగ్రహం నుంచి 9 అడుగుల విగ్రహాల వరకు అమ్ముతున్నారు. వీటి ధర రెండు వేలు మొదలుకొని 30వేల వరకు విలువ చేస్తాయని అన్నారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని చవితి సంబరాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వం అధికారులు ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయాధికారులకు రెండు రోజులపాటు శిక్షణ



ఏలూరు, ఆగష్టు, 29 : ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారులకు రెండురోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా చెప్పారు. స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం మొదటిరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడుతూ వాతావరణం,, భూమి, గాలి, నీరు వంటివి ప్రకృతి వ్యవసాయానికి ఏ విధంగా అనుసంధానింపబడినవో వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో నిర్వహించుచున్న వివిధ రకాల మోడల్స్ పై శిక్షణ అందించి, వివిధ పంటల విధానం, పంటల వైవిధ్యతపై అవగాహన కలిగించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను శిక్షణా కార్యక్రమంలో చూపిన విధంగా క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం తాతారావు, ఏడి లలిత సుధా, శైలజ, అడిషనల్ డీపీఎం వల్లి ,జిల్లాలోని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన వరి పొలాన్ని, అమ్మపాలెం గ్రామంలో కొబ్బరిలో 5 లేయర్ ల మోడల్ ను వ్యవసాయ అధికారులకు చూపడం జరిగింది.

## ప్రతిభ ఇంగ్లీష్ మీడియంలో తెలుగు భాషా దినోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వాడుక భాషోద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి పంతులు గారి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగిన తెలుగు భాషాదినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీ సరోజా రెడ్డి అన్నారు. ఆమె తన ఉపన్యాసంలో గిడుగు రామ్మూర్తి పంతులు సవరల పై అవిరళ కృషి జరిపారని, వాడుక భాషాఉద్యమ ప్రస్థానానికి నాంది పలికారని అన్నారు. తెలుగు భాష నానాటికి కనుమరుగైపోతుందని, తెలుగు తనమే మసక బారిందని ఆవేదన చెందారు. ఎన్ని భాషలు నేర్చుకున్నప్పటికీ అమ్మ భాషను అలక్ష్యం చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవరాయల వేషధారణలో విహాన్ కనువిందు చేశాడు. అష్టదిగ్గజ కవులతో భువన విజయాన్ని ప్రదర్శించారు. పలువురు విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడే విధంగా అలంకరించుకుని తెలుగు భాషకు సంబంధించిన నృత్యాలను చేశారు. పాటలు పాడారు. విద్యార్థులు తమ తమ ఉపన్యాసాలలో తెలుగు యొక్క గొప్పతనాన్ని వివరించారు. కావ్య శ్రీ లీల తెలుగుతల్లి వేషధారణలో అలరించింది. చిన్ని చిన్ని విద్యార్థులు తమ పలకల మీద తెలుగు అక్షరాలని ప్రదర్శించారు. ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు విభాగానికి చెందిన వెంకట్రావు, పూర్ణిమ, అనిత, దీపిక మరియు స్కూల్ యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



భీమవరం ఆగష్టు 29 ప్రభతవార్త :జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ గత 34 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ను రీజనల్ జాయింట్ డైరెక్టర్ మరియు పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారిణి జి. నాగమణి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక చేసే వివిధ కార్యక్రమాలను కొనియాడారు. చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు మాట్లాడుతూ ఈ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన మరియు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందిస్తుందని అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25న, మండల స్థాయి అక్టోబర్ ఒకటో తేదీన, జిల్లాస్థాయి అక్టోబర్ 27వ తేదీన మరియు రాష్ట్రస్థాయి నవంబర్ 9 మరియు 10 తేదీలలో నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ గారు, జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతపల్లి ప్రసాదరావు జె రామ లక్ష్మణరావు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, జెవివి జిల్లా కార్యదర్శులు వై అజయ్ కుమార్, టి వెంకటేశ్వరరావు, ఏ జాన్సన్,పి. ఫణి రాజేష్, ఎస్. ప్రేమ రాజు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీమన్నారాయణ, ఎం.డి.ఎం కోఆర్డినేటర్ జి. చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం


ప్రభాతవార్త నరసాపురం : బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో అధికారులు తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. వాయుగుండం కారణంగా సముద్ర తీర ప్రాంతాల్లో మూడు రోజులు పాటు వర్షాలు భారీగా పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయుగుండం ఏర్పడడంతో నరసాపురం పరిసర ప్రాంతాల్లో గురువారం వాతావరణం పూర్తిగా మారింది. ఈదురు గాలులు సన్నటి జల్లు మొదలయ్యాయి. తుఫాన్ ఏ తీరానికి చేరుస్తుందోనని తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## శ్రీవారి నిత్య కళ్యాణం రుసుము పెంపు



ద్వారకా:తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న దేవాలయం నందు నిత్యము జరుగు నిత్యార్జిత కళ్యాణం సేవా టికెట్ రేటు ప్రస్తుతం అమలలో ఉన్న రూ1500 నుండి రూ2000 రూపాయలు వరకు పెంపుదల చేయనున్నట్లు వేంద్ర త్రినాధరావు ప్రకటనలో తెలిపారు.సదరు పెంచిన టికెట్ రేటును ది 1:9:2024 తేదీ నుండి అమలులోకి రానున్నది భక్తులు గమనించగలరు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



కామవరపుకోట ప్రభాతవార్త: తేనె లాంటి తెలుగుదనాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేసి తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని చాటిచెప్పిన తెలుగు భాషా పండితులు తెలుగుతనాన్ని ప్రపంచ దేశాలలో విస్తరింపజేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సభ కామవరపుకోట శాఖా గ్రంధాలయంగా ఘనంగా జరిగింది. ఈ జయంతి సభకు సామాజిక హక్కుల వేదిక కార్యదర్శి షేక్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు ఏపీ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా కన్వీనర్ టీవీఎస్ రాజు గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలు వివరించారు. అలాగే తెలుగు సాహిత్యాన్ని తెలుగు ప్రాధాన్యతను తెలుగు ప్రజలకే కాకుండా ప్రపంచ ప్రజలకు తెలుగు యొక్క తీయదనాన్ని తెలియజేసిన రామ్మూర్తి పంతులు గ్రంధాల వ్యవస్థాపకులుగా గ్రంధాలయం నిర్మించి వేలాది మంది యువకులు సామాజిక చైతన్యతల కావటం కోసం తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా యువతరం విజయవంతం కావాలని రామ్మూర్తి పంతులుగారు అన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం భీమరాజు గ్రంథా పాఠకులు నల్లమోతుల శ్రీనివాసరావు, వంగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రామ్మూర్తి పంతులు కి ఘన నివాళులర్పించారు. అలాగే ముందుగా షేక్ ఇబ్రహీం రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఈ నెల 31 వ తేదీనే వచ్చేనెల పింఛను అందుకోండి
### - ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

ప్రభాతవార్త నరసాపురం: వచ్చే నెల ఇవ్వనున్న పింఛను సొమ్మును ఈ నెల 31 వ తేదీన అందించడం జరుగుతుందని, లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ గురువారం తెలిపారు. సెప్టెంబర్ 1 వ తేదీ ఆదివారం ఉద్యోగులకు సెలవు దినం కావడంతో లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒక్కరోజు ముందుగానే పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు శనివారం ఇంటి వద్దనే ఉండి పింఛన్లను అందుకోవాలని అన్నారు. శనివారం పింఛన్లను తీసుకోలేని వారికి సోమవారం అందించడం జరుగుతుందని నాయకర్ తెలిపారు.

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, ముగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# తెలుగు భాషకు గొడుగు వంటివారు గిడుగు

## - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు రూరల్ (ప్రభాతవార్త) :మాతృభాష తెలుగుకు గిడుగు వెంకట రామమూర్తి గొడుగు వంటివారనీ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యుల కార్యాలయంలో ఆరిమిల్లి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక శాసనసభలో స్పీకర్ శాసనసభ్యుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరిగేలా పలు సంస్కరణలు చేపట్టారని అనంతరం తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు కూడా తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అంతరించిపోతున్న మాతృభాషను రక్షించడానికి కట్టుబడి ఉందన్నారు. సింగపూర్లో తెలుగును వెలిగించిన ఘనత ఆరిమిల్లి రాధాకృష్ణదే – సినీకవి రసరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రసరాజు మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రాధాన్యత ఇచ్చే అతికొద్ది మంది నేతల్లో తనూ ఒకరని ఆరిమిల్లిని ప్రశంసించారు. సింగపూర్ వంటి విదేశాల్లో తెలుగు సంఘాలను స్థాపించి భాషను అభివృద్ధి చేసిన ఘనత తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణదేనన్నారు. అనంతరం ప్రముఖ కవులు బద్రీనాథ్, సుశర్మలు ప్రసంగించారు. అనంతరం కవులను ఎమ్మెల్యే ఆరిమిల్లి దుశ్శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు భాషాభిమానులు హాజరయ్యారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాలు



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గురువారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగాయని పాఠశాల హెచ్ఎం బి. రాజేశ్వరి తెలియజేశారు. పరభాష ప్రతి ఒక్కరూ ఆదరణ చూపుతున్నారు తప్ప మాతృ భాషను మరుస్తున్నారని ఆడకూడదని తెలుగు భాషలోని తీయదనాన్ని అందరూ ఆస్వాదించాలని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. తెలుగు పండితులు చలపతి, రవి శ్రీనివాస్, లావణ్య దేవిలు తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతని, ఘనతను మాధుర్యాన్ని తెలియజేశారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష యొక్క పుట్టుక, అభివృద్ధి,చరిత్ర పలు విషయాలను ప్రస్తావించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచ,న వక్తృత్వం ఉక్తలేఖనం, పద్య పఠనం నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పెన్షన్ల పై కీలక నిర్ణయం ఎంపీడీవో



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూప్రతి నెల ఒకటవ తారీఖున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఈనెల 31న శనివారం పంపిణీ చేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబరు ఒకటవ తారీఖున ఇవ్వవలసిన పెన్షన్ను ఆదివారం సెలవు రావడంతో ఈనెల 31 నే పెన్షన్ దారులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆగస్టు 31న తీసుకొని పెన్షన్ దారులకు సెప్టెంబర్ 2.వ తారీఖున అందజేస్తారని తెలియజేశారు

## బహుమతులు 40లక్షలు దేశవ్యాప్త ఆన్లైన్ క్విజ్ పోటీలో గెలుపొందండి.




భీమవరం ఆగస్టు 29 ప్రభతవార్త :రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆన్ లైన్ లో క్విజ్ పోటీలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.గురువారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరము నందు నిర్వహించిన బ్యాంకర్స్ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్ లైన్ లో క్విజ్ పోటీల గోడ ప్రతిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆన్ లైన్ లో క్విజ్ పోటీలను కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా మన జిల్లాలో కూడా డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒక కళాశాల నుండి ఎంతమంది విద్యార్థులైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఏ కళాశాల నుండైనా విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ముందుగా కళాశాల పేరు %ట్ట్ఞాం:// ఖఖఖ.తీఎఱ90నబఱఓ.ఱఅ%/ నందు రిజిస్టర్ కాబడినది, లేనిది చూసుకోవాలని, లేని యెడల రిజిస్టర్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఒక టీమ్ గా ఏర్పడి క్విజ్ పోటీలలో రిజిస్టర్ చేసుకోవాలని, టీమ్ నందు కనీసం ఇద్దరు విద్యార్థులు ఉండేలా చూసుకోవాలన్నారు. స్టేట్ రౌండ్ మొదటి బహుమతి 2లక్షలు, సెకండ్ 1.50లక్షలు, మూడవ బహుమతి 1లక్ష. కాగా జోనల్ రౌండ్ మొదటి బహుమతి 5లక్షలు 2వ బహుమతి 4లక్షలు, మూడవ బహుమతి 3లక్షలు.నేషనల్ లేవిల్ ల్లో మొదటి బహుమతి 10లక్షలు, రెండవ బహుమతి 8లక్షలు, 3వ బహుమతి 6లక్షలుగావుంది.ఈసందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ లను సెప్టెంబర్ 17వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుమును చెల్లించిన అవసరం లేదని పూర్తి ఉచితమని, ఈ అవకాశాన్ని డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.గోడ ప్రతి ఆవిష్కరణలో ఆర్బిఐ ఏజీఎం ఆర్.కె.హనుమ కుమారి, రీజనల్ హెడ్ యుబిఐ పి.సంగీత కుమారి, ఇండియన్ బ్యాంక్ రాజమహేంద్రవరం జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# మాతృభాషాభిమానం కలిగి ఉండాలి.

అత్తిలి – ఆగష్టు 29 ( ప్రభాత వార్త ): ప్రతి ఒక్కరు మాతృభాషాభిమానం కలిగి ఉండాలని బల్లిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల సుబ్రహ్మణ్యం అన్నారు. పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. అత్తిలి బాలుర పాఠశాల ఉపాధ్యాయిని ఎస్. లక్ష్మి సూర్యకాంతం తెలుగు భాష గొప్పతనాన్ని పాటల ద్వారా వివరించారు. ఉపాధ్యాయులు పి. రాంబాబు , ఆత్మలింగం, శ్రీనివాసరావు , పురుషోత్తం, సుజాత , డిఎంజీ ప్రసాద్ ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి




పోడూరు,( పెనుగొండ )ఆగస్టు–29, ప్రభాతవార్త: పెనుగొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం సర్పంచ్ నక్కా శ్యామల సోని శాస్త్రి అధ్యక్షతన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మహిళలు అన్ని రంగములలో ముందు ఉండాలని అన్నారు. మహిళల భద్రత, వారి సంక్షేమ అభివృద్ధి అంగన్వాడి టీచర్ల, మహిళా సంరక్షణ కార్యదర్శిలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ టి. రత్నాకర రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిఆర్ కళాశాల లో డాక్టర్ రంగరాజుకు సత్కారం



ఉండి. ఆగస్టు29. ప్రభాతవార్త : మృతభాష జాబితాలో తెలుగు భాష చేరువు ఔతున్నట్టు ఐక్యరాజ్య సమితి ప్రకటించిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నట్టు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని భీమవరం కేజిఆర్ కళాశాల లో గురువారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.సభకు కళాశాల డైరెక్టర్ పొఫసర్ తోట రామమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రంగరాజు మాట్లాడుతూ యువత విస్మరిస్తే తెలుగు భాష మనుగడ కష్టమ న్నారు వ్యవహారిక భాష పితామహుడు గిడిగు వెంకట రామూర్తి పంతులను అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు . ఇటీవల డాక్టరేట్ సాధించిన రంగారాజును సత్కరించారు. సభలో డాక్టర్ కె. నాగేశ్వరరావు, డాక్టర్. గంగాధర్, సంపత్ కుమార్, నాచు శ్రీవల్లి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అతిధులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరులు, విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత తెలుగు తల్లి కి పూలమాల వేశారు.

## భాష్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలు



పెనుమంట్ర, ఆగస్టు–29, ప్రభాతవార్త: పెనుగొండ భాష్యం పాఠశాలలో గురువారం అమ్మ భాషకు అగ్రతాంబూలం అంటూ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులంతా తెలుగు వ్యవహారిక భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు వేంకట రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు అంజలి ఘటించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు మాట్లాడుతూ"దేశభాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన, చెయ్యెత్తి జై–కొట్టు తెలుగోడా గతం ఎంతో ఘన కీర్తి కలవోడా అని వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కబొడుచుకుంటాయన్నారు. మాతృభాష అమ్మ వంటిదని అమ్మ లేనిదే మనం లేము అని, ఎదలో నున్న బాధను మమతను పదుగురని ముంగిట వినిపించుటకు అనువైనది మన తెలుగు భాష అని, తెలుగు భాషతో బంధం, అమ్మతో అనుబంధం మన జీవితానికి ఎంతో అవసరం అని అన్నారు. దేశభాషలు ఎన్ని నేర్చిన అమ్మ భాష ఔన్నత్యాన్ని పట్టుని మరువరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు తెలుగు తల్లి, తెలంగాణ తల్లి, భరతమాత, గిడుగు రామమూర్తి, గురజాడ, కందుకూరి, నన్నయ్య, ఎర్రన్న, తిక్కన, నాయుడు బావ, ఎంకి, ఆతుకూరి మొల్ల, రుద్రమదేవి, శ్రీకృష్ణదేవరాయలు, రాజరాజ నరేంద్రుడు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి తెలుగు వెలుగుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆడి పాడి అచ్చమైన తెలుగుదనాన్ని భాష్యం పాఠశాల ఆవరణలో చూపరుల నేత్రాలకు, వీనులకు విందు కలిగించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అందరికీ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమృతం లాంటి అమ్మ భాషను కాపాడుకోవాలి



ఉండి. ఆగస్టు 29. ప్రభాత వార్త . అమృతం లాంటి అమ్మ భాష మాధుర్యాన్ని, కనుమరుగు అవుతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉన్నదని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని వై. రామలక్ష్మి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం గురువారం నిర్వహించారు. లయన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజులు మాట్లాడుతూ" గ్రాంధికంగా ఉన్న తెలుగు భాషను వాడుక భాషకు గా తేవడానికి ఉద్యమం నిర్వహించి, సాధించిన గిడుగు రామమూర్తి చిరస్మరణీయులు" అని తెలిపారు . పరిపాలనాధికారి ఆర్. నరసరాజు మాట్లాడుతూ "భారతదేశంలో హిందీ, బెంగాలీ భాషల తర్వాత అత్యధికంగా మాట్లాడుకునే భాష, అత్యంత శక్తివంతమైన భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోనూ తెలుగు మాట్లాడే వారు ఎక్కువని" తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఈలి సుదర్శన్, కురెళ్ళ శ్రీనివాస్, ఆర్.సుజ్ఞాన కుమారి లను లయన్స్ క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ ఏ. అరుణ కుమారి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పెన్మెత్స రంగ ప్రసాదరాజు, బి. వి .ఆర్. కె .సుబ్బరాజు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నమ్మాల్వార్, మధుసూదన రావు, పద్మావతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## కఠారి కుటుంబానికి నిత్యవసరాలు పంపిణీ



పోడూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త: ఆచంట మండలం కందరవల్లిలో అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన కఠారి ఏడుకొండలు కుటుంబానికి ఆచంట మండల మానవతా సేవాసంస్థ నిత్యావసరాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు, సంస్థ గౌరవ డైరెక్టర్ కొల్లేపర వెంకన్న బాబు, ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కో–ఛైర్మన్ వేంద్ర శ్రీనివాస్, కన్వీనర్ ఉద్దగిరి కామేశ్వరరావు, కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ మానేపల్లి వెంకటేశ్వరరావు, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండా బత్తుల ఆనంద్ కుమార్, సర్పంచ్ బోడపాటి బుల్లయ్య, మానవత విలేజ్ కన్వీనర్ ముత్యాల వీర వెంకట పద్మారావు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుమంట్ర, ఆగస్టు–29, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల పరిధిలో మార్టేరు, కొయ్యేటి పాడు, సత్యవరం, ఆలమూరు మరియు పెనుమంట్ర, పెనుమంట్ర గరువు గ్రామములకు నేడు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ట్రాన్స్కో నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్ కుమార్ గురువారం తెలిపారు కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

## మంచిలి రైల్వే గేట్ వద్ద రోడ్డు గుంతలను పూడ్పించిన యువనాయకుడు నాగు



అత్తిలి – ఆగష్టు 29 ( ప్రభాత వార్త ): అత్తిలి నుండి మారుటేరు వెళ్లే రహదారిలో మంచిలి రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద రోడ్డు కు పడిన పెద్ద గుంతలను మంచిలి భగవాన్ పూతరేకులు చెందిన శిరగాని నాగు సొంతఖర్చులతో పూడ్పించారు. రైల్వే గేట్ అవతల రోడ్ భారీ గోతుల కారణం గా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పగలే రోడ్డు దాటటానికి నానా కష్టాలు పడే ప్రయాణికులు రాత్రుళ్ళు రోడ్డు దాటటం కత్తిమీద సాములా మారింది. రెండురోజుల క్రితం ఒక ఆటో కు అక్కడ ప్రమాదం జరగటం తో ఒక బాలిక తలకు తీవ్రగాయాలు అయ్యాయి. దింతో గ్రామస్తులు గుంతలు పూడ్చేలా చూడాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగు ను కోరటం తో వెంటనే స్పందించి ఆయన సొంత ఖర్చులతో 6 యూనిట్ల లారీ నల్ల కంకర, 3 యూనిట్ల లారీ చిన్న చిప్స్ కంకర , చట్రు జేసిబి వాటర్ తో ఆ భారీ గుంతలను పూడ్పించి అనేక మంది వాహన దారులకు ఇబ్బంది లేకుండా చేశారు. నాగేశ్వరరావు చొరవపట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో శిరగని భగవాన్ శిరగాని నాగేశ్వరరావు (నాగు,)గ్రామ ఉప సర్పంచ్ ఎరుబండి అయ్యప్ప ,కలిగితి దయానందమూర్తి, దువాపు ధనరాజు ,ఉండు శివయ్య ,పెద్దిరెడ్డి గంగాధరరావు, బోడా నరసింహమూర్తి,పెండెం రాంబాబు, దొంగ విష్ణు,మల్లిపూడి ఆవాల రాజు ,మూలగపాటి వీరాజు ,జక్కం శెట్టి సురేష్ బిజెపి నాయకులు సీరపు ఈశ్వరరావు,పాల్గొన్నారు ఈ సమస్యను తణుకు నియోజకవర్గ శాసనసభ్య ఆరిమిల్లి రాధాకృష్ణ దృష్టికి కూడా తీసుకు వెళుతున్న ట్లు గ్రామస్తులు తెలిపారు.

# ముందురోజే పెన్షన్లు పంపిణీ



పెనుమంట్ర, ఆగస్టు–29, ప్రభాతవార్త: సెప్టెంబర్ నెల పెన్షన్ పంపిణీ ఒక రోజు ముందుగానే ఈ నెల 31వ తేదీనే శనివారం ఉదయం 6.00 గం నుండి ఎన్.టి.ఆర్ పింఛన్లు పెనుమంట్ర మండలంలో అన్ని గ్రామాల్లో ప్రారంభం అవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పద్మజ గురువారం తెలిపారు. శనివారం అందుబాటులో లేనివారికి తిరిగి సెప్టెంబరు–02వ తేదీ సోమవారం పంపిణీ చేస్తామని తెలిపారు. అన్ని రకాల పెన్షన్ల లబ్ధిదారులు అందరూ మీ మీ గ్రామాల్లో అందుబాటులో ఉండవలసిందిగా ఎంపీడీవో కోరారు. ఏదైనా పని మీద ఇతర గ్రామాలకు వెళ్లినవారు ఎవరైనా ఉంటే వారు కూడా ఆగస్ట్–31తేదీ శనివారం మీ మీ గ్రామాలలో అందుబాటులో ఉండాలని కోరారు.

## చట్టాలపై వివిధ శాఖలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం.





ఉండి. ఆగస్టు29. ప్రభాతవార్త. : చట్టాలపై అవగాహన కల్పించేందుకు పంచాయతీరాజ్ పోలీస్ అంగనవాడి రెవెన్యూ శాఖల సిబ్బందికి ఒక రోజు శిక్షణ తరగతులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్. రవీంద్ర అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యాయ నిపుణులు విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధక చట్టం విధి విధానాలు జీవోలను ఆమె సిబ్బందికి వివరించారు. ఐసిడిఎస్ సిడిపిఓ వాణి విజయరత్నం మాట్లాడుతూ చట్టాలపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు విధిగా నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు లైంగిక వేదింపులు హింస అత్యాచారాలు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే వాటికి అవగాహన కల్పించాలన్నారు. లింగ వివక్షను రూపుమాపాలన్నారు. ప్రభుత్వాలు సైతం చట్టాలను ప్రగడబందిగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రోజు రోజుకి మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలలో చైతన్యం కలిగించాలన్నారు. స్త్రీలను గౌరవిస్తేనే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె. నాగార్జున, ఎంపీడీవో రవీంద్ర, మండల విద్యాశాఖ అధికారి జ్యోతి, వినాయకరావు, అంగనవాడి సూపర్వైజర్స్ పి. మేరీ, కె. వెంకట నాగలక్ష్మి, వి. నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు పూజారులు, పాస్టర్స్, జి ఎం ఎస్ కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## త్రిబుల్ఐటీలో విద్యార్థులను దోచుకుంటున్న వ్యాపారస్తులు పొగాకు మాదక ద్రవ్యాలు ఉత్పత్తులు కూడా విక్రయాలు

# లంచాలతో మూసుకుపోయిన అధికారుల కళ్ళు





నూజివీడు, ఆగస్టు29 ప్రభాతవార్త: నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల సొమ్మును వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. బుధవారం రాత్రి 9 గంటల నుంచి ఒంటిగంట వరకు గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఎంతో కాలంగా ఎన్నో సమస్యలతో బాధపడుతున్నట్లు మంత్రి దృష్టికి వచ్చింది. మంత్రి విద్యార్థులతో మాట్లాడుతూ మీ సమస్యలన్నిటిని పరిష్కారం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ త్రిబుల్ ఐటీ అంటే నూజివీడు క్యాంపస్ కు చాలా మంచి పేరు ఉందని, అందరం కలిసి పేరు ప్రతిష్టలను దెబ్బతీయకుండా సమస్యలను పరిష్కారం చేసుకుందామని విద్యార్థులతో అన్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది విద్యార్థులు ఆయనతో మాట్లాడుతూ క్యాంపస్ లో ఎంఆర్ పి ధర కంటే అధికంగా నోటు పుస్తకాలు, ఇతర ఫ్యాన్సీ దుకాణ నిర్వాహకులు వసూలు చేస్తున్నట్లుగా మంత్రి దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. తల్లిదండ్రులు మమ్మల్ని చూడడానికి వచ్చినప్పుడు వెళుతూ చేతి ఖర్చుల క్రింద ఇస్తున్న డబ్బులను అధిక ధరల పేరుతో దోపిడీ చేసేస్తున్నారనీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం మంత్రి ఎదుట చేశారు. ఉదయం బ్రష్, పేస్ట్ దగ్గర నుండి రాత్రి మాస్కిటో కాయిల్ వరకు వాళ్ళు చెప్పిన రేటుకే కొనుగోలు చేసి వాడుకోవాలి. 10రూ. టూత్ బ్రష్ ట్రిపుల్ ఐటీలో 20రూ, కొబ్బరి నూనె డబ్బాపై 60రూ.ధర ఉంటే 90వరకు వసూలు చేస్తున్నారని, అదేంటనీ అడిగితే బోలెడంత అద్దెలు కడుతున్నామనీ వ్యాపారులు చెబుతున్నారని విద్యార్థులు మంత్రితో చెప్పి వాపోయారు.గ్రామీణ పేద విద్యార్థులకు ఉన్నత చదువు అంటూ ప్రభుత్వాలు చెప్పి విద్యార్థులను నిలువు దోపిడీ చేసే కేంద్రంగా నూజివీడు ట్రిపుల్ ఐటీ మారిపోయిందనీ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బయటకు వెళ్ళే అవకాశం లేకపోవడంతో దుకాణదారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా చెలామణి అవుతుందని వారు వాపోయారు.బాలుర వసతి గృహం వద్ద వున్న స్నాక్స్ స్టోర్స్ లో సిగరెట్ ప్యాకెట్ లను వెనుక గేటు మార్గం నుండి లోనికి తీసుకువచ్చి విక్రయాలు చేస్తున్న వ్యవహారం అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం వెనుక నిర్లక్ష్యధోరణికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు.ప్రతిష్టాత్మక విద్యాలయం ప్రతిష్టతకు భంగం వాటిల్లకుండా చూడవలసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

## వ్యవసాయ డిప్లమో కోర్సులకు నోటిఫికేషన్ విడుదల



పెనుమంట్ర, ఆగస్టు–29, ప్రభాతవార్త: ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సులకు 2024–25 విద్యా సంవత్సరానికి స్పెషల్ కేటగిరి, చివరి మాన్యువల్ మరియు స్పాట్ కౌన్సెలింగ్ కొరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లుగా మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ.డి.ఆర్. డా. టి. శ్రీనివాస్ గురువారం తెలిపారు. నోటిఫికేషన్ లో తెలిపినట్లుగా స్పెషల్ కేటగిరి కోటా కొరకు అర్హులైన అభ్యర్థులు ఆగష్టు–30వ తేదీ ఉదయం 10.00 నుండి 12.00 గంటల లోపు, అలాగే ఆన్లైన్ లో ఇదివరకే నమోదు చేసుకున్న అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు మాన్యువల్ కౌన్సెలింగ్ కొరకు అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.30 ని. లోపు లాం లోని విశ్వవిద్యాలయ ఆవరణలో గల ఎ.పి.జి.సి. సెమినార్ వద్ద జరిగే కౌన్సెలింగ్ కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇప్పటి వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోని అర్హులైన ఆసక్తి కల అభ్యర్థుల కొరకు సెప్టెంబర్–05వ తేదిన ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం గం. 5.30 ని. వరకు లాం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గల కృష్ణా ఆడిటోరియం లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించ బడుతుందని తెలిపారు. ఏ కారణం చేతనైనా రిజిస్ట్రేషన్ చేసుకోని అర్హులైన ఆసక్తి కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ను వీక్షించ వలసిందిగా కోరారు. స్థానికులు ఏవైనా సందేహాలుంటే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు లేదా వ్యవసాయ పాలిటెక్నిక్, మారుటేరు లో సంప్రదించాలని తెలిపారు. కార్యాలయ పని వేళలలో వ్యవసాయ పాలిటెక్నిక్ సిబ్బందిని 08814–297297 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పోడూరు, ఆగస్టు–29, ప్రభాతవార్త:విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి పోడూరు మండలంలో 33/11 కేవి కొమ్ము చిక్కాల సబ్–స్టేషన్ నందు మెయింటెన్స్ పనులు కారణం చేత కొమ్ము చిక్కాల సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామాలైన కొమ్ము చిక్కాల, వాలమర్రు, పి. పోలవరం , కాపవరం, జిన్నూరు పాలెం గ్రామాలకు నేడు ఉదయం 7 గంటల నుండి12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని,ప్రజలు సహకరించాలని ఎలక్ట్రికల్ ఈఈ బళ్ళ సురేష్ కుమార్ తెలిపారు.

# డిసెంబర్ 6న 'పుష్ప-2'

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప-2' ది రూల్‌కు కౌంట్‌డౌన్‌స్టార్ అయ్యింది. మరో 100 రోజుల్లో అంటే డిసెంబర్ 6న పుష్ప-2 రూల్ బాక్సీఫీస్‌పై దండయాత్ర ప్రారంభం కానుంది. ఇక రికార్డులు లెక్కపెట్టుకోవడమే..'పుష్ప దిరైజ్'లో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2' లో అద్వితీయమైన నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం.. అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం



నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యామైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 దిరూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతరం పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్‌పరంగా కాకుండా టెక్నీకల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. మీరు ఎంత ఎక్స్‌పెక్ట్‌చేసినా అంతకు మించి పుష్ప-2 వుండబోతుందని హింట్ ఇస్తున్నారు మేకర్స్.. ఇక డిసెంబరు 6న అందరూ డబుల్ మార్క్ చేసుకొని రెడీ వుండడి!

# నాగార్జునకు 'కుబేర' టీమ్ జన్మదిన శుభాకాంక్షలు

**సూపర్ స్టార్ ధనుష్,** కింగ్ నాగార్జున, నేషనల్-అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్ రోల్స్‌తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.



నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నాగార్జున న్యూలుక్‌లో, స్టైలిష్‌గా ఎదురుగా ఉన్నవారికి ఆప్యాయంగా పలకరిస్తూ కనిపించారు. అతని చిరునవ్వు అప్పియరెన్స్‌కి ఎలిగెన్స్‌ని యాడ్ చేసింది. హై బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీలింగ్వువల్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ 'కూలీ' నుంచి సైమన్‌గా కింగ్ నాగార్జున రజనీకాంత్ 'జైలర్ బ్లాక్ బస్టర్ తర్వాత ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ కూలీ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రంలో కింగ్ నాగార్జున ప్రత్యేక పాత్ర పోషించినట్లు అనౌన్స్ చేశారు. నాగార్జునన్ సైమన్‌గా పరిచయం చేశారు.

# 'లగ్గం' టీజర్ లాంచ్!

**సుభిషి** ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేష్ చెప్పాల కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే విందు, చిందు, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. రెండు రాష్ట్రాల వాళ్లు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు హీరో ఆది సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ..."లగ్గం" టీజర్ చాలా బాగుంది, విజువల్స్ అదిరిపోయాయి. డైరెక్టర్ రమేష్ చెప్పాలగారు మంచి టేస్ట్‌తో ఈ సినిమాను తీశారనిపిస్తుంది. నిర్మాత వేణుగారికి, చిత్ర యూనిట్ సభ్యులందరికి బెస్ట్ విషస్. ఈ సినిమాలో నటించిన రాజేంద్రప్రసాద్‌గారితో, రోహిణిగారితో, కృష్ణుడుగారితో నాకు మంచి ట్రావెల్ ఉంది. నాకు బాగా దగ్గరివారందరు ఈ సినిమాలో ఉండడం సంతోషంగా ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. డైరెక్లర్ రమేష్ చెప్పాల మాట్లాడుతూ...లగ్గం



సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణమైన అందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నిర్మాత వేణు గోపాల్ రెడ్డిగారు ఈ సినిమా కథను నమ్మి ఈ సినిమాను నిర్మించారు. కథ, కథనం ఈ సినిమాకు బలం. కుటుంబం మొత్తం కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుంది. టీజర్‌కు వస్తోన్న రెస్పాన్స్ చాలా బాగుంది" అన్నారు.

నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..."మంచి సినిమా చెయ్యాలనే ఆలోచనలో ఉన్నప్పుడు డైరెక్టర్ రమేష్ చెప్పాలగారు తీసిన భీమదేవరపల్లి సినిమా చూసాను. చాలా బాగా నచ్చి వెంటనే రమేష్‌గారితో సినిమా చేయాలని అనుకున్నాను, ఈ క్రమంలో రమేష్‌గారు లగ్గం కథ చెప్పడం జరిగింది. కథ నచ్చి వెంటనే సినిమా స్టార్ట్ చేశా, మంచి స్టోరీ, స్క్రీన్‌ప్లే, ఫీల్ గుడ్ సాంగ్స్ లగ్గం సినిమాలో ఉన్నాయి. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను" అన్నారు.నటి రోహిణి మాట్లాడుతూ... "రాజేంద్రప్రసాద్ గారితో కలిసి నటించడం ఒక ఛాలెంజింగ్‌గా అనిపించింది. లగ్గం సినిమా కోసం డైరెక్టర్ రమేష్ చెప్పాల రాసిన డైలాగ్స్ అద్భుతంగా ఉంటాయి. చాలా సున్నితమైన సంభాషణలు ప్రేక్షకులని ఆలోచింపజేస్తాయి. ఈ సినిమాకు అన్ని చక్కగా కుదిరాయి. సంగీతం, సాహిత్యం, హృదయాన్ని కదిలించే సన్నివేశాలు ఈ సినిమాలో చాలా ఉన్నాయని" అన్నారు.




# 'జిగేల్' ఫస్ట్‌లుక్ విడుదల

త్రిగుణ, మేఘా చౌదరి, మల్లి యేటూరి, డా.వై.జగన్‌మోహన్, యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్

త్రిగుణ, మేఘాచౌదరి లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ జిగేల్, మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా. వై. జగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు. త్రిగుణ కీ సెట్‌ని పట్టుకొని ఇంటెన్స్‌గా చూస్తున్న ఫస్ట్‌లుక్ చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయాజీ షిండే, పోసాని, రఘు బాబు, పృథ్వీ ప్రముఖ పాత్రలలో నటిస్తున్నారు. ప్రముఖ



టెక్నిషియన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్ కాగా ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు.

ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్‌లో సినిమాని విడుదల చేయబో తున్నట్లు నిర్మాతలు తెలిపారు.

# 'వీక్షణం' నుంచి లిరికల్ సాంగ్ విడుదల

యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతోన్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి ఎన్నెన్నో...' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేయసి ప్రేమలో మునిగిన ప్రేమికుడి మనసు ఎలా ఉంటుందనే విషయాన్ని చెప్పేలా ఈ సాంగ్ ఉంది. సమర్థ్ గొల్లపూడి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను రెహ్మాన్ రాయగా... ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా సాంగ్ కలర్‌ఫుల్‌గా ఉంది. ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్ కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియజేశారు.



# ప్రతి ఒక్కరికీ 'దీక్ష' సినిమా కనెక్ట్ అవుతుంది

### -దర్శక నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్



ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్‌కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు. దర్శక నిర్మాత ఆర్‌కేగౌడ్. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ –మా 'దీక్ష' సినిమా షూటింగ్ పూర్తయింది. గ్రాఫిక్ వర్క్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 'దీక్ష' ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికీ కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్‌లో కూడా ఏదో ఒకటి సాధించాలంటే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. భీముడి గెటప్‌లో ఆయన చెప్పిన నాన్ స్టాప్ డైలాగ్ హైలైట్ అవుతుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మంచి మ్యూజిక్, పాటలతో మా మూవీ ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్ అశోక్‌కుమార్ వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయకు థాంక్స్ చెబుతున్నా. 'దీక్ష' సినిమా రిలజీ డేట్ అనౌన్స్ చేసిన తర్వాత మహిళా కబడ్డీ సినిమాను లాంఛ్ చేస్తాం. త్వరలో జరగనున్న తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నా అన్నారు.

హీరో కిరణ్‌మాట్లాడుతూ, 'దీక్ష' మూవీలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్ అన్నకు థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమానే కాదు. ఆయన నెక్ట్, మూవీ మహిళా కబడ్డీలోనూ నాకు నటించే అవకాశం ఇచ్చారు. ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఆర్కేగౌడ్ అన్న రూపొందించారు. 'దీక్ష' చిత్రంతో హీరోగా నాకు మంచి పేరొస్తుందని ఆశిస్తున్నాను. నాతోపాటు మా టీమ్ అందరికీ ఈ సినిమా గుర్తింపు తీసుకొస్తుందని అన్నారు.నటి అనూష మాట్లాడుతూ, 'దీక్ష' సినిమాలో హీరో, హీరోయిన్ కాంబినేషన్‌లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి మంచి క్యారెక్టర్‌లో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్‌కి థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాతో నాకు నటిగా గుర్తింపు దక్కుతుందని ఆశిస్తున్నా. త్వరలో రిలీజ్ అవతున్న 'దీక్ష' సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.నటి తులసి మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరో కిరణ్, హీరోయిన్ అలేఖ్యరెడ్డితో పాటు మరో లీడ్ రోల్‌లో నేను నటించాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కేగౌడ్‌కి థ్యాంక్స్. నటిగా నాకు గుర్తింపు తెచ్చే చిత్రమవుతుంది. 'దీక్ష' సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.నటి ఆక్సా ఖాన్ మాట్లాడుతూ, 'దీక్ష' సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్‌కి థాంక్స్. ఈ చిత్రంతో 18 భాషల్లో వస్తున్న మహిళా కబడ్డీ మూవీలో ఆర్కే గౌడ్ ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

# '35' చిన్న కథ కాదు' నుంచి సాంగ్ రిలీజ్



నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేశ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్ టైనర్ .'35- చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ నీలి మేఘములలో సాంగ్ రిలీజ్ చేశారు. లీడ్ ఫెయిర్ జర్నీని బ్యూటిఫుల్ ప్రజెంట్ చేసిన ఈ పాటని వివేక్ సాగర్ లవ్లీగా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వున్నాయి. సింగర్ పృథ్వీ హరీష్ సోల్ ఫుల్‌గా పాడిన ఈ పాట చాలా ప్లజెంట్‌గా వుంది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్‌బొమ్మి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసి ప్రసన్న ఎడిటర్.'35' చిన్న కథ కాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# 'కుంభ' చిత్రం ప్రారంభం

ప్రముఖ దర్శకుడు వి సముద్ర స్వీయ నిర్మాణంలో దర్శకత్వం వహిస్తున్న మూవీ 'కుంభ' వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదారాబాద్ ఫిలింనగర్, దైవ సన్నిధానంలో ఘనంగా జరిగింది. హీరో విజయ్ రామ్‌పై ముహుర్తపు షాట్‌కు డీఎస్ రావు క్లాప్ కొట్టగా, సముద్ర సతీమణి విజయలక్ష్మి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి చంద్రమహేష్, దేవి ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా ఈ చిత్ర దర్శక నిర్మాత వి సముద్ర మాట్లాడుతూ.. 'బలమైన కథలను నమ్ముకుని కొత్తవాళ్లతో 5 సినిమాలు చేస్తున్నాను. అందులో 'కుంభ' చిత్రం ఒకటి. నా సినిమాలకు పనిచేసిన టీమ్‌తోనే 'కుంభ' ప్రాజెక్టు చేస్తున్నాను. ఆరు భారతీయ భాషల్లో ఈ పాన్ ఇండియా సినిమా చేస్తున్నాను. 'కుంభ' సినిమాతో పాటు 'వరదరాజు గోవింద', 'రామ జన్మభూమి, 'ఇండియా సీఈఓ', 'ప్రొడక్షన్ నెం.5' వంటి సినిమాలు కూడా ఆరు భారతీయ భాషల్లో పాన్ ఇండియా సినిమాలుగా చేయబోతున్నాను. వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ ప్రాజెక్టులను ప్రకటించిడం ఆనందంగా వుంది. మా కొత్త సినిమాలకుప మీ ఆశీర్వాదాలు ఉండాలి. అని అన్నారు.మ్యూజికల్ డైరెక్టర్ వరంగల్ శ్రీను మాట్లాడుతూ.. వి సముద్ర చేసిన అన్ని హిట్ టైటిల్సే. ఆయన ప్రతి సినిమా.. ప్రతి ఉరిలో చెప్పుకుంటారు. ఆయన సినిమాలోని పాటలు సందర్భోచితంగా ఉంటాయి. సముద్ర సినిమాకు పని చేయడం నా అదృష్టం జీవితమంతా ఈ అవకాశాన్ని గుర్తు చేసుకుంటాను. అని అన్నారు. ప్రముఖ దర్శకులు సముద్ర తనకు అవకాశం ఇవ్వడం గర్వంగా ఉందని హీరో విజయ్‌రామ్ అన్నారు. అధ్యాత్మిక వేత్త రాజు చిత్రయూనిట్ దేవదేవతల ఆశీర్వచనాలు అందజేశారు. 'సముద్ర గొప్పడైరెక్టర్. ఆయన సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమా కూడా సూపర్ హిట్ కొడుతుంది అని కన్నా దేవరాజ్ భరోసా వ్యక్తం చేశారు. మా పిల్లల సినిమా స్క్రిప్ట్ పూజ శ్రావణమాసం సందర్భంగా జరుపుకోవడం జరిగింది. పాన్ ఇండియా సినిమా తెరకెక్కు తున్న మా పిల్లల సినిమా అందరూ ఆశీర్వదించాలని కోరు కుంటున్నానని సముద్ర తెలిపారు. హీరో విజయ రామ్ మాట్లాడుతూ గతంలో థియేటర్ ఆర్ట్‌లో అనుభవం ఉన్న నాకు ఈ సినిమాలో కథనాయకుడిగా అవకాశం ఇచ్చిన డైనమిక్ డైరెక్టర్ సముద్రకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అంతే కాకుండా ప్రేక్షక దేవుళ్లు నన్ను ఇంటిలో మనిషిలా ఆశీర్వదించాలని కోరుకుంటు న్నాను అన్నారు.



# అల్పాహారం తినండి !



**సమయం లేదు, ఆకలి అనిపించలేదు, ఒక్కపూట తినకపోతే కెలోరీలు తగ్గుతాయి.. అల్పాహారం మానేయ డానికి ఎన్నెన్ని కారణాలు చెబుతాం! కానీ శరీరాన్ని కష్టపెడుతున్నామని తెలుసా? పైగా కోరి మరీ బరువు పెంచు ఉన్నట్లే !**

రాత్రంతా నిద్రలో విశ్రాంతి తీసుకున్నాం అనుకుంటాం కానీ.. శరీరం మాత్రం తనని తాను రిపేర్ చేసుకుంటూ ఉంటుంది. అందుకే అదీ, మెదడు తిరిగి చురుగ్గా మారాలంటే ఉదయాన్నే సరైన పోషకాహారం అందించడం తప్పనిసరి. ఉదయాన్నే బద్ధకం వదులుతుంది. చురుగ్గా పనిచేయొచ్చని టీ, కాఫీలను ఆశ్రయిస్తుంటాం కదా? ఈసారి నుంచి వేడినీటిలో నిమ్మరసాన్నో, తేనెనో కలిపి తాగండి. కావాలంటే అల్పాహారమో పండో తిన్నాక టీ, కాఫీల జోలికి వెళ్లండి. పనుల మధ్యలో తినే వీలు లేదనిపిస్తే పండ్లు, నట్స్, గుడ్డు వంటివి తిన్నా మంచిదే! ఒక పూట తినకపోతే బరువు తగ్గుతామని చాలామంది భావిస్తారట. అది బ్రేక్‌ఫాస్ట్‌కి వర్తించదు. పైగా మనసు చిరుతిళ్లు చక్కెరలు ఎక్కువగా ఉండే జంక్‌ఫుడ్‌పైకి మళ్లు తుంది. అంతేకాదు, మనసు నిండక మామూలు దానికంటే ఎక్కువగా తినేస్తామట. అదికాస్తా బరువు పెరగడానికి కారణం అవుతుంది. త్వరగా అయిపోతుందని బ్రెడ్, జామ్, స్వీట్‌నర్స్ ఎక్కువగా ఉండే ఓట్స్, సెరెల్స్ తిన్నా హానే! త్వరగా తినేయొచ్చు అని తీసుకునే హెల్దీ, బ్రేక్‌ఫాస్ట్ బార్‌లూ అంత మంచివి కావట. వాటిల్లోనూ అధికమోతాదులో చక్కెరలు ఉంటాయి. కాబట్టి వాటికీ దూరంగా ఉండాలి. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ అన్నీ ఉన్నదాన్నే ఉదయం తీసుకోవాలి. సంప్రదాయ ఇడ్లీ, దోశ వంటివి తినండి. అయితే వాటికి కారుగూరలు చేర్చుకోండి, ఒక పండు, నట్స్, బ్రౌన్‌బ్రెడ్, గుడ్డు, కృత్రిమ చక్కెరలు లేని ఓట్స్, మిల్లెట్స్ వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. అంటే తినకపోయినా, ఏదో ఒకటిలే అని కడుపులో వేసుకున్నా మనకి మనం చేటు చేసుకున్నట్టే, కాబట్టి, ఆరోగ్యాన్ని పెంచుకునేలా తినండి. రోజంతా ఉత్సాహంగా ఉండండి. సమయం సరిపోవట్లేదు అనిపిస్తే ముందురోజే కాస్త పండ్లు కూరగాయలు వగైరా సిద్ధం చేసుకుంటే సరి ఏమంటారు?

# సమాజంలో అసమానతల్ని తొలగిస్తూ..

**రాజకీయాలంటేనే ప్రజలతో మమేకమవడం. క్షేత్ర స్థాయిలోకివెళ్లినప్పుడే ప్రజలు కష్టాలు, అవసరాలు తెలుస్తాయి. ఓ దేశాధినేతగా అప్పుడే వాటికి పరిష్కారం చూపగలం.. థాయ్‌ల్యాండ్ కొత్త ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా అనుసరించే సిద్ధాంతమిదే! 37 ఏళ్లకే ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన ఆమె.. ఆ దేశ చరిత్రలోనే అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించింది. రెండేళ్ల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె.. గతేడాది థాయ్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిండు గర్భంతోనే ఎన్నికల ప్రచారకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు ప్రధానిగా దేశంలో సానుకూల మార్పులు తీసుకురావడమే తన లక్ష్యమంటోన్న ఈ బ్యూటిఫుల్ పిఎం గురించి తెలుసుకుందాం..**

**ఎన్నిమిదేళ్లకే డిసైడయ్యా!....** షినవత్రా బ్యాంకాక్‌లో పుట్టిపెరిగింది. పొలిటికల్ సైన్స్ సోషియాలజీ, ఆంత్రోపాలజీ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె. ఇంగ్లండ్‌లోని 'సర్రే యూనివర్సిటీ' ఉంచి ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ డిగ్రీ చదివింది. ఆమెది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి తక్సిన్ షినవత్రా 2007లో 'ఫ్యూ థాయ్ పార్టీ'ని స్థాపించారు. అప్పుడు షినవత్రా వయసు ఎనిమిదేళ్లు. రాజకీయా ల్లోకి అడుగుపెట్టిన తన తండ్రిని చూసి ప్రేరణ పొందిందామె. నా ఎనిమిదేళ్ల వయసులో మా నాన్న రాజకీయాల్లోకొచ్చారు. ఆయన్ని చూశాక నేనూ ఇదే రంగంలోకి రావాలనుకున్నా. అలా ఆ క్షణం నుంచే నాకు రాజకీయాలతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. అంటూ ఓ సందర్భంలో పంచుకుంది షనవత్రా. తక్సిన్ 2001-2006 వరకు థాయ్‌ల్యాండ్ ప్రధానిగా పనిచేశారు. అంతేకాదు.. షనవత్రా మేనత్త యింగ్లక్ షినవత్రా కూడా రాజకీయ నాయకురాలే! 2011-2014 వరకు ప్రధానిగా కొనసాగిన ఆమె. ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇలా బలమైనకుటుంబ రాజకీయ నేపథ్యమే షినవత్రాను పిన్న వయసులోనే పాలిటిక్స్‌లో చేరేలా ప్రోత్సహించింది.

**నిండు గర్భంతోనే....** చదువు పూర్తైనప్పట్నుంచి థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తోన్న షినవత్రా.. ఎన్నికల సమయంలో తన తండ్రి పార్టీకి పూర్తి మద్దతు తెలిపేది. తన తండ్రి తరఫున ప్రచార కార్యక్రమాలూ నిర్వహించిందామె. అంతేకాదు. గతేడాది సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు షినవత్రా నిండు గర్భిణి. అయినా.. ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. ఇక ఎన్నికలకు రెండు వారాల సమయం ఉండగానే కొడుక్కి జన్మనిచ్చిన ఆమె. చంటి బిడ్డను ఇంట్లో వదిలి జాలింతగానే ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంది. అలా అప్పుడు ఆమె పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. 2022లో 'ఫ్యూ థాయ్ పార్టీ' అధ్యక్షురాలిగా నియమితురాలైన షినవత్రా. తాజాగా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 37 ఏళ్లున్న ఆమె. ఆ దేశ అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇటీవలే ఆ దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర దించుతూ అక్కడి పార్లమెంట్‌లోని దిగువ సభ షినవత్రాకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ప్రముఖ వ్యాపారవేత్త అయిన పిటాకా సుక్సావత్‌ను వివాహమాడిన సినవత్రా ప్రస్తుతం ఇద్దరు పిల్లల తల్లి.



**17 ఏళ్లకే పార్ట్‌టైమ్ జాబ్..** రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ మంత్రిగా పనిచేయకుండా నేరుగా ప్రధాని పదవికి ఎంపికవడమనేది అరుదు. తాజాగా ప్రధాని



పగ్గాలందుకొని అలాంటి అరుదైన ఘనతే సాధించారు. షినవత్రా. రెండేళ్ల తన రాజకీయ ప్రయాణంలో ఆమె ఎప్పుడూ ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయలేదు. అయినా నేరుగా ప్రధాని పదవిని అధిరోహించారంటే ప్రజల్లో ఆమెకున్న మద్దతు, ఆమె చూపిన సేవా గుణమే కారణమని చెప్పవచ్చు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె. దేశంలో ఉన్న అవినీతిని అతమొందించాలని, ఆర్థిక అవకాశాల్ని మెరుగుపరచాలని, సమాజంలోని అసమానతల్ని తొలగించాలని కంకణం కట్టుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లోనూ ఇవే అంశాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారామె. అంతేకా.. క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే ప్రజల కష్టాలు, సమస్యలు, అవసరాలు తెలుస్తాయని చెప్పే షినవత్రా. తన 17 ఏళ్ల వయసులో ఓ ఫుడ్ రెస్టరెంట్లో పార్ట్-టైమ్ ఉద్యోగం కూడా చేశారు. దీనికి తోడు అక్కడి నిరుద్యోగ యువత పడే కష్టాల గురించి పదే పదే ఆమె తండ్రి కథలుగా చెప్పేవారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యనూ అంతమొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా రామె. ఇలా ఇవన్నీ ఆమెను నేడు ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాయి.

# డైనింగ్ టేబుల్‌పై అందంగా..



వంటంతా ఎంతో శ్రద్ధగా, రుచికరంగా వండుకుంటాం. మరి ఆ వంటకాలన్నింటినీ చూడచక్కగా సర్దుకుంటేనే కదా మనసుకీ తృప్తి. అందుకే ఇప్పుడు డైనింగ్ టేబుల్ కోసమే ప్రత్యేకించి రకరకాల వస్తువులు మార్కెట్లోకి వచ్చేశాయి. వాటిలోకొన్నే ఈ టేబుల్‌వేర్ స్పూన్ హోల్డర్లూ, స్టాండింగ్ గరిటెలూ, రైస్ కుకర్లు.. వంటివి. సాధారణంగా మనం వండడానికి ఉపయోగించిన కుకర్లను అట్టే టేబుల్ మీద ఉంచలేం. మళ్లీ వండిన ఆహార పదార్థాలను వేరే గిన్నెల్లోకి తీసుకున్న పెట్టుకోవడం అదనపు పని. అలాకాకుండా ఈ కుకర్లయితే నేరుగా టేబుల్‌మీద పెట్టేసుకోవచ్చు. అలానే వడ్డించుకున్న గరిటెలనూ పెట్టుకునేందు వీలుగా స్పూన్ హోలనదర్లూ, స్టాండింగ్ గరిటెలూ అందుబాటులో ఉన్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్,





నాన్‌స్టిక్, గోల్డ్ కోటింగ్.. లాంటి అనేక రకాల మెటీరియల్లతో తయారుచేసిన ఇవి, విభిననన రూపాల్లో లభిస్తున్నాయి. వీటివల్ల మనం తీనేటప్పుడు టేబుల్ మీద ఉన్న వస్తువులన్నీ క్రమపద్ధతిలో ఉండడమే కాకుండా, చూడ్డానికీ అందంగా, ఆకర్షణీయంగా అనిపిస్తాయి. అంతేకాదు, వీటిని మీ బంధువులూ, స్నేహితుల గృహప్రదేశం, పుట్టినరోజు, పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో కానుక గానూ ఇవ్వొచ్చు. మీకూ నచ్చా యా మరి!

# గోరుమిటీలు..



**కావాల్సినవి :** మైదా-కప్పు, ఉప్మా రవ్వ-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, పంచదార-కప్పు, ఇలాచీ-అర చెంచా, నూనె-సరిపడా.

**తయారీ :** గిన్నెలో మైదా, ఉప్పు, రవ్వ, కరిగించిన నెయ్యి వేసి ఉండలు లేకుండా కలపాలి. దీంట్లో కొన్ని నీళ్లు పోసి చపాతీ పిండిలా కలపాలి. ఈ పిండి ముద్దను బొటనవేలి గోరుతో నొక్కు తూ చిన్న చిన్నగా చేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. బాండీలో చక్కెర, యాలకుల పొడి వేసి తగినన్ని నీళ్లు పోసి పొయ్యి మీద పెట్టి తీగపాకం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. ఈ పాకంలో వేయించిన గోరుమిటీలను వేసి కాసేపు నానబెట్టాలి.

# మీ అంచనాలకు తగ్గట్టు లేరా?



**ఆలుమగల మధ్య అనుబంధానికి ప్రత్యేకమైన నిబంధనలేమీ ఉండవు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, పొరబాట్లు సరిదిద్దు కుంటూ,** ఒకరికొకరు చేయూత నిచ్చుకుంటూ సాగాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది. మీరే నేర్పిచండి.. మీరు చిన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, పొదుపు చేసే కుటుంబం నుంచి వచ్చి ఉండొచ్చు. ఎదుటివాళ్లలో నిర్లక్ష్యం, దుబారా కనిపించొచ్చు. మీరు పెరిగిన వాతావరణంలోని పద్ధతులు ఒకలా ఉండొచ్చు. మీ భాగస్వామి ఆ పనుల్ని మరోలా చేయొచ్చు. అలాగని మీరే కరెక్టనీ, వారిని ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంటున్నారా? ఇలా చేస్తే అవతలివారు మారడం సంగతి అలా ఉంచితే, మీ వల్ల వారు బాధపడే ప్రమాదం ఉంది. మీకు నచ్చినట్లు చేయాలంటే నెమ్మదిగా చెప్పి అలవాటు చేయించడమే సరైన పని. అలానే ప్రతి పనిలోనూ భాగ స్వామ్యం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించొచ్చు.

**మనసు విప్పి మాట్లాడండి...** కాపురంలో కలతలు సహజమే. అలాగని రోజూ గొడవపడు తుంటే ఎవరూ సంతోషంగా ఉండలేరు. కలతలకు కారణం దాపరికాలు, నిజాయతీ లేకపోవడం, అబద్ధాలు..వంటివే కాదు.. సరైన సమయం ఇవ్వకపోవడం అని కూడా గుర్తించండి. అది మరిన్ని సమస్యలకు దారితీసి మీ బంధాన్ని చీల్చేయొచ్చు. దీన్ని పొగొట్టు కోవా లంటే భాగ స్వామితో మనసువిప్పి మాట్లాడ డమే పరిష్కారం. అప్పటికీ అది సాధ్యం కాకపోతే నిపుణుల సాయం తీసుకోండి. కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లండి. మీ భాగస్వామిపై ప్రేమను వ్యక్తం చేసే తీరు ఒకలా ఉండొచ్చు. అవతలివారు మీపై చూపించే అప్యాయత మరోలా ఉండొచ్చు. కానీ అది తమ అంచనాలకు తగ్గట్లు లేనప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. తమ ఉద్వేగాలతో ఎదుటివాళ్ల కాళ్లకు బంధం వేయాలనుకుంటారు. ఇది క్రమంగా మీ మధ్య అనుబంధానికి పెనుప్రమాదంగా మారొచ్చు. అలాంటప్పుడు కలిసి కూర్చుని మాట్లాడుకోండి. మా ఆలోచనల్ని స్పష్టంగా చెప్పగలిగితే సమస్య సద్దుమణిగిపోతుంది.

# ఈ పొరపాట్లు వద్దు !



ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమై పోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం..

**మేకప్‌పై మేకప్ వద్దు...** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్ వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయంలో దేశ. నేరుగా ఆఫీస్ నుంచి ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు? ఉందయం వేసుకున్న మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండి పోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువవంటున్నారు నిపుణులు.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి.....** చాలామంది మేకప్ మేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.



**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా .. ?** మీరు ఉప యోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా. ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొనితెచ్చుకున్నట్లే! అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా? ....** పొద్దున్నే లేచి, తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టు ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుంది. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్‌నర్స్, కర్లర్స్.. ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయి. ఫలితంగా జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరై పోతాయి. కాసేపటికే జుట్టు గరుకుగా, నిర్జీవంగా తయారవుతుంది. కాబట్టి తలస్నానం చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మంచిది. అలాగే తడిగా ఉన్న జుట్టును కూడా దువ్వకూడదు. ఆరకుండా జడ వేసుకోకూడదు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జుట్టు ఎక్కువగా రాలిపోతుందని గుర్తుంచుకోండి.



**నిద్రపోయే ముందు...** పార్టీకో, ఫంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక, ఏ పనీ చేసే ఓపికలేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుంది. ఎందుకంటే ముందు మీ ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేదంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడుపు తేదీ గమనిస్తున్నారా? ...** మేకప్ సామగ్రి కొన్ని తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటినఇ ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీ కూడా ఎప్పటికప్పుడు గబనించాలంటున్నారు నిపుణులు.

# పద్మమే ఎందుకు?

**పూలు లేకుండా ఏ పూజా** పూర్తి కాదు. అందులోనూ శ్రావణ శుక్రవారంనాడు ఎంతో భక్తితో చేసుకునే పూజలో చామంతులూ మందారాలూ గులాబీలూ..ఇలా ఎన్నో రకాలు ఉంటాయి. వాటిల్లో తామరలూ తప్పనిసరిగా కనిపిస్తాయి. బంతిపూల దండలూ, మామిడాకుల తోరణాలూ, బ్యాక్‌డ్రప్ అలంకరణలూ.. ఇలా ఎన్ని ఉన్నా అరవిరిసిన పద్మాలు ఉంటేనే ఆ వరలక్ష్మీదేవి శోభాయ మానంగా కనిపిస్తు తుంది.



సిరులు కురిపించే ఆ శ్రీమహాలక్ష్మి పుట్టింది ఈ తామరపువ్వులోనే, అందుకే ఆమెకు ఈ పూలంటే ఎంతో ఇష్టమట. అంతేకాదు, ఈ పుష్పాలను సంతాన సామర్థ్యానికీ, అందులేని సంపదకీ ప్రతిబింబగానూ భావిస్తారు. ముఖ్యంగా తామరపువ్వు.. ఆధ్యాత్మికతను ప్రబోధిస్తుంది. అంతర్గత శక్తి, ప్రశాంతత, స్వచ్ఛతలని సూచిస్తుంది. బురదలో పుట్టినా అందమైన పద్మంగా వికసించి..తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచంమీద విజయాన్నిసాధిస్తుంది. దీని ద్వారా భవబంధాలకు అతీతంగా అసలైన ఆనందానికి మూలమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అన్న విషయాన్ని చెప్పకనే చెబుతోంది. ఆ కారణంతోనే ఈ పవిత్రపుష్పాలతో ఆ మహాలక్షిని కొలుస్తారు.

ఆధ్యాత్మికం

# జ్ఞాపకశక్తి పెరగాలంటే..



ఒకప్పుడు పెద్దవాళ్లు మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం. యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్ర లేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి.

✦ ఆకలి తీరితే చాలనుకుని అన్నంలో పచ్చడో, రసమో కలిపి తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రొటీన్లు ఉన్న పప్పుధాన్యాలు తినాలి. మంచి పోషకాహారం అందితే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ✦. ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాటీ ఆక్సిడెంట్స్ ఉన్న బాదం, పిస్తా, వాల్‌నట్స్, జీడిపప్పు లాంటివి తినడం వల్లమెదడులో కణాలు పాడుకావు. దాని పనితీరూ మెరుగవుతుంది. ✦. బ్రొకోలీలో మెదడుకు చాలా అవసరమైన కె-విటమిన్ విస్తారంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గకుండా కాపాడుతుంది. ✦. నేరేడు, స్ట్రాబెర్రీస్, రేగుపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, అవొకాడోల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరు బాగుండేలా చేస్తాయి. అప్పుడప్పుడూ డార్క్ చాక్లెట్ తిన్నా మెదడు పనితీరులో సమస్య రాదు. ✦ చివరగా మరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏదో తప్పదన్నట్టుగా కాకుండా. ఆస్వాదిస్తూ తినడం వల్ల ఆహారం చక్కగా వంటబడుతుంది.

## ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ టోర్నీలో..
## తొలి రౌండ్‌లోనే భారత్ షట్లర్ల ఓటమి

**ఢిల్లీ:** కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భాతర్ షట్లర్ల పోరాటం ముగిసింది. బరిలోకి దిగిన యువ షట్లర్లు అస్మిత చాలిహా, మాళవిక, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలయ్యారు. సియోల్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 53వ ర్యాంకర్ భారత్‌కు చెందిన అష్మిత 8-21, 23-21తో 17 ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోన్‌పానీ చొచువాంగ్ చేతిలో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్‌లో ప్రపంచ 41వ ర్యాంకర్ భారత్ షట్లర్ మాళవిక 21-18, 15-21, 17-21తో ప్రపంచ 18వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన లిన్ హోజ్‌మార్క్ చేతిలో పరాజయం చెందింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం అయుశ్ రాజ్ గుప్తా-శ్రుతి 7-21, 12-21తో కొరియాకు చెందిన కోసంగ్ హ్యాన్-ఇయోమ్ హ్యువోన్ జోడీ చేతిలో ఓడింది.

## టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకిగ్స్ టాప్ 10లో..
## భారత్ నుండి 3 స్టార్ ప్లేయర్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటింగ్ ర్యాకింగ్స్ విడుదలయ్యాయి. టాప్-10లో భారత్ నుండి ముగ్గురు స్టార్ ఆటగాళ్లకు స్థానం దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గతంలో ఉన్న దాని కంటే ఒక స్థానం తగ్గి 751 రేటింగ్ పాయింట్లతో 6వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక యశస్వి జైస్వాల్ గతం కంటే ఒక స్థానం మెరుగుపరచుకుని 740 రేటింగ్ పాయింట్లతో 7వ ర్యాంక్‌లోకి ఎగబాకాడు. కాగా విరాట్ కోహ్లీ రెండు స్థానాలు పురోగతి సాధించి 737 రేటింగ్ పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా, న్యూజిలాంట్‌కు చెందిన విలియమ్సన్ 859 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంక్‌లోను, న్యూజిలాండ్‌కు చెందిన మిచెల్ 768 రేటింగ్ పాయింట్లతో 3వ ర్యాంక్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లండ్‌కు చెందిన మ్యారీ బ్రూక్ 3 స్థానాలు ఎగబాకి 4వ ర్యాంక్‌ను అందుకున్నాడు. పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజమ్ 6 స్థానాలు పడిపోయి 9వ ర్యాంక్‌లోకి దిగిపోయాడు. టెస్టు బౌలింగ్ ర్యాకింగ్స్‌లో భారత్ స్పిన్నర్ అశివన్ 870 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన హాజల్ వుడ్, భారత్‌కు చెందిన బుమ్రా ఇరువురూ 847 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో..
## బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో దక్కని ఊరట

ఢిల్లీ: రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్క లేదు. అతనిపై నమోదు అయిన కేసును కొట్టివేసేందుకు కోర్టు నిరాకరించింది. ఆరుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదుపై కోర్టులో గురువారం విచారణ జరిగింది. కేసును ఎందుకు కొట్టి వేయాలన్న అంశంపై షార్ట్ నోట్ ఇవ్వాలని సింగ్ తరపున లాయర్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. కాగా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణల నేపథ్యంలో కేసులు ఉన్నాయి. ఈ కేసులను సవాల్‌చేస్తూ ఆయనకోర్టును ఆశ్రయించారు. దీనిపై జరిగిన విచారణలో బ్రిజ్ పై నమోదుఅయిన కేసును కొట్టివేయలేమని ఢిల్లీ హైకోర్టు జస్టిస్ నీనాబన్సల్ కృష్ణ స్పష్టం చేశారు.

## పారాలింపిక్స్‌లో తొలి రోజే భారత్‌కు నిరాశ

**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశ ఎదురైంది. బ్యాడ్మింటన్, తైక్వాండోలో భారత్ స్టార్లు ఓటమి పాలయ్యారు. తైక్వాండోలో పతకం గెలుస్తుందనుకున్న అరుణ తన్వర్ గాయంతో వెనుదిరిగింది. మహిళల 44-45 కిలోల విభాగంలో పోటీ పడిన అరుణ 16వ రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన తైక్వాండో 16వ రౌండ్‌లో అరుణ అత్యుత్తమ ఆటను కనపరచ లేకపోయింది. టర్కీకి చెందిన సురిచన్ ఎకిన్‌స్కీ చేతిలో ఆమె 0-19తో ఘోరంగా ఓటమి పాలైంది. 5 నిముషాల పాటు సాగిన రౌండ్‌లో అరుణ తన ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఇదేఅదనుగా డిఫెన్స్‌లో అరుణబలహీనతను సొమ్ముచేసుకున్న సురిచన్‌తొమ్మిది సార్లు బాది కిక్స్‌తో కీలక పాయింట్లు సాధించింది. ఇక పారా షట్లర్ మన్‌దీప్ కౌర్ బాడ్మింటన్ తొలి రౌండ్‌లోనే చేతులెత్తేసింది. ఎన్నో అంచనాలతో పారిస్ వచ్చిన మన్‌దీప్ కౌర్ రెండో సీడ్, నైజీరియా ప్లేయర్ మరియమ్ ఎనియోల బొలాజీ చేతిలో ఓడింది. తొలి సెట్‌ను 8-21 భారీ తేడాతో చేజార్చుకున్న మన్‌దీప్, రెండో సెట్‌లో అసమానంగా పోరాడింది. కానీ వరల్డ్ నెంబర్ 2 బొలాజీ ధాటికి నిలువలేక చివరకు 8-21, 14-21తో మన్‌దీప్ పోరాడి ఓటమి చెందింది.

# వరల్డ్ కప్‌లో రాయల్ ఛాలెంజర్స్

## మహిళా టీమ్‌లో ఐదుగురికి ఛాన్స్

## టి20 టీమిండియాలో యువ సెన్సేషన్




**ఢిల్లీ:** గత కొంత కాలంగా అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న భారత్ మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీల్లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోతోంది. మెగా టోర్నీల్లో మంచి ఆరంభాలు లభించినా, చివరి దశకు వచ్చే సరికి ఒత్తిడిని తట్టులోక రిక్తహస్తాలతో వెనుదిరుగుతోంది. ఆ అడ్డంకిని అధిగమించి ముందడుగు వేసి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు భారత్ మహిళా జట్టును ప్రక్షాళన చేసి మరింత పటిష్టంగా తీర్చి దిద్దేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అక్టోబరు 3 నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్-2024లో పాల్గొన్న భారత్ జట్టును ఎంపిక చేసింది. ఈ టీమ్‌లో మరోసారి హర్మన్‌న్ ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ భారత్ మహిళా జట్టు ఎంపికలో సెలక్టర్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకే అత్యధి ప్రాధాన్యత కల్పించారు. ఈ ఫ్రాంచైజీలోని 5 గురు ఆటగాళ్లను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపిక చేయడం విశేషం. ఈ టీమ్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి మంధాన మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. బ్యాటింగ్‌లో మంధాన 449 పరుగులు చేసింది. ఇందులో 2 అర్థ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆమె కెప్టెన్సీలో రాయల్ ఛాలెంజర్స్ మహిళల ప్రీమియర్ లీగ్ టైటిట్‌ను గెలుచుకుంది. ఇప్పుడు ప్రపంచ కప్‌లో తన సత్తా చూపించేందుకు స్మృతి సిద్ధమైంది. అలాగే వరల్డ్ కప్‌కు వికెట్ కీపర్‌గా ఎంపిక చేసిన రిచా ఘోష్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతోంది.

ఉమెన్ ప్రీమియర్ లీగ్-2024లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో ఆమె పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడింది. రిచా ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో ఆమె 395 పరుగులు చేసింది. మరో రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ శ్రేయాంక పాటిల్ ప్రపంచ కప్ టీమ్‌లోకి తీసుకున్నారు. శ్రేయాంక అద్భుతమైన బౌలర్‌గా పేరుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది.

ఇందులో బౌలింగ్ చేస్తూ 19 వికెట్లు పడగొట్టింది. రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆడుతున్న ఇంకో ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ కూడా టీ20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీ తరపున 16 మ్యాచ్‌ల్లో పాల్గొంది. తన బౌలింగ్‌లో రేణుక 3 వికెట్లు పడగొట్టింది. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు నుండి ఆడుతోంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆశా బౌలింగ్‌లో 17 వికెట్లు పడగొట్టింది. ఇప్పుడు ఆమెను టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ మహిళల జట్టులో ఎంపిక చేశారు.

# బుచ్చిబాబు టోర్నీలో నిరాశపరచిన భారత్ స్టార్స్

## తొలి ఇన్నింగ్స్‌లో 141 పరుగులకే ముంబై పరిమితం




**ఢిల్లీ:** బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ తీవ్ర నిరాశపరిచారు. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన ఈ ఇద్దరు బ్యాటర్లు తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ముంబై ఇన్నింగ్స్‌లో 3 బంతుల్లో 2 పరుగులు చేసి ఘోరంగా వైఫల్యం చెందిన శ్రేయస్ తమిళనాడు బౌలర్ సాయి కిశోర్ చేతిలో ఔట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ 38 బంతుల్లో 3 ఫక్లర్లు, ఒక సిక్సర్ సాయంతో 30 పరుగులు చేసి అజిత్ రామ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఫలితంగా ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. దివ్యాన్ష్ సక్సేనా 61 పరుగులతో హాఫ్ సెంచరీతో రాణించి నాటౌట్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు తమిళనాడు 117.3 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రదోష్ 65 పరుగులు, ఇంద్రజిత్ 61 పరుగులు, భూపతి 82 పరుగులు చేయగా, ముంబై బౌలర్ హిమాన్షు 81 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కాగా బుచ్చిబాబు టోర్నీలో సత్తా చాటి బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు బారత్ సెలక్టర్లను ఆకర్షించాలని శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ అనుకున్నారు. అయితే వారి ఆశలు అడియాశలయ్యాయి. సాయి కిషోర్, అజిత్ రామ్ వారి ఆశలపై నీళ్లు చల్లారు. వీరిద్దరూ మిగిలిన టీమిండియా ఆటగాళ్లతో కలిసి సెప్టెంబరు నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో రాణిస్తే బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు టీమిండియాలో చోటు దక్కడం దాదాపుగా ఖయమనే చెప్పాలి. అయితేఈ టోర్నీలో సత్తా చాటడం అంత ఈజీ కాదు. జాతీయ జట్టుకు ఆడిన ఆటగాళ్లు అంతా ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. దీంతో ఇక్కడ పరుగులు సాధించడం కష్టమవుతుంది. వచ్చే నాలుగు నెలల్లో భారత్ 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుండటంతో శ్రేయస్, సూర్యకుమార్ లాంటి చాలా మంది క్రికెటర్లు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టారు. టీమిండియా చోటే లక్ష్యంగా వీరంతా పావులు కదుపుతుండటం గమనార్హం.

# అంబానీని దాటేసిన అదానీ

## హురూన్ జాబితాలో నంబర్‌వన్ స్థానంలో గౌతమ్ అదానీ



**ముంబయి, ఆగస్టు 29:** ఆదానిగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని భారత అపరకుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీని దాటేసి తొలిస్థానం దక్కించుకున్నారు. ఈ మేరకు హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్‌ను వెలువరించింది. గత ఐదేళ్లుగా దేశంలో బిలియనీర్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారని, ఏడాదిలో 29శాతం పెరుగుదల నమోదయిందని తెలిపింది. అదే సమయంలో చైనాలో వీరి సంఖ్య 25శాతం మేర తగ్గిందని పేర్కొంది. జులై 31నాటి గణాంకాలను ఆధారంగాచేసుకుని ఈ నివేదికను రూపొందించింది. హురూన్ ఇండియా వెల్లడించిన జాబితాలో 11.61 లక్షలకోట్ల సంపదతో ఆదాని అగ్రస్థానంలో నిలిచారు. గత ఏడాదిలో ఆయన సంపద ఏకంగా 95శాతంపెరిగినట్లు తేలింది. రూ.10.14 లక్షలకోట్లతో అంబాని రెండోస్థానంలో నిలిచారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివనాడార్ ఆయన కుటుంబం రూ.3.14 లక్షలకోట్లతో మూడోస్థానంలోఎ నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా సన ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ నాలుగైదు స్థానాలు దక్కించుకున్నారు. కుమార మంగళం బిర్లా, గోపిచంద్‌హిందూజా, రాధాకృష్ణ దమాని, అజీమ్‌ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ టాప్‌పది జాబితాల్లో నిలిచారు. బాలివుడ్ నటుడు షారూక్‌ఖాన్ 7300 కోట్లతో ఈజాబితాలో చేరారు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాటాలు, సొంత ప్రొడక్షన్ రెడ్‌చిల్లీస్‌తో కీలకభూమిక పోషించాయని నివేదిక తెలిపింది. సినీప్రముఖుల విషయంలో జుహీ చావ్లా హృతి క్‌రోషన్ అమితాబ్ కరణ్‌జోహార్ టాప్-5లో నిలిచారు. 21 ఏళ్లకైవల్య వోహ్రా అతిపిన్న వయసులో బిలియనీర్ హోదాతో జాబితాలోనిలిచాడు. మరో సహ వనయవస్థాపకుడు అదిత్‌పలిచా 22 ఏళ్లకే హురూన్‌జాబితాలో నిలిచారు.




## లక్షకోట్ల డాలర్ల టర్నోవర్ దాటేసిన వారెన్ బఫెట్

**వాషింగ్టన్, ఆగస్టు 29:** బిలియనీర్ వారెన్ బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీ రికార్డు సృష్టించింది. ఈ సంస్థమార్కెట్ విలువ బుధవారం ఒక లక్షకోట్ల డాలర్లను దాటేసింది. అమెరికాలో ఈమార్క్‌ను ఇప్పటివరకూ కేవలం టెక్ జెయింట్‌లు మాత్రమే దాటాయి. తాజాగా తొలిసారి ఒక ఇన్వెస్ట్‌మెంట్‌కంపెనీ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. బుధవారం న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజిలో షేరుధర 3.96 డాలర్లుపెరిగి 464.59 డాలర్లకుచేరింది. అమెరికాలో ఇప్పటికే ట్రిలియన్‌డాలర్లు దాటిన కంపెనీల జాబితాలో యాపిల్, ఎన్‌వీడియా, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్ మెటా వంటి టెక్ దిగ్గజాలున్నాయి. ఈ ఏడాది బెర్క్‌షైర్ హాత్‌వేలో వేగంగా వృద్ధిచెందింది. 2024లోనే 30శాతానికి షేరు విలువలు పెరిగాయి. ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ సంస్థను వృద్ధిచేయడంలో కొన్ని దశాబ్దాలు శ్రమించాడు. తొలుత వస్త్రతయారీ పరిశ్రమగా ప్రారంభించి విభిన్నరంగాల్లోకి విస్తరించింది. 1965నుంచి ఏటా 20శాతం వృద్ధినమోదుచేసింది. ఎఉస్‌అండ్‌పి 500 రాబడితో పోలిస్తే ఈ సంస్థ రాబడి రెట్టింపు ఉంటుందని మార్కెట్ వర్గాలు చెపుతున్నాయి. సంస్థ నగదు నిల్వలు కూడా రెండో ద్వైమాసికానికి 276 బిలియన్ డాలర్లుగా ఉంది. యాపిల్‌లో స్టాక్‌ను విక్రయించడంవల్ల ఈ ఏడాది పెద్దమొత్తంలో నగదు రిజర్వులు సమకూర్చుకుంది.


## జియో క్లౌడ్‌స్టోరేజి సేవలు షురూ

### వెల్‌కమ్ ఆఫర్ 100 జిబి ఫ్రీ




**ముంబయి, ఆగస్టు 29:** జియో యూజర్లకు రిలయన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ ఏడాది దీపావళినుంచి ఎఐక్లౌడ్ స్టోరేజి సేవలుప్రారంభిస్తున్నది. వెల్‌కమ్ ఆఫర్‌కింద జియో యూజర్లకు 100 జిబి ఉచిత స్టోరేజిని అందించనుంది. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబాని కంపెనీ ఏజీఎంలో దీనిపై కీలకప్రకటన చేసారు. 47వ సాధారణ సమావేశం సందర్భంగా 35 లక్షలమంది వాటాదారులనుద్దేశించి ముకేష్ ప్రసంగించారు. డిజిటల్‌క ంటెంట్‌ను జియో యూజర్లుభద్రంగా దాచుకునేలా జియో క్లౌడ్‌స్టోరేజిని తెస్తున్నామన్నారు. 100 జిబికంటే ఎక్కువ కావాలనుకునేవారికి అందుబాటుధరల్లోనే ఇస్తామని ఎఐ కొందరికిమాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకుండా చర్యలు తీసుకుంటామని, ఎఐసేవలు అందరికీ అందుబాటులోకి రావాలనిముకేష్ అంబాని అన్నారు. అలాగే కస్టమర్ల అవసరాలకోసం జియో ప్లాట్‌ఫామ్‌లో జియోబ్రెయిన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. విద్య ఆసుపత్రి వ్యాపారం వ్యవసాయరంగాల్లో ఈసేవలుంటాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా మార్కెట్‌గా భారత్ నిలిచిందని అంబాని అన్నారు. మొత్తం 49 కోట్ల కస్టమర్లు ఉన్నారని నెలకు సగటున 30 జిబి డేటాను వాడుతున్నట్లు తెలిపారు. ప్రపంచ మొబైల్‌ట్రాఫిక్‌లో జియోవాటా 8శాతంగా ఉందన్నారు. 5జి4, 6జి టెక్నాలజీలో 350 పేటెంట్లను ఫైల్‌చేసినట్లు తెలిపారు.

## డాలర్ వర్సెస్ రూపాయి 83.87



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** డాలరుతో రూపాయి మారకం విలువలు 83.87రూపాయలుగా చెలామణి అయ్యాయి. అంతకుముందు ముగింపు కంటే 10 పైసలు గరిష్టంగా నిలిచాయి. బుధవారం రూపాయి నాలుగు పైలు క్షీణించి 83.97గా నిలిచింది. రూపాయి మారకం ట్రేడిగ్‌లో 84 వరకూ వెళ్లింది. ఆ తర్వాత 83.75వద్దకు వచ్చింది. సానుకూల ట్రేడింగ్‌లో డాలరుకు రూపాయి 84 నుంచి 83.70 ఆమధ్యలో నడుస్తున్నదని ఎల్‌కేపి సెక్యూరిటీస్ వైస్‌ప్రెసిడెంట్ జతీన్ త్రివేది పేర్కొన్నారు. డాలరుసూచీలో ఆరు కరెన్సీలత మారకం విలువల్లో 0.11శాతం పెరిగింది. ఇదిలా ఉంటే బ్రెంట్‌ముడిచమురు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లో 0.34శాతం క్షీణించి బ్యారెల్‌కు 78.38గా నడిచింది. దేశీయ ఈక్విటీ మార్కెట్‌పరంగాచూస్తే సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 99.60 పాయింట్లుపెరిగింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. 1347.53 కోట్ల విలువైనషేర్లను విక్రయించినట్లు మార్కెట్ నియంత్రణ సంస్థ డేటాను బట్టి తెలుస్తోంది.




# స్వల్ప లాభాలతోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 29:** ఈక్విటీ మార్కెట్లు వారాంతానికి వచ్చేసరికి స్వల్పలాభాలతోనే ముగిసాయి. ట్రేడింగ్ అనిశ్చితంగా సాగింది. ఆగస్టునెల ఎఫ్‌అండ్‌ఓ సిరీస్ కాలపరిమితి ముగింపు కూడా మార్కెట్లపై ప్రభావంచూపింది. నిఫ్టీ 25,150 మార్క్‌వద్ద స్థిరపడగా చివరి నిమిషంలో 24,998.50 వద్ద ముగిసాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్‌ఎంసిజి, ఆటో షేర్లు దూకుడుగా సాగితే మెటల్ ఫార్మా, మీడియా స్టాక్స్‌మాత్రం క్షీణించాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగి 82,134.61 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 99.60 పాయింట్లు పెరిగి 25,151.95 పాయింట్లు వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ నిఫ్టీలు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి వెళ్లాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.27శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.72శాతం క్షీణించింది. మారెనకట్లపరంగా బిఎస్‌ఇలో 1435 షేర్లు పెరిగాయి. 2510 షేర్లు క్షీణించాయి. 102 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఐపిఒలపరంగాచూస్తే ఎకోస్ ఇండియా కంపెనీకి 10,59,37,172 బిడ్లు దాఖలయ్యాయి. 8.41 రెట్లు అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రీమియర్ ఎనర్జీస్ షేర్లుకూడా 2,83,98,21,798 బిడ్లు దాఖలయ్యాయి. ఊహించినదానికంటే63.61 రెట్లు దాఖలు కావడంతో కంపెనీకి రెట్టింపు రాబడులు వచ్చే అవకాశం ఉంది. ఇక నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్‌సూచీ 0.94శాతం, పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌షేర్లు 1.43శాతంగా ఉన్నాయి. టిసిఎస్ కంపెనీ షేర్లు 0.10శాతం దిగజారాయి. ప్రాక్టర్ అండ్‌గ్యాంబుల్ హైజీన్ అండ్ హెల్త్‌కేర్ సంస్థలు 2.42శాతం క్షీణించాయి. కంపెని నికరలాభాలు 81.06 కోట్లుగా నమోదుకావడమే ఇందుకు కీలకం. ఇక పేటిఎం షేర్లు 3.08శాతం ర్యాలీ తీసాయి. జిల్లెట్ ఇండియా కూడా 0.24శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం 115.97 కోట్లుగా అంచనావేసింది. అలాగే సొనాటా సాఫ్ట్‌వేర్ కూడా 5.61శాతం పెరిగాయి. ఇక యూరోపియన్ మార్కెట్లపరంగా లాభాల్లోనే నడిచాయి. ఎన్విడా ఆర్థికఫలితాలు ఊతం ఇచ్చాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా నడిచాయి. ఇన్వెస్టర్లు అమెరికా నిరుద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ గణాంకాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. జర్మనీ, స్పెయిన్‌లలో కూడా ద్రవ్యోల్బణ గణాంకాలుపైనే దృష్టిపెంచారు. అలాగే ఫెడ్ రిజర్వు కూడా చెప్పుకోదగిన విధంగా రేట్ కట్ ఉండవచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తంగా వ్యవహరించేటట్లుచేసాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 244 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1.12శాతం క్షీణించగా ఎస్‌అండ్‌పి 500 , డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా స్వల్ప నష్టాల్లోనే ముగిసాయి. ఎన్విడియాస్ కంపెనీల షేర్లు8.5శాతం క్షీణించాయి. ఇదే ప్రభావం అన్ని మార్కెట్లపైనా చూపించింది.

## వొడాఫోన్ ఐడియాకు జిఎస్టీ నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** వొడాఫోన్ ఐడియా కంపెనీ 15.19 కోట్లరూపాయలు జిఎస్టీని చెల్లించాలని పాట్నాలోని జిఎస్టీ కార్యాలయం ప్రకటించింది. 1.51 కోట్ల జరిమానాతోపాటు మొత్తం 15.10 కోట్ల రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్‌ను వినియోగించుకుందని కానీ ఐటిసికి అర్హత లేదని 2020, 2021 ఆర్థికసంవత్సరాల్లో ఐటిసి వినియోగించుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం ఈ ఉత్తర్వులతో ఏకీభవించడంలేదని చట్టపరమైన న్యాయపరంగా ముందుకువెళతామని ప్రకటించింది. సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్ ఉత్తర్వులప్రకారం సిజిఎస్‌టి చట్టంప్రకారం రూ.15,19,20,351 జరిమానా రూ.1,51,92,035లతో సహా చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. కంపెనీ ఈనెల 28వ తేదీనే నోటీసు అందుకుంది. అనర్హత ఉన్నప్పటికీ ఐటిసి క్రెడిట్‌ను పొందిందని సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్‌పేర్కొన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.